



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 24-01-2026 పేజీలు : 26


# నేడే విశాఖ ఉత్సవ్




2వ పేజీలో

- ఉత్సవ కళతో తలుకులీననున్న ఆర్ కే బీచ్ తీరం
- రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా విశాఖ ఉత్సవ్ ప్రారంభం
- డ్రోన్ షో,ఫైర్ వర్క్స్,సునీత లైవ్ కాన్సెర్ట్?తో ఉత్సవ శోభ
- సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలతో నగరమంతా పండుగ వాతావరణం
- రుషికొండ, భీమిలి బీచ్ లలో ప్రత్యేక ఈవెంట్లు

## ఎస్ఈ గోవిందరావుది ప్రభుత్వ హత్యే...!

- పట్టాభి వేధింపులతోనే ఆయనకు గుండెపోటు
- ఈ మరణంపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలి
- ఉద్యోగుల రక్షణకు తక్షణం ప్రత్యేక చట్టం తేవాలి
- కాంట్రాక్టు విషయంలో అనుకూలంగా నడుచుకోవాలని ఎస్ఈపై ఒత్తిడి
- మేయర్, కమిషనర్ లేకుండా రివ్యూ నిర్వహించే అధికారం పట్టాభికి లేదు




2వ పేజీలో

## నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు



6వ పేజీలో

- జీఆర్‌పీ-ఆర్‌పీఎఫ్ జాయింట్ ఆపరేషన్ రూ.3.32 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం
- యువకులే లక్ష్యంగా రైల్వే మార్గంలో చలామణీకి యత్నం

## బోడెమ్మ బంగ్లా జీవీఎంసీ సొత్తు కాదు..!



6వ పేజీలో

## పెందుర్తిలో పెట్రో మాఫియా

- టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు
- రెండు ట్యాంకర్లు సీజ్
- 35 వేల లీటర్ల అక్రమ పెట్రో స్వాధీనం

2లో



# నేడు విశాఖ ఉత్సవ్

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

తూర్పు తీరంలోని అందాల నగరం విశాఖ నేడు ఉత్సవ కళతో వెలిగిపోనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవ్-2026 నేడు ఆర్ కే బీచ్ వేదికగా ఘనంగా ప్రారంభం కానుంది. నగర ప్రజలతో పాటు దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించేలా రూపొందించిన ఈ ఉత్సవాలు ఈ నెల 31వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్నాయి. విశాఖ ఉత్సవం ప్రారంభంతో నగరమంతా పండుగ వాతావరణం నెలకొననుంది. ఆర్ కే బీచ్ కాళీమాత ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదికపై నేటి సాయంత్రం ప్రారంభ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డి.బి.వి. స్వామి, పర్యాటక శాఖ మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు అధికారికంగా ప్రారంభించనున్నారు. ప్రారంభ వేడుకలకు వేలాదిమంది హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రారంభ వేడుకల్లో భాగంగా ప్రముఖ గాయని సునీత లైవ్ కాన్సెర్ట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఆమె ఆలపించే గీతాలు సంగీత ప్రియులను అలరించనున్నాయి. అదేవిధంగా కనుల పండువగా రూపొందించిన డ్రోన్ షో, ఆకాశాన్ని రంగుల వెలుగులతో నింపే ఫైర్‌వర్క్స్, రంగురంగుల వేషధారణతో సాగనున్న కార్నివాల్ ఉత్సవ శోభను మరింత పెంచనున్నాయి. రోజంతా సందడి ప్రతి రోజు సంబరం విశాఖ ఉత్సవాల సందర్భంగా ప్రధాన వేదికైన ఆర్‌కే బీచ్‌లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, యువతను ఆకట్టుకునే ఆధునిక ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనున్నాయి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో నోవాటెల్ ఎదురుగా గోకుల్ పార్క్?లో ప్రత్యేక సాంస్కృతిక వేదిక ఏర్పాటు చేశారు. అక్కడ సాయంత్రం 5 నుంచి 7.30 గంటల వరకు కళాకారుల ప్రదర్శనలు జరుగనున్నాయి. బీచ్‌లే వేదికగా క్రీడలే ఆకర్షణవిశాఖ ఉత్సవాల్లో భాగంగా నగరంలోని బీచ్‌లు క్రీడా, వినోద కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్నాయి. రుషికొండ బీచ్‌లో ప్రత్యేక ఈవెంట్లు, భీమిలి బీచ్‌లో బోట్ రేసింగ్ నిర్వహించనున్నారు. అలాగే కోస్టల్ ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ లీగ్ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకోనున్నాయి. ఫుడ్ లవర్స్ కోసం ప్రత్యేకంగా ఫుడ్ స్టాల్స్, యువతను ఉత్సాహపరిచే అడ్వెంచర్ స్పోర్ట్స్, హెలికాప్టర్ రైడ్, పారా మోటరింగ్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.పర్యాటకానికి ఊతరా ఆర్థిక చలనానికి బలంవిశాఖ ఉత్సవాల ద్వారా లక్షలాది మంది సందర్శకులు నగరానికి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని వల్ల పర్యాటక, హోటల్, రవాణా, వ్యాపార రంగాల్లో భారీ ఆర్థిక చలనం ఏర్పడి, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.విశాఖ ఉత్సవ్ నేటి ఘన ప్రారంభంతో నగరం తొమ్మిది రోజుల పాటు ఉత్సవ కళతో కళకళలాడనుంది.

# ఎస్ఈ గోవిందరావుది ప్రభుత్వ హత్యే..!

- విజయవాడ నుంచి వచ్చి విశాఖ మీద పెత్తనం చేయాలని చూస్తున్నాడు
- గోవిందరావు కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా ఉంటుందని కెకె రాజు భరోసా

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)



తెలుగుదేశం నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభి వేధింపులతో ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణించిన జీవీఎంసీ మెకానికల్ సెక్షన్ ఎస్ఈ గోవిందరావు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఈ ఘటనపై ఉన్నతస్థాయి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని విశాఖ జిల్లా వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి నగరంలోని ఒక ఆస్పత్రిలో ఉన్న గోవిందరావు మృతదేహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం అక్కడే ఆస్పత్రి బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్ఈ గోవిందరావుది ప్రభుత్వ హత్యేనని, ఒక కాంట్రాక్టు విషయంలో కూటమి నాయకులకు అనుకూలంగా నడుచుకోలేదనే కోపంతో నిజాయితీ గల అధికారి గోవిందరావును రివ్యూ పేరుతో అందరి ముందూ అనరాని మాటలతో పట్టాభి ఇబ్బందికి గురిచేశాడని చెప్పారు. సమాధానం చెబుతున్నా వినకుండా పట్టాభి అధికారం ఉందనే అహంకారంతో రెచ్చిపోయాడని ఆరోపించారు. గోవిందరావు మరణానికి కారణమైన పట్టాభిపై చర్యలు తీసుకోవాలని కెకె రాజు డిమాండ్ చేశారు. గోవిందరావు గుండెపోటుకు గురైతే నాయకులు అక్కడే ఉండి కూడా ఆయన కూతురు వచ్చేవరకు అంబులెన్స్‌ను ఏర్పాటు చేయలేకపోయారని కెకె రాజు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కెకె రాజు తో పాటు పార్టీ నియోజకవర్గాల సమన్వయకర్తలు మళ్ల విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మాజీ మేయర్ శ్రీమతి గొల్ల గాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ శ్రీ కట్టుమూరు సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గ తదితరులు ఉన్నారు.

## ఆస్పత్రిలో పట్టాభి,పల్లా శ్రీనివాస్ నవ్వులాట..

డంపింగ్ యార్డ్‌లో చెత్త నిల్వలు తరలించేందుకు పాత కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త వారికి బాధ్యతలు అప్పగించినట్లు ఎస్ఈ చెబుతున్నప్పటికీ వినిపించుకోకుండా, పట్టాభి నోరేసుకుని పడిపోయాడు. తమాషాలు చేస్తున్నావా.. అంటూ ఆవేశంతో ఊగిపోయాడు. అధికార మదంతో గొంతు పెంచి మాట్లాడేసరికి ఎస్ఈ సమాధానం చెప్పలేక ఒత్తిడితో గుండెపోటుకు గురయ్యారు. ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగానే ఎస్ఈ గోవిందరావు మృతి చెందారు. ఆ తర్వాత ఆస్పత్రికి వెళ్లిన పట్టాభి, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్.. గోవిందరావుకి సీపీఆర్ జరుగుతుంటే సంతోషంగా నవ్వుకుంటూ అక్కడున్న వారితో పలకరింపులు, పరిచయ కార్యక్రమాల పేరుతో కాసేపు సమయం గడిపేసి వచ్చారంటే వీరికి మానవత్వం ఉందని ఎలా అనుకోవాలి? తన కారణంగా ఒత్తిడికి గురై ఒక సీనియర్ ఉద్యోగి చనిపోతే టీడీపీ నాయకులు ఆస్పత్రిలో ఇలాగేనా వ్యవహరించేది? పట్టాభికి ఏ అధికారం ఉందని జీవీఎంసీ కమిషనర్, మేయర్‌లు లేకుండా జోనల్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించారు?

## ఉద్యోగుల రక్షణకు చట్టం తేవాలి

అధికారుల పట్ల కూటమి నాయకుల పెత్తందారీ పోకడలకు ఎస్ఈ గోవిందరావు మరణమే ఉదాహరణ. అధికార మదంతో ఉద్యోగులపై పడిపోవడం పట్టాభికి సర్వసాధారణ విషయం అయిపోయింది. గతంలోనూ ఒకసారి రివ్యూ పేరుతో అధికారుల మీద జులుం ప్రదర్శించాడు. ఉద్యోగుల పట్ల కూటమి నాయకుల దురుసు ప్రవర్తనతో వారు ప్రశాంతంగా పనులు చేసుకోలేకపోతున్నారు. ఉద్యోగులను ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా నాయకుల వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. కూటమి నాయకుల అధికార అహంకారంతోనే ప్రభుత్వ ఉద్యోగి గోవిందరావు చనిపోయారు. ప్రభుత్వ ఉద్యోగులున్నది ప్రజలకు సేవ చేయడానికే కానీ, అధికార పార్టీ నాయకులకు ఊడిగం చేయడానికి కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుసుకోవాలి. గోవిందరావు మరణాన్ని ప్రభుత్వ హత్యగానే వైయస్సార్సీపీ పరిగణిస్తుంది. గోవిందరావు మృతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు సంస్థతో ప్రభుత్వం విచారణ జరిపించాలి. ఆయన మృతికి కారణమైన స్థానిక కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, కొమ్మారెడ్డి పట్టాభిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి. అధికారులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప వారు స్వేచ్ఛగా పనిచేసుకోలేరు. ఈ కార్యక్రమలో సమన్వయకర్తలు మళ్ల విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మాజీ మేయర్ శ్రీమతి గొల్ల గాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ శ్రీ కట్టుమూరు సతీష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గ, బిపిన్ కుమార్ జైన్, చెన్న జానకి రామ్, రేయి వెంకట రమణ, పి.వి. సురేష్, మహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి రామచంద్రరావు (చందు), అక్కరమాని రోహిణి, మువ్వల సురేష్ , గుడివాడ లతీష్, కో ఆప్షన్ సభ్యులు ఎండి షరాఫీ . జిల్లా ట్రేడ్ యూనియన్ రాయపు రెడ్డి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పెందుర్తిలో పెట్రో మాఫియా

**పెందుర్తి, జనవరి 23, మేజర్‌న్యూస్:** పెందుర్తి గుర్రం పాలెం శివార ప్రాంతాల్లో నిశ్శబ్దంగా సాగుతున్న పెట్రో మాఫియా కార్యకలాపాలకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. పెందుర్తి మండలం గుర్రంపాలెం ఏపీఐఐసీ లేఅవుట్?లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ స్థాయిలో పెట్రో ఉత్పత్తుల వ్యవహారం టాస్క్ ఫోర్స్ మెరుపు దాడుల్లో చేసి మాఫియా బాగోతం వెలుగులోకి తెచ్చింది. చిన్న అగ్ని ప్రమాదమే జరిగి ఉంటే పెద్ద విపత్తుకు దారి తీసే ప్రమాదకర పరిస్థితుల్లో ఈ అక్రమ నిల్వలు కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారంతో రంగంలోకి దిగిన బృందాలు, సివిల్ సప్లైస్ శాఖ డిప్యూటీ తహసీల్దార్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో అక్కడ నిల్వ ఉంచిన రెండు ట్యాంకర్లలోని సుమారు 35,000 లీటర్ల పెట్రో ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన అనుమతులు, భద్రతా నిబంధనలు లేకుండానే ఈ నిల్వలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.నగరానికి ముప్పుగా మారిన అక్రమ నిల్వలు

పరిశ్రమల ప్రాంతానికి ఆనుకుని, నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉన్న ఏపీఐఐసీ లేఅవుట్?లో ఈ స్థాయిలో పెట్రో నిల్వలు ఉండటం స్థానికుల్లో భయాందోళనలకు కారణమైంది. ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర ముప్పుగా మారే విధంగా ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేశారు. బాధ్యుడిపై ఉక్కుపాదం ఈ అక్రమ పెట్రో నిల్వలకు బాధ్యుడిగా పీ. శ్రీనివాసరాజును గుర్తించిన అధికారులు, అతనిపై అవసరమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అక్రమ పెట్రో నిల్వలు, రవాణా, విక్రయాలపై ఇకపై మరింత కఠిన నిఘా ఉంటుందని హెచ్చరించారు. అక్రమాలపై నిరంతర నిఘా నగరం మరియు పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడ జరిగినా ఉపేక్షించేది లేదని అధికారులు తేల్చిచెప్పారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, సిటీ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లైస్ శాఖలు సంయుక్తంగా నిరంతర తనిఖీలు కొనసాగిస్తాయని వెల్లడించారు.

# సెలవు రోజులలో కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

### - ఏపీ ఇ పి డి సి ఎల్

**అక్కయ్యపాలెం, జనవరి 24, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ పరిధిలో వున్న అన్ని కలెక్షన్ కౌంటర్లు తేది 24.01.2026 నుండి 27.01.2026 వరకు (శనివారం, ఆదివారం, సోమవారం రిపబ్లిక్ డే మరియు మంగళవారం) కుడా రెవిన్యూ కలెక్షన్ సెంటర్లు పని చేస్తాయి. కావున విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను తేది 24.01.2026 నుండి 27.01.2026 వరకు కూడా మా యొక్క విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నందు, ఉప విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నందు నగరంలో గల అన్ని ఈ-సేవ మరియు మీసేవ కౌంటర్ల నందును చెల్లించుకోవచునని ఇపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్)జి. శ్యాంబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా ప్రకటన ద్వారా కోరడమైనది.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**భీమిలి, జనవరి 23, మేజర్‌న్యూస్:** వసంత పంచమి వేడుకలు కిడ్స్ కింగ్ డమ్ ప్లే స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్లే స్కూల్ డైరెక్టర్ ముద్ద బాలకృష్ణ చందన ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు.విశాఖ జీవీఎంసీ భీమునిపట్నం జోన్ రెండవ వార్డు సంగివలస బ్రాంచి నందు ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు.వసంత పంచమి పురస్కరించుకొని చదువుల తల్లి సరస్వతి దేవి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాల బాలికల అందరితో ఈ పూజచేయించారు. చదువు ల తల్లి దీవెనలు అందరి చిన్నారుల పై ఉండాలని అమ్మవారి ని వేడుకున్నారు. మంచి జ్ఞానం తో పాటు బుద్ధి ని ప్రసాదించాలని ప్రార్ధన లు చేశారు. కొత్త గా జాయిన్ అయ్యే పిల్లలు కు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్లే స్కూల్ పాఠశాల సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.

# మార్కెట్ అయినా తరలించండి.. ట్రాఫిక్ అయినా మళ్ళించండి..

- ఆనందపురంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ!!!
- కలెక్టర్ ఆదేశాలు భేఖాతర్!!
- మార్కెట్ మార్చాలని సూచించిన కలెక్టర్ మరియు కమిషనర్!!
- పట్టించుకోని మండల అభివృద్ధి అధికారి!!
- నియంత్రణకు పరిష్కారం మార్గం ఎప్పుడో....



**ఆనందపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం జంక్షన్ ట్రాఫిక్ పోలీసులకు ప్రధాన సమస్యగా తయారయ్యింది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఆనందపురం మీదగా అటు విజయనగరం, శ్రీకాకుళం, పెందుర్తి పరిసర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఆనందపురం జంక్షన్ నిత్యం ట్రాఫిక్ వలయంగా మారుతుందని పలువురు చెబుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు నిరంతరం చెమటోడ్చినప్పటికీ కూడా ప్రయాణికులకు ఇబ్బంది అయితే తప్పట్లేదు అనే వాదనైతే బలంగా వినిపిస్తుంది. దానికి తోడు రోడ్డుపైనే వ్యాపారస్తులు పువ్వులు పట్టుకొని వెళుతున్న వాహనాలను అడ్డగించి క్రయవిక్రయాలు జరపడం వలన ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు ఎంత వారిస్తున్నప్పటికీ వ్యాపారుల తీరు మారడం లేదని చెబుతున్నారు. పండగ వేల అయితే ఈ ట్రాఫిక్ ను నియంత్రించడం అనేది పోలీసులకు పెద్ద సమస్యగా తయారైంది. 24 గంటలు ఆనందపురంలో ట్రాఫిక్ సమస్య పోలీసులకు కత్తి మీద సాము లా ఉందనే చెప్పవచ్చు. పోలీసులు ఎంతో చాకచక్యంగా ట్రాఫిక్ ను



నియంత్రించినప్పటికీ రద్దీ మాత్రం అవుతూనే ఉందని, దానికి తోడు మహాత్మా గాంధీ డైలీ పువ్వులు మార్కెట్ ను మార్చమని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ అటువైపు మండల అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఆనందపురం మార్కెట్ ను వేరే చోటుకు తరలించడం కోసం, మార్కెట్ నిర్మాణం కూడా పూర్తయి చాలా సంవత్సరాలు గడుస్తుంది. కానీ కొంతమంది దళారుల స్వార్థం కోసం ఈ మార్కెట్ ను వినియోగించడం లేదు. కనీసం రాబోయే రోజుల్లో నైనా రోడ్డు మీద ఉన్న ఈ మార్కెట్ ను తరలించాలని, చాలా సంవత్సరాలుగా ప్రజాధనంతో నిర్మాణం జరిగి ఉన్నటువంటి ప్రాంతానికి ఈ మార్కెట్ను తరలించాలని స్థానికులు అధికారులను కోరుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణ కొరకు నూతన మార్గాన్ని అన్వేషించాలని, నూతన నాలుగు లైన్లు రింగ్ రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే ట్రాఫిక్ సమస్య నియంత్రంచవచ్చు అని కొంతమంది అధికారులు ప్లాన్ చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోతుంది. ఏది ఏమైనప్పటికీ పూర్తిస్థాయి ట్రాఫిక్ పరిష్కార మార్గం అన్వేషించాలంటే ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బందులు కలక్కుండా చేయాలన్న నూతన బిడ్జి పనులు మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ లు సూచించినప్పటికీ నేటి వరకు హైవే అధికారులు కానీ, మండల స్థాయి అధికారులు కానీ ఎటువంటి ప్లాన్లు చేయకుండా మేనమేషాలు నెక్కిస్తున్నారు. విశాఖపట్నం సిటీ నుండి ట్రాఫిక్ మొత్తం తీసుకువచ్చి, ఇలా ఆనందపురం మార్కెట్లో పెట్టడం అనేది దారుణమైన విషయమని, విశాఖ సిటీ నుండి కొన్ని వేల వాహనాలు రోజు ఆనందపురం రావటం వలన ఉదయం సాయంత్రం ప్రతిరోజు సుమారు మూడు కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ జరుగుతున్నట్లు తెలుస్తుంది. విశాఖపట్నం సిటీ నుండి అటు శ్రీకాకుళం, విజయనగరం, సాలూరు, పార్వతీపురం, ఒడిస్సా వంటి ప్రాంతాలకు ప్రయాణం చేసేటటు వంటి వాహనచోదకులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ 29న సౌత్ జోన్ లో బహిరంగ వేలం

## జోనల్ కమిషనర్ ఎమ్ .మల్లయ్య నాయుడు

**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీస్ కాంటీన్ లీజు గజిటు నోటిఫికేషన్ విడుదల చేశారు. మూడు సంవత్సరాల పరిమితికి గుత్తకిచ్చుటకుగాను ఈ నెల 29న ఉ.గం.11.00 లకు సౌత్ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్టు జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము (గ్రౌండ్ ఫ్లోర్) 8,9,10,11(ఎస్సీ లకు), 12, 13(దివ్యాంగులకు), 15(ఎస్ సి). 2).డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము 3,4,5,6,7,8 షాప్ లుజగదాంబ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-3,5 పాత బస్ స్టాండ్ ఫేస్-II పాత బస్ స్టాండ్ ఫేస్-



I (వార్డు నెం.35) పద్మనగర్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.39, లక్ష్మిటాకీస్ దగ్గర):-3,6,7,11 సూర్యబాగ్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31, నియర్ జివిఎంసి జోనల్-4 ఆఫీసు)8 (గ్రౌండ్ ఫ్లోర్), 9(ఫస్ట్ ఫ్లోర్). టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము (వార్డు నెం.31):-19,21,27,28,33,37,39 46 51 వార్డు నెం.28 జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్. రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్. సైలాడ పైడితల్లి నాయుడు కళ్యాణమండపం మరియు శ్రీ పొట్టి శ్రీరాములు కళ్యాణమండపము. పైన తెలిపిన వాణిజ్య సముదాయాములకు, కళ్యాణ మండపమునకు, మార్కెట్ నకు, మెయిన్ ఆఫీస్ కాంటీన్ లకు 3 సంవత్సరముల కాల పరిమితికి బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు సౌత్ జోన్ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# 3.46 కోట్లతో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పెందుర్తి జోన్ 96 వ వార్డు పరిధిలోని పులగవానిపాలెం లోని నల్ల క్వారీ మహాలక్ష్మి నగర్ ,బిసి కాలనీ, హనుమాన్ గుడి, సూర్య నగర్ తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 3.46 కోట్ల తో సిసి రోడ్లు, సిసి కాలువలు ,బాక్స్ కల్వర్టు, ఆర్టిసి సిటింగ్ బెంచీలు, జిమ్ పరికరాలు మొదలైనవి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన ప్రథమ కర్తవ్యమని, 96వ వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మేయర్ తెలిపారు. అంతేకాకుండా నగర అభివృద్ధితో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాల వారికి అందించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్ శంకర్రావు, జీవీఎంసీ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీర్లు, ఏపీడి,



ఇతర జీవీఎంసీ సిబ్బందితోపాటు వేగి దివాకర్, ఆళ్ల రమేష్, పెంటకోట రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్, పీలా జితేంద్ర, వేగి పరమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అలరించిన గానామృతం



**సాగర్ నగర్, జనవరి 23, మేజర్‌న్యూస్:** బీచ్ రోడ్డు సాగర్ నగర్ మోగదారమ్మ మహాలక్ష్మి ఆలయ సంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో రాగ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి గీతాలాపనల భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆకాడమి నిర్వహకురాలు నాగజ్యోతి కావూరి ఆద్వర్యంలో శ్రీ మహాలక్ష్మి, సరస్వతి దేవి అవ మువార్లపై పలు భక్తి గీతాలు ఆలాపించారు. వైలన్, మృదంగం విధ్వంసులు చరణ్.శశాంక్ తదితరులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏయూ ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 23, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు ఇద్దరు ఎంపికయ్యారు. వీరు తమ కుటుంబ సభ్యుతలో కలిసి ప్రత్యేక అతిధులుగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొంటారు. ఏయూ స్కల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ బిబిఏ చదువుతున్న కె. విజయ అంజనీ వర్ష, ఏక్యూజే కాలేజ్ ఫర్ పీజీ స్టడీస్ ఎం.బి.ఏ చదువుతున్న కె. యెషువ అవ్రహంలు ప్రత్యేక అతిధులుగా ఎన్.ఎస్.ఎస్ విభాగం నుంచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్ధులను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా వీరిలో ఇద్దరు ఏయూ విద్యార్థులు కావడం గర్వకారణం. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఆచార్య ఎస్.హరనాథ్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డి.సింహాచలం, ఏక్యూజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుధా రాణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం



**ఆనందపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం 33/11 కేవీ పరదేశిపాలెం, బోయపాలెం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆపరేషన్ జోన్ 3, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు తెలిపారు. ఆనందపురం మండలంలో గంభీరం ఎస్సీ కాలనీ,బీసీ కాలనీ, జే ఎన్ ఎన్ ఆర్ ఎం కాలనీ, యాతపేట, కల్లీ వాని పాలెం, బోయపాలెం విలేజ్ ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అనందపురం ఎలక్ట్రికల్ ఏఈ మండల అప్పలనాయుడు తెలిపారు.

# ఉత్సాహంగా సంధ్య కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వదవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సంధ్య అవర్ డిపార్ట్మెంట్. అవర్ ఫ్యామిలీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సాయంత్రం విభాగం ఎదురుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విభాగ విద్యార్థులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను, విభాగంతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. పలువురు విదేశీ విద్యార్థులు సైతం ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ఆచార్య డి. లలిత భాస్కర్ మాట్లాడుతూ విభాగంలో ఆచార్యులకు, విద్యార్థులకు మధ్య మరింత మెరుగైన సత్సంబంధాలు ఏర్పడటాని కి ఈ కార్యక్రమం దోహదపడిందన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎం.శశి, ఆచార్య కుంజం నాగేశ్వర రావు, ఆచార్య విజయానంద రావు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 23, మేజర్‌న్యూస్:** జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మునిసిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ జిల్లా స్థాయి కమిటీ మొదటి సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు మేరకు నగరాలలో చెత్త సేకరణ, శుద్ధి పక్కాగా అమలు చేయాలని తెలిపారు. మురుగు కాలువలలో నీరు మంచినీటి వనరులలో కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేయాలని తెలిపారు. భూగర్బజలాలు కలుషితం కాకుండా మురుగునీటి శుద్ధికేంద్రాలు నిర్మించాలని, వాటి నిర్మాణానికి సంబంధించిన పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.సమావేశంలో కమిటీ సభ్యులు జోనల్ కమిషనరు కె. చక్రవర్తి, నర్సీపట్నం, యలమంచిలి మునిసిపల్ కమిషనర్లు జె. సురేంద్ర, బిజేఎస్పిరాజు, ఇ.ఇ. పొల్యూషను కంట్రోల్ బోర్డు, ఇంజనీరింగుశాఖ అధికారి పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

**– ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి**



**దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** పశు వైద్యాధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీపీ చింతలపల్లి లక్ష్మి కోరారు. మండలంలోని ఏ కొత్తపల్లి పంచాయతీ శివారు పండూరు పాలెం, బి. కింతాడా పంచాయతీ శివారు కొత్తూరు గ్రామాల్లో శుక్రవారం జరుగుతున్న వైద్య శిబిరాలు ఎంపీపీ తో పాటు ఆ గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ప్రారంభించారు. ఈ గ్రామాల్లో జరుగుతున్న వైద్య శిబిరాలను కె. కోటపాడు ఏడి (ఏవీహెచ్) ఆకస్మికంగా సందర్శించి ఎస్ ఎస్ ఎస్, పీకేసీసీ పెండింగ్ పూర్తి విషయమై సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. ఈ శిబిరంలో పెద్ద పశువులు, దూడలకు కీటక నాశక చికిత్స (ఈ వార్మింగ్) నిర్వహించారు. వంధత్వ సమస్యలు ఉన్న ఉన్న పశువులకు చికిత్సలు, కృత్రిమ గర్భధారణ చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గొర్రెలు మేకలకు డి వార్మింగ్, పౌల్ట్రీ లకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ లు సాయికుమార్, గేదెల త్రినాథ్, రవీంద్ర, మనోజ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం పేషీ పేరుతో ఘరానా మోసం

**– ప్రభుత్వ ఉద్యోగాల ఆశ చూపి లక్షలు వసూలు చేసిన ముఠా గుట్టురట్టు – ఇద్దరు నిందితుల అరెస్ట్ – సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన అవసరం – జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా**




**అనకాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి కార్యాలయంలో (సీఎం పేషీ) ఉన్నత స్థాయి పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సామాన్యులను మోసం చేస్తున్న అంతర్ జిల్లా మోసగాళ్ల ముఠాను అనకాపల్లి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రోలుగుంట పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. రోలుగుంట మండలానికి చెందిన ఒక మహిళ డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతుండగా, ప్రకాశం జిల్లాకు చెందిన ఎరగోర్ల శ్రీను అనే వ్యక్తి ఆమె భర్తకు పరిచయమయ్యాడు. తనకు సీఎం కార్యాలయంలో పెద్దవారితో సంబంధాలు ఉన్నాయని, రూ.15 లక్షలు ఇస్తే ఫిబ్రవరి 2025 డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తానని నమ్మబలికాడు. బాధితులకు నమ్మకం కలిగించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నట్లుగా రూపొందించిన ఒక నకిలీ ఆడియో క్లిప్పింగ్?ను పంపాడు. బాధితులకు అనుమానం వచ్చినప్పుడల్లా, మంత్రి నారా లోకేష్ పీఏ భార్గవ్ చౌదరి మాట్లాడుతున్నట్లుగా మరొక వ్యక్తితో కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడించాడు. ఉద్యోగం పేరుతో నిందితులు బాధితుల నుంచి విడతల వారీగా దాదాపు రూ.12.13 లక్షలు వసూలు చేశారు. డీఎస్సీలో ఉద్యోగం రాకపోవడంతో బాధితులు ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వకపోశడంతో రోలుగుంట పోలీసులను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకున్నారు. ఎరగోర్ల శ్రీను (ప్రధాన నిందితుడు) ప్రకాశం జిల్లాకు చెందిన ఇతడిని ఈ నెల 16న అరెస్ట్ చేశారు. ఇతను గతంలో విజయవాడలో లైన్మెన్ పోస్ట్ పేరుతో రూ.2.50 లక్షలు, అద్దంకిలో ఎస్సై పోస్ట్ పేరుతో రూ.11 లక్షలు వసూలు చేసిన పాత నేరస్తుడు. షేక్ సలీం (రెండవ నిందితుడు) విజయవాడకు చెందిన ఇతను శ్రీను ఇచ్చిన రూ.50,000/- కోసం మంత్రి పీఏగా నటించి బాధితులను బెదిరించాడు. ఇతడిని 22.01.2026 విజయవాడలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ "ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం మెరిట్ ప్రాతిపదికన, అధికారిక ప్రక్రియ ద్వారానే భర్తీ చేయబడతాయి. సీఎం పేషీ, మంత్రుల పీఏల పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు. ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి," అని సూచించారు. సమర్థవంతంగా పని చేసి నిందితులను పట్టుకున్న అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు మరియు సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# రాజకీయ కక్షలతో ప్రాణాలు తీస్తారా? ఇది వైకాపా ఫ్యాక్షనిజం కాదా?

**– అల్లిపూడి ఘటనపై మండిపడ్డ టిడిపి రాష్ట్రా ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్**

**– బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా**



**నర్సీపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాజకీయ కక్షలతో నిండు ప్రాణాలను బలి తీసుకోవడం అత్యంత హేయమని, రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలి తప్ప.. ఇలా కక్షలు, కార్పణ్యాలకు దారి తీయకూడదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతతకు మారుపేరైన అల్లిపూడి గ్రామం నేడు వైకాపా దాష్టీకం వల్ల అల్లకల్లోలంగా మారిందని వారు మండిపడ్డారు. ఇటీవల వైకాపా వర్గీయుల దాడిలో హత్యకు గురైన లాలం బంగారయ్య, గాయపడిన శ్రీరామ్?లను పరామర్శించేందుకు గురువారం చింతకాయల విజయ్, రాజేష్? అల్లిపూడి గ్రామానికి వచ్చారు. తొలుత గాయపడిన శ్రీరామ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైకాపా దాడిలో అసువులు బాసిన లాలం బంగారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బంగారయ్య తల్లిదండ్రులను ఓదార్చి, బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హంతకులను బహిష్కరించాలి ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ముద్దాయిలు పథకం ప్రకారమే ఈ హత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పక్కా ఆధారాలు సేకరించిన పోలీసు యంత్రాంగం, నిందితులను నడిరోడ్డుపై నడిపించిన తీరును అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. తప్పు చేస్తే ఫలితం ఇలాగే ఉంటుందన్న సంకేతాలు వెళ్లాలని, భవిష్యత్తులో ఎవరూ హత్యలను ప్రేరేపించాలన్నా, హత్యలకు ఒడిగట్టాలన్నా భయపడేలా తుని పోలీసులు కేసును సమర్థవంతంగా నమోదు చేశారని కొనియాడారు. బంగారయ్య హంతకులు బయటకు రాకూడదని, ఒకవేళ బెయిల్ వచ్చినా ఇలాంటి నరహంతకులను గ్రామ బహిష్కరణ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుల వెంట తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నేత గాడి రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి రమేష్, మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు, వెలగా వెంకట కృష్ణారావు, అల్లిపూడి నాయకులు అంకంరెడ్డి బుల్లిబాబు, రుత్తల శ్రీనివాస్, అంకంరెడ్డి గోపి, చింతకాయల కొండబాబు, వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగిబాబు తదితరులు పాల్గొన్నారు.




# వంద రోజుల పని కల్పన తప్పనిసరి

**– కుటుంబ సర్వే వేగవంతం కావాలి – టెలికాన్ఫరెన్సులో స్పష్టం చేసిన జిల్లా కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** ఉపాధిహామీ పథకం క్రింద వేతనదారులకి 100 రోజుల పని తప్పని సరిగా కల్పించాలని జిల్లా కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు ఉపాధి హామీ పనుల పై , కుటుంబ సర్వే , అక్షర ఆంధ్ర తదితర కార్యక్రమాల పై టెలికాన్ఫరెన్సు ద్వారా మండల వారీగా సమీక్షించారు. ఉపాధి పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రతి వారం పురోగతి పై సమీక్షిస్తున్న కొన్ని మండలాల్లో పురోగతి మెరుగు కావడం లేదని అన్నారు. గృహ సర్వే ఫిబ్రవరి 10 లోపల పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు పెట్టిందని, గడువు లోపలే శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 39 శాతం పూర్తయిందని, దీనిని ప్రాధాన్యతా కార్యక్రమంగా భావించి పూర్తి చేయాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం క్రింద జిల్లాలో 1,10,000 మంది నిరక్షరాస్యులను గుర్తించామని, వారందరినీ వాలంటీర్ల తో మాప్ చేసి అక్షరాస్యులుగా దిద్దే కార్యక్రమం వెంటనే జరగాలని, మార్చి నెలలో నిర్వహించే ప్రత్యేక పరీక్షకు సిద్ధం చేయాలని తెలిపారు. ఇప్పటికే వారికి అవసరమగు పుస్తకాలు, ప్రన్సిళ్ల తదితర సామగ్రి వచ్చిందని, వాటిని గ్రామాల్లో అందరికీ చేర్చి అక్షరాస్యత కార్యక్రమాలు వేగంగా జరిగేలా చూడాలని డి.ఆర్.డి.ఏ పి.డి కి సూచించారు. ఈ టిసి లో డ్వామా పి.డి. శారదా దేవి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తసుంకరపాలెం రావాలమ్మ జాతర



**కొత్తవలస జనవరి 23మేజర్ న్యూస్ :** కొత్తసుంకరపాలెం గ్రామంలో గ్రామ దేవత శ్రీ రావాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. కంటకాపల్లి గ్రామ పంచాయతీ శివరు కొత్త సుంకరపాలెం గ్రామంలో గ్రామ దేవత కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ రావాలమ్మ జాతర శుక్రవారం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారిని ఊరేగింపుగా మేళతాళాలతో తొమడపెద్దు గరిడేలతో తప్పుడు గుళ్ళు మహిళా కోలాటం బాణసంచా కాలుస్తూ ఊరేగింపుగా గ్రామ ప్రజలందరూ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారుకి ధూపదీప నైవేద్యాలుతో పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా బంధువులతో గ్రామమంతా సందడి చేశారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**రామభద్రపురం, మేజర్ న్యూస్, 23 డిసెంబర్ :** రామభద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర విద్యా శాఖ మాత్రే యువ నాయకులు నారా లోకేష్ నాయకులు కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరణం భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి పార్టీ కార్యాలయంలో కేక్ని కోసి వేడుకలు నిర్వహించారు రామభద్రపురం ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పళ్ళు రోట్లు పంపిణీ చేశారు చిన్నమ్మ తల్లి గుడి వద్ద లోకేష్ ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించారు మంత్రి లోకేష్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూడి రామనాయుడు పత్తి గళ్ళ యోగి నాయుడు సిరిపురం శ్రీనివాసరావు రవ్వ ఈశ్వరరావు అగ్గి రాముడు వసంతుల సన్యాసినాయుడు చింతల వాసు చింతల రవి పోల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పసుపంలో ఎక్సైజ్ శాఖ దాడులు

**– మద్యాన్ని స్వాధీనం చేసుకొని వ్యక్తి అరెస్టు చేసిన పోలీసులు**



**పూసపాటిరేగ, జనవరి 23, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పూసపాటిరేగ మండలంలోని గొలుసు దుకాణాలపై దాడులను శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా పసుపం గ్రామంలో అక్రమ మద్యాన్ని నిర్వహిస్తున్న వ్యక్తి వద్ద నుంచి ఏడు మద్యం సీసాలు 180 పరిమాణం గల మద్యాన్ని స్వాధీనం చేసుకొని గొలుసు దుకాణాన్ని నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎవరైనా గొలుసు దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవించిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ రవికుమార్ హెచ్చరించారు.

## ఉపాధి హామీ పథకం లక్ష్యాలు పూర్తి చేయాలి



**రామభద్రపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** మండలంలో ఉపాధి హామీ పథకం పనుల లక్ష్యాలు పూర్తి చేయడానికి వేతనదారులు కృషి చేయాలని ఎంపీడీవో ఎం.రత్నం కోరారు. మండల పరిధిలోని ఎస్. సీతా రాంపురం గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఛానల్ కొలతలు తనిఖీ చేసి మస్తర్లు పరిశీలించారు. అలాగే వేతనదారుల సంఖ్య పెంచాలని సిబ్బందికి ఆదేశించారు. కొత్తగా ఏయే పనులు మంజూరయ్యాయి, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## కళా.... అభివృద్ధిపై సమీక్ష పెట్టండి

**– జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**చీపురుపల్లి జనవరి 23 మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే జిల్లా మంత్రి, ఇంచార్జ్ మంత్రితో పాటు ఉమ్మడి జిల్లా స్థాయి అధికారులను, ఎమ్మెల్యేలతో కలిసి కళా వెంకటరావు సమావేశం నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వైసీపీ నాయకులపై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారిక సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్గా తనను ఎందుకు ఆహ్వానించలేకపోయారని ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వ పెద్దలు గౌరవ మర్యాదలు, సంప్రదాయాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షకు ఆహ్వానించి ఉంటే అప్పుడే ఆ ప్రాజెక్టులపై పూర్తి సమాచారం అర్థమయ్యేలా ఇచ్చేవారిమన్నారు. తోటపల్లి ప్రాజెక్టు 2006లో రూ.36 కోట్ల తో చంద్రబాబు జీవో ఇచ్చి ప్రారంభం చేస్తే 90 శాతం పనులు 2014 లో బొత్స సత్యనారాయణ హయంలో పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత 2016లో టీడీపీ అధికారంలో ప్రారంభించారని చెప్పారు. ఇప్పుడు భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో కూడా తమదే గొప్పతనం అంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కృషి ఫలితమేనన్నారు. జిల్లాలో జరిగిన అభివృద్ధిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే సమగ్ర వివరాలతో తాము సమాచారం ఇస్తామని సమీక్ష పెట్టే ధైర్యం ఉందా అంటూ సవాల్ విసిరారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఆర్వోబి వంతెన నిర్మాణం కూడా తమ ఖాతాలో వేసుకోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గరివిడి మండలం కొండ లక్ష్మీపురం వద్ద మంజూరైన ఆర్వోబి వంతెన నిర్మాణం విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడంలేదని కళా వెంకటరావుని ప్రశ్నించారు. జిల్లా మంత్రిగా 20 నెలల కాలంలో ఒక్క పింఛన్ కూడా ఎందుకు ఇవ్వలేకపోయారన్నారు. ఇప్పటికైనా వృద్ధులు, వికలాంగులను ఆదుకునేలా పింఛన్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాలనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, బెల్లాన వంశీ, పతివాడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 23 వినతులు

**- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**



**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 23 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన చాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర?స్ లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించ్టందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి 23 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 01, ఈస్ట్ జోన్ కు 08, సౌత్ జోన్ కు 04, నార్త్ జోన్ కు 01, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 02, పెందుర్తి జోన్ కు 05 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## రేపటి నుండి 19వ సీఎం ఆర్ అయిష్ట టెన్నిస్ క్వాలిఫైయింగ్ మ్యాచులు ప్రారంభం

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 23, మేజర్‌న్యూస్:** సీఎం ఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్ లో రేపటి నుంచి అన్ని కేటగిరిలో క్వాలిఫైయింగ్ మ్యాచులు ఉదయం 7:30 నుంచి ప్రారంభం అవుతాయి సుమారుగా 200 మందిపైనే క్రీడాకారులు ఈరోజు ఆఫీసర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు విచ్చేయడం జరిగింది, 35 ప్లస్ 45 ప్లస్ క్యాటగిరి మ్యాచులు రేపు ఉదయం ఆఫీసర్స్ క్లబ్ లో జరుగుతాయని 55 ప్లస్ మ్యాచులు సెంచరీ క్లబ్ లో 65 ప్లస్ 70 ప్లస్ 75 ప్లస్ మ్యాచ్ లన్ని వాల్తేర్ క్లబ్ టెన్నిస్ గ్రౌండ్లో జరుగుతాయి. మెయిన్ టోర్నమెంట్ సోమవారం నుంచి ప్రారంభమవుతుంది అని టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్ తెలిపారు. ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు శాంతారావు సెక్రెటరీ రమేష్ అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజు, చిల్డ్రన్స్ టోర్నమెంట్ కమిటీ ఎన్ కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం



**అనందపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** తగరపువలస నుండి పెందుర్తి వైపుగా ఎన్ హెచ్ 16 రోడ్డు గుండా వెళ్తున్న ఐరన్ లోడ్ తో ట్రాలీ లారీ అదుపుతప్పి కుడివైపు లో గల కాఫీ షాప్ దగ్గరకు దూసుకెళ్లినది ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు గాని ప్రాణనష్టంగానే జరగలేదని తెలుస్తున్నది ఈ సంఘటన నిమిత్తం హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ సంగ్రామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు..

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- నిందితులను రిమాండ్ కు తరలింపు




(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ రైల్వేస్టేషన్ లో నకిలీ కరెన్సీ కలకలం రేపింది.రైల్వే మార్గాలను అడ్డాగా చేసుకుని నకిలీ కరెన్సీ చలామణీకి చేస్తున్న ముఠాల పై రైల్వే పోలీసులు పంజా విసిరారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్?లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో భారీగా నకిలీ కరెన్సీ నోట్లు పట్టుబడడం సంచలనం రేపింది. జీఆర్?పీ, ఆర్?పీఎఫ్ అధికారులు సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్?లో రూ.3.32 లక్షల విలువైన నకిలీ నోట్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. విశాఖపట్నం జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి.హెచ్. ధనంజయనాయుడు గారి ఆధ్వర్యంలో, జీఆర్?పీ సబ్? ఇన్?స్పెక్టర్ టి. శ్రీనివాసరావు, ఆర్?పీఎఫ్ ఇన్?స్పెక్టర్ కె. రామకృష్ణ మరియు వారి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ బయటపడింది.నిందితులుగా గండికోట గురు సునీల్ (22), ప్రొద్దుటూరు, కడప జిల్లా మరియు వాగిచెర్ల నితీశ్ కుమార్ (23), మార్కాపూర్, ప్రకాశం జిల్లా వాసులుగా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుండి రూ.200 విలువైన నకిలీ కరెన్సీ నోట్లు మొత్తం రూ.3,32,200/- స్వాధీనం చేసుకున్నారు. నకిలీ నోట్లు అసలైన వాటితో పోలిస్తే అత్యంత నిపుణంగా ముద్రించబడినట్లుగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. రైల్వే మార్గమే లక్ష్యం ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్లు, రైళ్లను కేంద్రంగా చేసుకుని నకిలీ కరెన్సీని చలామణీ చేయాలన్నదే నిందితుల లక్ష్యమని పోలీసులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా చిన్న మొత్తాల లావాదేవీల్లో ఈ నోట్లను చొప్పించాలన్న పథకం ఉన్నట్లు విచారణలో వెల్లడైంది.కేసు నమోదు - రిమాండ్‌కు తరలింపు నకిలీ కరెన్సీ కలిగి ఉండటం, వినియోగానికి సిద్ధంగా ఉంచినట్లు ఆధారాలు లభించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అరెస్ట్ అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్?కు తరలించినట్లు జీఆర్?పీ అధికారులు తెలిపారు. ముఠా వెనుక మరెవరు? ఈ కేసుతో నకిలీ నోట్ల సరఫరా వెనుక ఉన్న ముఠాపై అనుమానాలు బలపడుతున్నాయి. నకిలీ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? మరెవరికైనా సరఫరా చేశారా? అన్న కోణంలో ప్రత్యేక బృందాలతో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక నకిలీ కరెన్సీ వల్ల ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద నోట్లను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# బోడెమ్మ బంగ్లా జీవీఎంసీ సొత్తు కాదు..!

- హిందూ సంప్రదాయ భవనంపై ఏకపక్ష వ్యాఖ్యలు
- సుధాకర్ ,రామకోటయ్య వలసవాదులే
- బ్రాహ్మణ సంఘాల సంచలన ప్రకటన
- కోర్టు ధిక్కారంపై న్యాయపోరాటానికి సిద్ధం





(పూర్ణమార్కెట్ : మేజర్ న్యూస్)

విశాఖ నగరంలోని మంతవారి వీధిలో ఉన్న బోడెమ్మ బంగ్లా (అపరకర్మల భవనం)కు మహా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్? (జీవీఎంసీ)తో ఏ విధమైన సంబంధం లేదని వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీతో పాటు ఇతర బ్రాహ్మణ, అర్చక,పురోహిత సంఘాలు తేల్చిచెప్పాయి. శతాబ్దాలుగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా బ్రాహ్మణ సమాజం వినియోగంలో ఉన్న ఈ భవనాన్ని జీవీఎంసీ ఆస్తిగా చిత్రీకరించడం తీవ్రంగా ఖండించాయి. స్థానికులు కాదని ఆరోపణ సంస్థ అధ్యక్షుడు కావూరు చరణ్ కుమార్ మాట్లాడుతూౌ ఈ వివాదంలో ముందుండి మాట్లాడుతున్న సీతంరాజు సుధాకర్, చెరువు రామకోటయ్య విశాఖ స్థానికులు కాదని, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడ పెత్తనం చెలాయించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంప్రదాయాలు, హిందూ భావోద్వేగాలపై అవగాహన లేకుండా వ్యవహరించడం సమాజాన్ని కించపరిచే చర్యగా అభివర్ణించారు. అధికారుల సమావేశంలో అంగీకారం లేదు ఇటీవల అధికారులతో జరిగిన సమావేశంలో తాము ఎలాంటి సంతకాలు చేయలేదని, ఇద్దరే తమ తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడటం పూర్తిగా తప్పుదారి పట్టించే చర్య అని బ్రాహ్మణ సంఘాలు స్పష్టం చేశాయి. 'జీవీఎంసీదే' అన్న వ్యాఖ్యపై తీవ్ర నిరసన జోనల్ కమిషనర్ పిలుపు మేరకు జరిగిన సమావేశంలో సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ఈ బోడెమ్మ బంగ్లా జీవీఎంసీదని చెప్పడాన్ని సంఘాలు తీవ్రంగా ఖండించాయి.ఆస్తి హక్కులపై నిర్ణయం చెప్పే అధికారం కేవలం రెవెన్యూ శాఖకే ఉందని, కార్పొరేషన్ చైర్మన్?గా ఉండి ఇలా మాట్లాడటం అధికార పరిధి దాటిన చర్యగా పేర్కొన్నాయి.అదే సమయంలో సుధాకర్ గారు ఈ స్థలంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే బ్రాహ్మణులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని చెప్పడమే, ఈ భవనం బ్రాహ్మణ, హిందూ సమాజానికి చెందినదన్న వాస్తవాన్ని స్వయంగా అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించాయి. అసాంఘిక కార్యకలాపాల ఆరోపణలు అవాస్తవంఆ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలను సంఘాలు పూర్తిగా తోసిపుచ్చాయి. అలాంటివి నిజమైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు ఎందుకు చేయలేదని, స్థానికులు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించాయి. హిందూ మనోభావాలపై దాడి ఈ వ్యవహారం హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని పేర్కొన్న సంఘాలూౌ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశాయి. అవసరమైతే ఎంతదూరమైనా వెళ్తామని స్పష్టం చేశాయి. సనాతన ధర్మంపై తరచూ మాట్లాడే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. కోర్టుకు వెళ్లేందుకు సిద్ధం గతంలో జీవీఎంసీ కమిషనర్ కోర్టులో ఈ బంగ్లా ప్రైవేట్ వ్యక్తులదని స్పష్టం చేసిన విషయాన్ని సంఘాలు గుర్తు చేశాయి. అలాంటి నేపథ్యంలో ఇప్పుడు జీవీఎంసీదంటూ బోర్డు పెట్టడం కోర్టు ధిక్కారానికి సమానం అవుతుందని పేర్కొంటూ, దీనిపై న్యాయపోరాటానికి సిద్ధమని ప్రకటించాయి.

# తండ్రి క్రమశిక్షణ.. తాతా ఆశయాలతో లోకేష్ గమనం ...

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి - లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం - ఉత్సాహంగా పాల్గొన్న టిడిపి లీడర్, క్యాడర్**



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెడ్ క్రాస్ సంస్థ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు యువకులు ,ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు.ముందుగా ఎన్టీఆర్, యర్రంనాయుడు విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట తప్పని నాయకత్వం, మడమ తిప్పని యోధుడు మన లోకేష్ అని చాటి చెబుతూ నియోజవర్గం అన్ని గ్రామాల్లో నుండి యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయడం ఆయనకు ఉన్న అభిమానికి నిదర్శనమని, తండ్రి చంద్రబాబు క్రమశిక్షణ, తాత ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకున్న నాయకుడు మన నాయకుడు లోకేష్ అని కొనియాడారు. లోకేష్ నాయకత్వంలో విద్యాశాఖలో సంస్కరణలు ,ఐటీలో పెట్టుబడులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ని ప్రపంచానికి దిక్సూచిగా మారాలని ఆకాంక్షించారు. రక్తం శిబిరంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, యువతకు మహిళలకు ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు,పిఎసిఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ,జిల్లా, మండల, గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగు యువత ,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసేది టెంట్లు... చేసేది దొంగతనం..

**- 12 కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు**

**- వివరాలు వెల్లడించిన ఏఎస్పి శ్రీనివాసరావు**



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సర్కిల్ కార్యాలయం పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్లో ఇటీవల జరిగిన 12 దొంగతనాల కేసులను పోలీసులు చేదించారు. 100% రికవరీ సాధించారు. కేసు వివరాల్లోకి వెళ్తే నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏ.ఎస్.పి శ్రీనివాసరావు వీటికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. జలుమూరు, సారవకోట, నరసన్నపేట, పోలాకి స్టేషన్ల పరిధిలోని నగరికటకం, జలుమూరు, సవిరిగాం, అల్లాడ, శ్రీముఖలింగం, కూన లచ్చు నాయుడుపేట, బుడితి, కొమార్తి, తలసముద్రం మొదలగు గ్రామాలలో దొంగతనాలకు పాల్పడ్డ జలుమూరు మండలం గంగన్నపేటకు చెందిన చల్ల అచ్చుతరావు, మాకి వలస కు చెందిన పొన్నాన యోగేశ్వరరావు, అల్లు నరేంద్ర కుమార్ లను జలుమూరు మండలం కొమనాపల్లి గ్రామం వద్ద శుక్రవారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వీరు వద్ద నుండి 12 దొంగతనాలకు సంబంధించిన కేసులలో 35 లక్షల రూపాయలు విలువచేసే 31 తులాల బంగారము, 800 గ్రాముల వెండి, ఒక హోమ్ థియేటర్, డీజే సిస్టం యాంప్లిఫైయర్, ఇన్వర్టర్ బ్యాటరీ, దొంగతనానికి ఉపయోగించే మహేంద్ర తార్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఏ ఎస్పీ వెల్లడించారు. వీరు వృత్తిరీత్యా టెంట్లు, సప్లై సామాన్లు ఊరు ఊరు తిప్పుతూ, ఇళ్లకు తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రి సమయాలలో వారి వద్ద ఉన్న టెంతులు వేయుటకు ఉపయోగించే ఇనుప హుక్స్ ఉపయోగించి తాళాలను విరగ్గొట్టి దొంగతనాలు చేస్తారని దర్యాప్తులో తేలింది. ఈ కేసులు చేదించడంలో టెక్కలి డి.ఎస్.పి, డి.లక్ష్మణరావు, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, జలుమూరు ఎస్సై బి. అశోక్ బాబు, పోలాకి ఎస్సై జి. రంజిత్, సారవకోట ఎస్సై బి. అనిల్ కుమార్, నరసన్నపేట ఎస్సై శేఖర్ రావు, చాకచక్యంగా వ్యవహరించారు. కేసును సమర్థవంతంగా ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది ఎం. ధర్మరాజు, ఎం. వెంకటేష్, టీ. వెంకట్రావు, ఎం. ధర్మారావు, ఎం. నాగరాజు, ఎం. దాలినాయుడు, లను ఏ ఎస్ పి శ్రీనివాసరావు అభినందించారు.

# విద్యారంగం బలోపేతమే కోటమి ప్రభుత్వ లక్ష్యం

**- పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్**




ఆమదాలవలస, జనవరి 23, మేజర్ న్యూస్: విద్యారంగం అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయంలో అంబేద్కర్ యూనివర్సిటీ, జేఎన్టీయూ యూనివర్సిటీల, ట్రిబుల్ ఐటీ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయా యూనివర్సిటీలకు సంబంధించి నిధుల వినియోగం, విధులు, బాధ్యతలు, బోధనా-బోధనేతర సిబ్బంది నియామకాలు, ఆదాయ-వ్యయాల వివరాలు పరిపాలనా పనితీరు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రభుత్వం యూనివర్సిటీలకు కేటాయిస్తున్న నిధులు పూర్తిస్థాయిలో విద్యార్థుల మేలు కోసం ఉపయోగించాలని ఆయన తెలియజేశారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నియామకాల విషయంలో స్పష్టమైన విధానాలు పాటించాలని, విద్యా ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పరిశోధన అవకాశాలు, మౌలిక వసతుల మెరుగుదల ప్రధాన లక్ష్యంగా యూనివర్సిటీలు పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశ్యాలకు అనుగుణంగా పనితీరు మెరుగుపరచాలని తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో పియుసి సభ్యులు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష , ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.




# ఘనంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**- మంత్రి ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, వస్త్రాలు పంపిణీ**



**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కోటబొమ్మాళి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, వస్త్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారసత్వాన్ని గర్వంగా మోస్తూ, ఆధునిక రాజకీయాలకు కొత్త దిశ చూపుతున్న యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. పేరు కంటే పనితో తన రాజకీయ స్థానాన్ని సంపాదించుకున్న నాయకత్వం ఆయనది. విద్య, ఐటీ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో స్పష్టమైన దృష్టితో ముందుకు సాగుతూ, రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.యువత ఆశయాలకు స్వరం ఇస్తూ, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వం ఆయన ప్రత్యేకత. దూరదృష్టి గల నిర్ణయాలు, నిరంతర కృషి, బాధ్యతాయుత పాలన---ఇవే లోకేష్ నాయకత్వానికి బలమైన పునాదులని పేర్కొన్నారు.రాజకీయాల్లో కొత్త తరం నమ్మకానికి, అభివృద్ధి ఆశయాలకు నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి మీ నాయకత్వం మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల అధ్యక్షులు బోయిన రమేష్ పెద్ద ఎత్తు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్పందించారు.. త్రాగునీరు అందించారు...

**- ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్**



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధులలో ఐదు రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంపై పలు వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలు మేరకు స్పందించిన సామాజిక కార్యకర్త, ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ సొంత నిధులుతో శుక్రవారం హట్కో కాలనీ, ఇందిరానగర్, గాంధీ నగర్, శివనగర్ కాలనీ ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్ సహాయముతో త్రాగునీరు సరఫరా చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులకు చెల్లించిన ఆయన శుక్రవారం ఉదయం స్వయంగా వీధులలో పర్యటించి త్రాగునీరును సరఫరా చేయించారు. స్థానిక వార్డు సభ్యులు గొలివి రామారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ స్పందించక పోయిన తమకు త్రాగునీరు అందించిన మార్పు విజయ్ కుమార్ కు స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.




## అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు



**గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్ :** వసంత పంచమి సందర్భంగా మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సరస్వతిదేవి పూజా కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చదువు తున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులను అందజేయడం జరిగిందని అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెదగుడబ సెక్టార్ సూపర్వైజర్ పి బంగారమ్మ, ఆశ వర్కర్ ఆర్.లక్ష్మి, అంగన్వాడి హెల్పర్ ఎన్.మంజుల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ టీడీపీ నియోజక వర్గం కార్యాలయంలో మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ భూదేవి పాల్గొని మహిళలకు గుమ్మడి సింహాద్రి సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు, మజ్జి జయశంకర్, గజేంద్రనాయుడు, సర్వారావు, ఎఎంసి డైరెక్టర్లు కే.సుభాషిణి, ఎం.మోహన రావు, సవర.మంగయ్య, మండల గజలక్ష్మి, గేదెల గజేంద్ర నాయుడు నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో మెరుగైన ఆరోగ్యం

**– వైద్య శిబిరంలో సూచనలు చేసిన డాక్టర్ హేమాక్షి**



**సీతానగరం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** ప్రాచీన కాలం నుండి మన ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఆయుర్వేదంతో మెరుగైన ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు. మండలంలో కె.వెంకటాపురం గ్రామంలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా చలి కాలంలో ప్రబలే వాత వ్యాదులు, దగ్గు, పడిశము, ఆస్తమా, జీర్ణకోశ సమస్యలు, మల బద్ధకం సమస్యలున్న వారికి పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు. అలాగే మందులు వినియోగించే విధానాన్ని వివరించారు. అరవై మందికి పైగా శిబిరాన్ని వినియోగించుకున్నారు. అనంతరం ఆయుర్వేద వైద్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నారులు, వృద్ధుల పట్ల చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ స్టాఫ్ పద్మ, పైడితల్లి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నారిలతో మహిళా సంఘాలు బలోపేతం

**– ఏపిఎం రెడ్డి శ్రీరాములు**



**పాచిపెంట, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఈ నారిలతో మహిళా సంఘాలు బలోపేతం చేయాలని ఏపీఎం రెడ్డి శ్రీరాములు తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘాల గ్రూప్ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీఎ రెడ్డి శ్రీరాములు మాట్లాడుతూ ఈ నారి, సిఆర్పి వ్యవస్థతో మహిళా సంఘాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ప్రతి 10 మహిళా సంఘాలు కు ఒక ఈ నారి ఉంటుందని పేర్కున్నారు. ఈ నారి కి కేటాయించిన 10 సంఘాలకు ప్రతి నెల సమావేశాలు నిర్వహించడంతో పాటు, వారి ఆర్థిక లావాదేవీలు తీర్మానం పుస్తకాలలో నమోదు చెయ్యాలని, నెలలో 7 రోజులు మాత్రమే పని కల్పించడం జరుగుతుందని వివరించారు. సి ఆర్ పి లు మహిళా సంఘాలు సభ్యులు జీవినోపదులు కల్పన కోసం పని చెయ్యాల్సి ఉంటుందన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## జంతు సంరక్షణ మనందరి బాధ్యత : ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, భామిని, మేజర్ న్యూస్ :** జంతు సంరక్షణ అందరి బాధ్యత అని పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో భామిని కేజీబీవీలో శుక్రవారం జరిగిన జీవ జంతు కల్యాణ్ దివస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూగజీవాల పట్ల అవగాహన కల్పించడానికి మరియు వాటి సంరక్షణ బాధ్యతను గుర్తు చేయడానికి 'జీవ జంతు కల్యాణ్ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిధులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పర్యావరణ సమతుల్యత కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, లేనిపక్షంలో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రతి జంతువుకు ప్రకృతిలో ఒక ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు.

మనుషుల్లాగే జంతువులను కూడా ప్రేమించాలని కోరారు. జంతువులపై హింసను అరికట్టి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా నేటి యువత మరియు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి మరియు జంతువులను కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జంతు సంక్షేమ చట్టాలను గౌరవించి, మూగజీవాల పట్ల దయతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం జీవహింస చేయబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవ కారుణ్యం – అందరి బాధ్యతని అన్నారు. ప్రకృతిలో మానవులతో పాటు ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని, మారుతున్న కాలంలో మూగజీవాల పట్ల క్రూరత్వం పెరుగుతోందని, దీన్ని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ముఖ్యంగా యువతలో మార్పు తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. "లైవ్ అండ్ లెట్ లైవ్" (మనం జీవిద్దాం – ఇతరులను జీవించనిద్దాం) అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. కేవలం మానవ స్వార్థం కోసమే కాకుండా, మన చుట్టూ ఉన్న మూగజీవాల పట్ల కారుణ్యం చూపాలని, వాటి రక్షణకు బాధ్యత వహించాలని కోరారు. జంతువుల పట్ల క్రూరత్వాన్ని అరికట్టడం మరియు వాటి హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. సమాజంలో జంతువుల పట్ల చూపే చిన్నపాటి దయ కూడా ప్రకృతి సమతుల్యతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతకుముందు గోబాల సంబరంలో భాగంగా జంతువుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా జీవ జంతు కళ్యాణ దినోత్సవం నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. మూగజీవాల పట్ల మానవత్వం చాటుకోవాలని పిలుపునిచ్చారు. మనం తోటి మనుషులకు చేసే సహాయం కంటే, జంతువుల పట్ల చూపించే కొద్దిపాటి ప్రేమకు అవి వంద రెట్లు ఎక్కువగా తిరిగి ప్రేమిస్తాయని, జంతువుల ప్రేమ నిస్వార్థమైనదని పేర్కొన్నారు. జంతువుల పట్ల ఎవరైనా హింసకు పాల్పడితే వెంటనే పెద్దల దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి జంతువు నుంచి మనం ఏదో ఒక మంచి విషయాన్ని నేర్చుకోవచ్చని, వాటి గురించి చదివి తెలుసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాలల్లో విద్యార్థులకు జంతువుల పట్ల ఉండాల్సిన కారుణ్యం మరియు వాటి ప్రత్యేకతల గురించి వివరించాలని ఉపాధ్యాయులను కోరారు. సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ మన దేశంలో జంతువులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. హిందూ దేవుళ్ళందరికీ ఒక జంతువు ఉంటుందని గుర్తుచేశారు. మన సంస్కృతిలో జంతువులు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, అయితే ఇప్పుడు ప్రపంచమంతటా జంతువులపై క్రూరత్వం పెరుగుతోందని అన్నారు. ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని, కావున వాటిని రక్షించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్. మన్మధరావు, విద్యార్థులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిరంతర పర్యవేక్షణతో పోలమాంబ అమ్మవారి జాతర ఘనంగా జరగాలి







**మక్కువ, భామిని, మేజర్ న్యూస్ :** రాష్ట్ర గిరిజన జాతర గా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి జాతర అన్ని శాఖలు అధికారులు నిరంతర పర్యవేక్షణతో ఘనంగా జరిపించాలని సబ్ కలెక్టర్ వైశాలి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక చదురు గుడి క్యూలైన్ల వద్ద దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరను నాలుగు జోన్లు పర్యవేక్షణ జోన్లుగా విభజించడం జరిగిందని తెలిపారు. ప్రధాన కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. కొత్తగా అధికారులతో నిర్వహణ జరుపను న్న పార్కింగ్ మరియు దుకాణాలకు సంబంధించి బాధ్యతలు, పన్నుల వసూళ్లకు సంబంధించి ప్రతి ఒక్కటి పారదర్శకంగా ఉండాలని డిపిఓ ఏడుకొండలు డిఎల్పిఓ నాగభూషణం సూచించారు. ఏ చోట్ల పార్కింగ్ స్థలాలు, దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు పూర్తిగా డాక్యుమెంట్ రూపంలో ఇవ్వాలన్నారు. ఏ శాఖ కూడా పిడిఎఫ్ లో తమకు పంపరాదని ఆమె సూచించారు. గతంలో మాదిరిగా ప్రతి దుకాణానికి తగు రసీదు అందజేస్తామని పంచాయతీ అధికారులు సబ్ కలెక్టర్కు వివరించారు. వసూలైన నగదును ఒకటి రెండు రోజులలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పార్కింగ్ లకు 20 30 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. సాలూరు సిఐ రామకృష్ణ మాట్లాడుతూ పోలీస్ రూట్ మ్యాప్ ను వివరించారు. అలాగే సినిమాను రహదారుల్లో ఏర్పాటు చేస్తున్న బందోబస్తు వివరాలను కూడా వివరించారు. తలనీలాలు కోళ్లు కోయడం వంటి కార్యక్రమాలన్నీ వేరువేరు చోట్ల కాకుండా ఒకే చోట ఉండేలా చూడాలనీ,. జాతర సందర్భంగా పరిశుభ్రత పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం క్యూలైన్ పరిసరాలను వనం గుడి వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లను ఆమె పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చిన్న తిరుపతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ



**బాడంగి, జనవరి 23, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని నైపుణ్య శిక్షణ కళాశాలలో ఆసక్తి గల నిరుద్యోగ యువతకు నాలుగు నెలలపాటు నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన స్త్రీ–పురుష అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని చెప్పారు. వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ అందించనున్న ఈ కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులకు ఉచితంగా భోజనం, వసతి, స్టడీ మెటీరియల్ అందిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో 95 శాతం హాజరు కలిగిన అభ్యర్థులకు నాలుగు నెలల కాలానికి రూ.8,000 స్టైఫండ్ అందిస్తారని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి అనంతరం 100 శాతం ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. అలాగే శిక్షణ సమయంలో పొందే సర్టిఫికెట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు ఉంటుందని, ఇవి భవిష్యత్ ఇంటర్వ్యూలలో ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీవో వివరించారు. బాడంగి మండలంలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కుమిలిలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**పూసపాటిరేగ, జనవరి 23, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి గ్రామంలో తెదేపా నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఢిల్లీ ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక పంచాయతీకి చెందిన కార్యకర్తల సమక్షంలో ముత్యాల రెడ్డి కేకును కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యువత అభివృద్ధికి లోకేష్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ముత్యాల రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతను ఉపాధి కల్పించేందుకు నారా లోకేష్ పలు పరిశ్రమలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అందించడమే లోకేష్ లక్ష్యమని ఈ సందర్భంగా ముత్యాల రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, కార్యకర్తలతో పాటు భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన




**బాడంగి, జనవరి 23 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం–పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 31 వరకు బాడంగి మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోడూరు, పిన్నవలస గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.సతీష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాల్లో 79 పశువులకు చూడు పరీక్షలు నిర్వహించగా, 302 పశువులకు నట్టల నివారణ మందులు అందించారు. అలాగే 81 పశువులకు గర్భకోశ చికిత్సలు చేపట్టగా, 200 కోళ్లకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సతీష్ కుమార్ నాయుడు మాట్లాడుతూ గోకులాలు–పల్లె పండగ, బహువార్షిక పశుగ్రాసాల సాగు–హరిత గోపాలం, పశు బీమా పథకం, పశు కిసాన్ క్రెడిట్ కార్డు, నాణ్యమైన ఇన్‌పుట్ సరఫరా, లింగ నిర్ధారిత వీర్య పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు, అవసరమైన పాడి రైతులు వారి యొక్క పాడి పశువుల కోసం వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పిన్నవలస, కోడూరు గ్రామాల ప్రజా నాయకులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**– పూసపాటిరేగ ఎస్‌విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా – 1500 మందికి అన్న సమారాధన**

**– స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు రొట్టెల పంపిణీ**







**పూసపాటిరేగ, జనవరి 23, మేజర్ న్యూస్ :** యువతకు మెరుగైన విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని నెల్లిమర్ల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్, మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు. లోకేష్ జన్మదిన ని పురస్కరించుకొని పూసపాటి రేగ స్థానిక ఎస్విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించారు. అదే విధంగా 1500 మంది జాబ్ మేళాకు విచ్చేసిన నిరుద్యోగ యువతకు ప్రత్యేక అన్న సమారాధన కార్యక్రమాన్ని కూడా బంగారురాజు ఏర్పాటు చేశారు. అదే విధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెదేపా జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున జాబ్ మేళాను పరిశీలించి ఉపాధి అవకాశాల వివరాలను ప్రముఖ సంస్థల నిర్వాహకులతో ఆరా తీశారు.

అనంతరం నాగార్జున్ తో కలిసి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ బంగార్రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించుకున్నారు. యువత భవిష్యత్తు బాగుండాలన్నదే పార్టీ ఆశయమని ఆయన పేర్కొన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న యువతీ యువకులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం సంతోషం కలిగించిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు , విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ , డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్ర శేఖర్,మాజీ జడ్పీటీసీ లు పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాద్, టిఎన్‌టియుసి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు విక్రమ్ జగన్నాథం, మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ,మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు ,పల్లె భాస్కరరావు గారు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు లెంక అప్పలనాయుడు, తదితర నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మరియు కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈ- నారీ కింద 126 మంది డ్వాక్రా మహిళలు ఎంపిక : ఏపీఎం శేషగిరిరావు




**రామభద్రపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** డ్వాక్రా మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఈ–నారీ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని వెలుగు ఏపీఎం శేషగిరిరావు తెలిపారు. మండల వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న వివోఏలకు సహాయం చేయడానికి ఈ– నారీ కింద 126 మంది, సీఆర్పీల కింద 52 మందిని నియమించామన్నారు. వీరు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, లైవ్లీహుడ్ కార్యక్రమాల్లో పర్యవేక్షిస్తారన్నారు. దీనివలన వివోఏలకు పని ఒత్తిడి తగ్గి డ్వాక్రా సం ఘాలు బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. అలాగే మన డబ్బులు– మన లెక్క అనే యాప్ ద్వారా కూడా చదువుకున్న సభ్యులు పొదుపు, అప్పు కూడా తమ మొబైల్స్ ద్వారా తెల ఎసుకోవచ్చు నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సాకేటి పూర్ణిమ కూడా పాల్గొన్నారు.

## రేషన్ సరుకులు సకాలంలో అందించాలి



**రామభద్రపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** రేషన్ డీలర్లు సరుకులు సకాలంలో అందించాలని తహసిల్దార్ అజరఫీజాన్ కోరారు. మంగళవారం ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు తూకంలో తేడాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేలల్లో సరుకులు అందించాలని తెలి పారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే రేషన్ డీలర్లకు కమిషన్లు పెండింగ్లో ఉంచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు చొక్కావు రామారావు ఆయన దృష్టికి తెచ్చారు. ఇప్పటికే తక్కువ కమిషన్ ఇస్తున్నారని, అది కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో డీలర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. తక్షణమే డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

**7వేల 439 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ:**

మండలంలో ఈ ఏడాది రైతుల నుంచి 7వేల 439 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని సీఎస్డీటీ సాయికృష్ణ తెలిపారు. అలాగే బొబ్బిలి మండలంలో 27వేల 523 మెట్రిక్ టన్నులు సేకరించామని, రైతులందరికి సకాలంలో డబ్బులు వారి ఖాతాల్లో వేశామని తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది అదనంగా రైతుల నుంచి ధాన్యం సేకరించామ న్నారు. అలాగే మిగిలిన ధాన్యం ఫిబ్రవరి 5వ తేదీవరకు మిల్లర్లు కొనుగోలు చేస్తారని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న రైసుమిల్లును తనిఖీ చేశారు. ఇంకా మిల్లర్ల వద్ద సీఎంఆర్ ఎంత ఉంది అనేది తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని డీలర్లు హాజరయ్యారు.

## రామభద్రపురం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్జేడీ

**రామభద్రపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్జేడీ బి. విజయభాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వాతావరణంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులంతా బయట తిరగడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు కూడా తిరగడంపై మందలించారు. ప్రైవేటు స్కూల్ అయితే ఇలాగే పిల్లలను విడిచిపెడతారా అని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఈనారీ సీఆర్పీలకు మహిళ సమీక్ష కార్యాలయంలో శిక్షణ : ఏపీఎం కోట్ల అన్నపూర్ణ





**మెంటాడ (మేజర్ న్యూస్) :** మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఈ నారీ సిఆర్‌పి" లకు మూడవ రోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సమావేశంలో సెర్ప్ ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలు మహిళా సభ్యులు మరింత చేరువ కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఈనారీ, సి.ఆర్.పిలను గుర్తించి శిక్షణా కార్యక్రమాన్ని చేపడుతుందని APD DRDA k. సావిత్రి అన్నారు. ఈ శిక్షణ మహిళా సభ్యులు తీసుకుంటున్న రుణాలు జీవనోపాదులు వినియోగం, మన డబ్బు మన లెక్కలు , ఆరోగ్యం పోషణ, వాడుతున్న రుణాలు రికవరీలు, పుస్తక నిర్వహణ అంశాలు మరింత సమన్వయంతో విఓఏలు గ్రామాల్లో నిర్వహించేందుకు దోహదపడాలని ఏపీఎం కె.అన్నపూర్ణ తెలిపారు. ఇందులో సిసిలు, ఆర్ తిరుపతి, అప్పలరాజు, డి.వెంకట్రావు, ఆర్ సత్యం మండలంలో అన్ని గ్రామాల విఓఎలు, హాజరయ్యారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**చీపురుపల్లి జనవరి 23 మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు చీపురుపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో టీడీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల నుండి యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. లోకేష్ బాబు కేవలం ఒక మంత్రి మాత్రమే కాదు, కోట్లాది మంది ఆంధ్రప్రదేశ్ యువత ఆశల ప్రతిరూపమని విద్యాశాఖలో విప్లవాత్మక సంస్కరణలు తెస్తూ, ఐటీ రంగంలో పెట్టుబడుల వరద పారిస్తున్న దార్శనికుడన్నారు. కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలిచిన ధీశాలి, తండ్రి చంద్రబాబు క్రమశిక్షణ, తాత ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకున్న లోకేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయన నాయకత్వంలో ఏపీ ప్రపంచానికే దిక్సూచి కావాలని కోరారు. రక్తదాన శిబిరంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, నాలుగు మండలాల ముఖ్య నేతలు రౌతు కాము నాయుడు, రామచంద్రుడు, పైల బలరాం,



సారేపాక సురేష్, కిరణ్, బీసీ సెల్ ప్రతినిధి దాసరి శివ ప్రసాద్, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, మహిళలు, అభిమానులు పాల్గొని లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌పై ర్యాలీ



**తెర్లాం జనవరి 23 (మేజర్ న్యూస్) :** బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేసుందామని బాడంగి ఐ.సి.డి.ఎస్.పి. ఓ.పి.వరహాలమ్మా అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కూనాయ వలస అంగన్వాడీ కేంద్రశీ -2 లో బాల్య వివాహాల నిర్మూలన పైన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వంద రోజులు జాతీయ ప్రచార కార్యక్రమం విజయ వంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి స్థానిక చర్చి దేవాలయాలకు వెళ్లి అవగాహన కల్పించారు .2025 నవంబరు 27న ప్రారంభం కానున్న ఈ కార్య క్రమం మార్చి 8తో ముగియనుంద నీ ఆమె తెలిపారు. బాల్య వివాహాల పైన విస్తృత ప్రచారం చేశారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి బాల్య వివాహాలపైన దృష్టి సారించాలని తల్లిదండ్రుల కు అర్థమయ్యేలా చెప్పాలి అని ఆమె పిలుపనిచ్చారు. ఈ కార్య క్రమంలో ఆమెతో పాటు అంగన్వాడీ సూపర్వైజర్ లు ఈశ్వరమ్మ అపర్ణ అంగన్వాడి కార్యకర్తలు వి.సింహాచలం మినీ అంగన్వాడీ కార్యకర్త ఆయాలు గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## శ్రద్ధగా చదవండి.. ఉద్యోగాల్లో స్థిరపడండి

**– భోగాపురం ఏపీ మోడల్ స్కూల్‌ను సందర్శించిన మాజీ ఆర్బిఐ గవర్నర్ డా.దువ్వూరి సుబ్బారావు**





**భోగాపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని.. మంచి ఉద్యోగాలలో స్థిరపడితే మీ తల్లిదండ్రులతో పాటు మీకు చదువు నేర్పిన గురువులు ఎంతో ఆనందిస్తారని మాజీ ఆర్బిఐ గవర్నర్ డా. దువ్వూరి సుబ్బారావు అన్నారు. బుధవారం భోగాపురం ఏపీ మోడల్ స్కూల్‌ను సందర్శించిన డా. దువ్వూరి సుబ్బారావు పాఠశాలలో విద్యా ప్రగతికి సంబంధించి అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచి ఎలాంటి ప్రిపరేషన్ చేస్తున్నారని, ప్రతి క్లాస్ లో టాపర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడి వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మాణిక్యం నాయుడు, గజపతినగరం ఎంఈఓ2 సాయిచక్రధర్, బొండపల్లి ఎంఈఓ2 అల్లు వెంకటరమణ, భోగాపురం ఎంఈఓ2 బి. చంద్రమౌళి, ప్రిన్సిపల్ పార్వతి, డైట్ లెక్చరర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజపులోవలో లోకేష్ జన్మదిన వేడుకలు

**నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో**





**భోగాపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాజపులోవ తెలుగుదేశం పార్టీ నాయకులు, నెల్లిమర్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 250 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ తో పాటు స్వీట్స్ పంచిపెట్టి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యకమంలో ఎంపీటీసీ కిలారి రాము, ఎస్ఎంసీ చైర్మన్ కిలారి రాములప్పడు, తెలుగు దేశం పార్టీ నాయకులు మద్దిల వెంకటరావు, మద్దిల వెంకట అప్పలరాజు, లొడగల వెంకటేష్, రౌతు అప్పలనాయుడు, తొమురోతు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి విశేష స్పందన



**బాడంగి,జనవరి 23,మేజర్ న్యూస్ :** మండలంలోని తెంటు వలస మరియు పెద్దపల్లి గ్రామాలలో గల మహిళలకు అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పెద్దపల్లి రామాలయం వద్ద బాడంగి సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి ఎస్.కే. గౌరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల దుష్పరిణామాలపై ఆమె అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతిజ్ఞ (ప్లెడ్జ్) చేయించారు. పిల్లల భవిష్యత్‌ను రక్షించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో బాల్య వివాహాలపై చైతన్యం కలిగించడం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆమె తెలిపారు.

## పశువైద్య శిబిరంలో 190 పశువులకు చికిత్సలు



**రామభద్రపురం, జనవరి 23 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముచ్చర్లవలస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో 190 పశువులకు చికిత్సలు చేసినట్టు పశువైద్యాధికారి అప్పలనాయుడు తెలిపారు. ఈ శిబిరంలో 46 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 67 పశువులకు సాధారణ చికిత్సలు, 55 లేగదూడలకు నట్టల నివారణా మందులు, 30 పశ ఎవులకు చూడి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అలాగే వంద గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, 500 కోళ్లకు నట్టల నివారణ మందులు, వంద గొర్రెలు, మేకలకు సీఫాక్స్ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో సర్పంచ్ కనిమెరక శంకరరావు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా...



**తెర్లాం జనవరి 23 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర విద్యా శాఖా మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దిన వేడుకలు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన చిత్ర పటాని ముందుపెట్టి కొవ్వొత్తి వెలిగించి కేక్ కటింగ్ నిర్వహించుకున్నారు. బొబ్బిలి ఏ.ఎం.సి. చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు టిడిపి మండల అధ్యక్షులు తె ర్లాం కోఆపరేటివ్ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వర రావు తదితరులు కేక్ కట్ చేసి పండగ వాతావరణ లా జన్మ దిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి అమరాపు సురేష్ స్థానిక ఎంపిటిసి గొందెల ఆనంద్ మండల నాయకులు మర్రాపు యుగంధర్ శంకర రావు కరణం రమేష్ శంకర రావు బంకపల్లి రామారావు పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి వేడుకుల్లో పాల్గొన్నారు.

## ఎమ్మార్సీలో ఘనంగా సరస్వతీ దేవికి పూజలు



**నెల్లిమర్ల, జనవరి 23, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద సరస్వతి దేవి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. ముందుగా సరస్వతి దేవికి పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ మనకు ముఖ్యమైన దేవతా మూర్తులలో సరస్వతి దేవి చదువుల తల్లిగా ఆరాధించబడుతుందని చెప్పారు. సరస్వతిదేవి ఆశీస్సులు ఉన్నవారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమని వెలుగులు నిండుతాయని నమ్మకం ఉందన్నారు. అందుకనే వసంతి పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎ.రామకృష్ణ, భారతి, ప్రశాంతి, గోవిందమ్మ పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జనవరి 23 (మేజర్ న్యూస్) :** పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి అధ్యక్షతన అన్ని సచివాలయాల ఇన్చార్జిలో మరియు నోడల్ ఆఫీసర్లతో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే మరియు పి ఫోర్ సర్వే మరియు అక్షర ఆంధ్ర కార్యక్రమాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సచివాలయాల ఇన్చార్జీలు అందరూ సచివాలయంలో అందించే పౌర సేవలపై తగిన మానిటరింగ్ నిర్వహించాలని సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను వేగవంతం చేయాలని, కార్యాలయపు సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వివిధ సేవలపై వచ్చిన ప్రజలను సరిగా రిసీవ్ చేసుకుని వారికి అందించవలసిన సేవలపై బాధ్యత ఎరిగి ప్రవర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది, అన్ని విభాగాలు అధిపతులు మరియు మున్సిపల్ మేనేజర్ పాల్గొన్నారు.

# బస్సు ఆపను మీకు నచ్చింది చేసుకోండి

### ఆర్టీసీ డ్రైవర్ పాసింజర్ల అడిగితే వితండ వాదం





**గుర్ల జనవరి 23 మేజర్ న్యూస్ :** బస్సు ఆపను మీకు నచ్చింది చేసుకోండి అని గుజ్జంగివలస సెంటర్లో విద్యార్థులు తల్లిదండ్రులతో ఆర్టీసీ డ్రైవర్ వితండవాదం చేశారు. బస్సు ఖాళీ ఉన్న విద్యార్థులు ఎక్కించకుండా వెళ్లిపోవడం దారుణమని విద్యార్థులు తల్లిదండ్రులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. రోజూ ఇదే ఇదే పరిస్థితి ఆ బస్సు ఆ డ్రైవర్ చూస్తే విద్యార్థులు తప్పనిసరిగా గుర్తుపట్టి ఈ బస్సు ఆగదు అని నిర్భయంగా చెబుతారు. మొన్న గురువారం ఇదే పరిస్థితి నెలకొంది. గుజ్జంగవలస సెంటర్లో విద్యార్థులు ఉన్న ఆ బస్సు ఆపకుండా వెళ్ళిపోడం పట్ల విద్యార్థిని తండ్రి విద్యార్థిలుతో చుక్క పేట ఊరు చివర వరకు వెంబడించి ఎందుకు ఆపకుండా వెళ్ళిపోతున్నారు అడిగితే నాకు నచ్చితే ఆపుతాను మీకు నచ్చింది చేసుకొండి అంటూ వాదన చేశారు. రూటు నెంబర్ 110 బస్ నెంబర్ 2266. విజయనగరం, రాజాం పాసింజర్ డ్రైవర్ రోజు చేస్తున్న నిర్వాకానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ బస్సు సమయానికి రావడం వలన పాఠశాలకు వెళ్లే సమయం, వచ్చే సమయంలో సరిపోతుంది లేదంటే లేట్ అవ్వడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ బస్సు డ్రైవర్ ప్రతిరోజు ఖాళీగా ఉన్న విద్యార్థుల కోసం ఆపడం లేదని విద్యార్థులు తమ సమస్యను తల్లిదండ్రుల వద్ద వెల్లబుచ్చుతున్నారు. 22 66 బస్సు ఎప్పుడు సరిగ్గా ఆపడం లేదు నాన్న అమ్మ అంటూ తల్లిదండ్రుల వద్ద తోటి విద్యార్థులుతో కూడా రోజూ నానుడి లా చెప్పుకోవడం విశేషం.



ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు కూడా ఇదే పరిస్థితి ఉండడం తో విద్యార్థులు రావడానికి లేట్ అవ్వడం వలన ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఉజ్జింగివలస సెంటర్లో దిగి పక్కన ఉన్న గ్రామాలకు వెళ్లాలంటే ఎంత సమయం పడుతుందో ఉన్నతాధికారులు ఆలోచించాలి. డ్రైవర్లు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. అంతేకాకుండా కెల్ల, గూడెం జంక్షన్ కూడా విద్యార్థిని విద్యార్థులు రోజు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బస్సు డ్రైవర్ నిర్వాకాన్ని తెలుసుకొని చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. తిరుమ రెడ్డి తేజ 9వ తరగతి విద్యార్థి సూర్య విలేఖరితో మాట్లాడుతూ (గరివిడి గోదావరి పాఠశాల) 22 66 బస్సు స్కూలు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు విద్యార్థులు చూసిన ఆపకుండా వెళ్ళిపోతుంది. బస్సు కాళీగాఉన్న ఆ డ్రైవర్ ఆపడంలేదని విద్యార్థులు అందరూ చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపాడు..

# ఎల్.కోటలోటీడీపీ మండల పార్టీ అధ్యక్షుల భూమి రికార్డులు తారుమారు

### – తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీడిపి నేతల ధర్నా.. – సంఘీభావంగా ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**లక్కవరపుకోట జనవరి 23 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలంలోని రంగారాయపురం గ్రామం వద్దనున్న సర్వే నంబరు 422/5, 422/6 లో గల సుమారు 1.37 ఎకరాల విస్తీర్ణం గల భూమికి సంభందించి 1బిలో డిసెంబెర్ వరకూ ఉన్న తన పేరు జనవరిలో లేదని, ఇదంతా ఎల్.కోట తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరుకు నిదర్శనమని మండిపడుతూ మాజీ జెడ్పీటిసి, టీడిపి మండలపార్టీ అద్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దేఎత్తున ధర్నాకు దిగారు.

ఈ సందర్భంగా కరెడ్ల ఈశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ 2007లో తాను చట్టబద్ధంగా కొనుగోలుచేసిన భూమికి సంభందించి పత్రాలున్నాయన్నారు. తాజాగా 1బి చెక్ చేసుకోగా తన పేరు లేకపోవడాన్ని గుర్తించి స్థానిక సిబ్బందికి తెలియజేయాలన్నా వారు స్పందించలేదంటూ వాపోయారు. దీంతో చేసేదిలేక రెవిన్యూ సిబ్బంది తీరుకు నిరసనగా ధర్నాకు దిగినట్లు చెప్పారు. 30ఏళ్లకు పైగా రాజకీయాల్లో ఉన్న తమకే రెవిన్యూ అధికారులు స్పందించకుంటే ఇక సామాన్య ప్రజల పరిస్తితి ఏంటని అయన ప్రశ్నించారు. సమస్యను తెలుసుకున్న స్తానిక ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ లు సభా ప్రాంగణానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. ఇంచార్జి తహసీల్దార్ టి.రమేష్ ను పూర్తీ వివరాలడిగి తెలుసుకున్నారు.

రెవిన్యూ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమస్యను ఫోన్ ద్వారా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. కలెక్టర్ తక్షణమే స్పందించి సమస్యపై ఆర్డిఓ, తహసీల్దార్ లతో మాట్లాడి చట్టపరంగా హక్కుదారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మద్యాహ్నం 2గంటల వరకూ కొనసాగిన ధర్నాను తాత్కాలికంగా విరమించారు. ఈ విషయమై ఇంచార్జ్ తహసీల్దార్ రమేష్ను వివరణ కోరగా ఈ సర్వే నంబర్లకు సంభందించి కోర్టు పరిధిలో వివాదం నడుస్తున్నందున గతేడాది డిసెంబర్ 15కు ముందు ఉన్నతాధికారుల చర్యల్లో భాగంగా 1బిలో యజమాని పేరు కనిపించకపోవచ్చు అని తాను డిసెంబర్ 16న చార్జ్ తీసుకున్నానని, రికార్డుల్లో మాత్రం ఏవిధమైన తారుమారు జరగలేదని కేవలం వివాదస్పదం అని నమోదు అయ్యింది అని చెప్పారు. ఇదిలా ఉండగా పార్టీ కార్యకర్తకు జరిగిన అన్యాయంపై ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే రెవిన్యూ సిబ్బంది తీరును భహిరంగంగా తప్పుబట్టడంపై జిల్లాలో చర్చనీయంసమైంది. ఈ నిరసన లో ఎమ్మెల్యే పాల్గొనడం ద్వారా కార్యకర్తల విషయంలో తప్పుజరిగితే సహించేదిలేదనే సంకేతాలిచ్చారంటూ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ధర్నా లో నియోజకవర్గం లోని టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పుట్టిన రోజు కార్యక్రమం





**బొబ్బిలి, జనవరి 23: మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు అయినటువంటి శ్రీ నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బొబ్బిలి అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. అలాగే అన్న క్యాంటీన్ లో ఉచితంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్సిఎం పాఠశాలలో డఫ్ అండ్ డమ్ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**పార్వతీపురం,జనవరి 23, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచనలతో పార్వతీపురంలో ఏపీ ఐటి శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్ర వారం అంగరంగ వైభవంగా జరిగాయి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మతపెద్దలు పాల్గొని లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని ప్రార్థనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అలాగే వృద్ధాశ్రమలో వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ లోకేష్ తెలుగుదేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఇటు పార్టీతోపాటు అటు రాష్ట్రం కూడా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి, రాష్ట్రకొప్పుల వెలమ డైరెక్టర్ గొట్టపు వెంకట నాయుడు, ఏఎంసీ చైర్మన్ గొట్టపు గౌరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్పర్సన్ జయబాబు, టిడిపి సీనియర్ నాయకులు బార్నాల సీతారాం, కోలా మధు,పట్టణ అధ్యక్షులు రవికుమార్, సెక్రెటరీ మజ్జి వెంకటేష్, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, బడే గౌర్నాయుడు, దివ్య, చిన్నం నాయుడు, కోలాసరిత, వెంకట్రావు, టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్‌కు రాకతో కార్యాలయాలకు "ముస్తాబు"

**– ఇంతవరకు కళా విహీనశీగా ఉన్న కార్యాలయాలకు పెయింట్లు – జిల్లా కలెక్టర్ రాకతో అధికారులు ఉరుకులు,పరుగులు**

**– ఇంతవరకు కార్యాలయాలు బాగుకు దృష్టి సారించకపోవడ విడ్డూరం**





**గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఇంతవరకు కళా విహినంగా ఉన్న మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంతో పాటు మండల తహసిల్దార్ కార్యాలయముకు పెయింటింగ్‌లు వేయించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రం చేయి స్తున్నారు.ఇంతవరకు కార్యాలయాలు పాడవుతున్న పట్టించుకోని అధికారులు పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఈనెల 28వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిం చనున్న ప్రత్యేక ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో పెయింటింగులు వేయ డంతో పాటు కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రం చేస్తున్నారు. అదేవిధంగా ఇంతవరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంతో పాటు మండల తహసీల్దార్ కార్యాల యంలో మౌలిక సదుపాయాలను పట్టించుకోని అధికారులు ప్రస్తుతం కార్యాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు నీటి సౌకర్యమును ఏర్పాటు చేయడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గా డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజు ల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, అదే విధముగా పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ ఇటు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులు, అటు తహసిల్దార్ కార్యాలయం అధికారులు పట్టించుకోలేదు. ఈనేపథ్యంలో ఈనెల 28వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహిం చనున్న ప్రత్యేక ప్రజా సమస్యల వేదిక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఆదరా బాదరాగా గడిచిన రెండు రోజుల నుంచి అధికారులు కార్యాలయాల ముస్తాబు పనిలో నిమగ్నమయ్యారు.ఇంతవరకు కార్యాలయాలకు పెయింటింగ్ లతోపాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించే విషయమును పట్టించుకోని మండల అధికారులు కలెక్టర్ రాకతో మండల కేంద్రంలోని మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంతో పాటు మండల తహసిల్దార్ కార్యాలయంకు పెయింటింగ్ వేయించడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పి స్తున్నారు.ఏది ఏమైనప్పటికీ ఇంత వరకు కార్యాలయాల బాగోగులు గురించి పట్టించుకోని మండల అధికారులు జిల్లా కలెక్టర్ రాకతో యుద్ధ ప్రాతిపదికన పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు పెయింటింగ్‌లను వేయిస్తున్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**– శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు – కేక్ కట్ చేసిన ఎంపీపీ రామా రావు,అక్కేన మధు,అంబటి రాంబాబులు**

**– పాల్గొన్న కోట సుమన్, ఎంపీటీసీ సింహాచలం,పకీరు నాయుడు...**





**గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను మండల పరిధిలోని తోటపల్లిలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమశీ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)తదితరుల ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీపీ ఉరిటి రామారావుతో పాటు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడ మీ డైరెక్టర్ అంబటి రాంబాబు, ఎంపీ టీసీ సభ్యులు కోట భరత్ కుమార్, మరడాన సింహాచలం నాయుడు, రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వ రరావు(మహేష్),తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, సంతోషపురం ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనివాసరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గుంట్రెడ్డి శంకరరావు, బోను చంద్రశేఖరరావు, ముప్పల సింహాచలంనాయుడు, జాగాన మురళి,కర్రి కోటేశ్వరరావు, అక్కేన రామకృష్ణ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకు న్నారు.అనంతరం జరిగిన సమావే శంలో ఎంపీపీ రామారావు మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధికి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో ఇటు పార్టీ అటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం

**– ఏపీవో పెన్షన్ జయశ్రీ**



**సీతానగరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ ముస్తాబు కార్యక్రమంను ఈ నారి మరియు సి ఆర్ పి లు విజయవం తం చేయాలని ఏపీవో పెన్షన్ జయశ్రీ అన్నారు.మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై మహిళా సంఘాల సభ్యు లు మరియు ఈ నారి . సి ఆర్ పి ల కు అవగాహన కల్పించేందుకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం మండల వెలుగు ఏపిఎం భారతి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీవో మాట్లాడారు.

రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)ఆధ్వ ర్యంలో వెలుగు ద్వారా మండలంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను డ్వాక్రా మహిళా సంఘాలకు మరింత చేరువ చేసేందుకు ప్రస్తుతం నిర్వహి స్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంత గానో దోహదపడతాయని .వెలుగు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సాధికారత, సామాజిక అభి వృద్ధి, ఉపాధి కల్పన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేయడం .ఇందులో భాగంగా డ్వాక్రా మహి ళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు, ఉన్నతి, స్త్రీ నిధి రుణాల ను పెద్ద మొత్తంలో అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో ఏ పీ ఓ ఎఫ్ పి ఓ సత్యనారాయణ తోపాటు వెలుగు సి సి లు . మండల ఐక్య సంఘాల ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండలో ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు





**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఇంచార్జ్ పడాల. భూదేవి ఆధ్వర్యం లో మన యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ కోట దుర్గమ్మ తల్లి గుడిలో పూజ కార్యక్రమం నిర్వహించి నారా లోకేష్ బాబు ఆయురారోగ్యలతో ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి పదం లో నడిపించుటకు దుర్గమ్మ తల్లి ఆశీర్వాదించాలని కోరారు. మన యువనేత మనందరికీ ఆదర్శమని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నారని అన్నారు.సీనియర్ నాయకులు పల్లా కొండబాబు పాల్గొని పార్టీని బలోపేతం చేయాలనీ, మనయువ నేత లోకేష్ బాబు మార్గం లో నడవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామి నాయుడు, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వారాడ. సుమంత్ నాయుడు,గంట సంతోష్,మజ్జి జయ శంకర్, గుమ్మిడి సింహాద్రి, వీరఘట్టం టీడీపీ మండల అధ్యక్షులు సాసుబిల్లి వెంకటరమణ(బుజ్జి) అడపా బాబ్జి నాయుడు, కర్నెన. అప్పలనాయుడు, ూవీజ వైస్ చైర్మన్ ముంజెటి త్రినాథరావు,ూవీజ డైరెక్టర్ లు కే. సుభాషిణి, ఎం.మోహనరావు, సవర.మంగయ్య, మండల గజలక్ష్మి,, సారిపల్లి సంతోష్, లక్ష్మణరావు, వశీజరాపు. ఈశ్వరరావు,సవర. కూర్మారావు,బేవర. శ్రీను, శ్రీహరినాయుడు, సిమయ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## గారమ్మ తల్లి ఆలయానికి విరాళం అందజేసిన జనసేన నాయకులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గారమ్మ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గారమ్మ తల్లి దేవాలయానికి పాలకొండ పట్టణానికి చెందిన జనసేన నాయకులు కొండదాడి రాజేష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రాంబాబుకు శాసపు రాంబాబుకు 20,000 రూపాయలు విరాళం అందజేశారు, శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొండ తహసీల్దార్ చల్లా రాధాకృష్ణమూర్తి, ఎఎంసి డైరెక్టర్ డొంక శివప్రసాద్, 19వ వార్డ జనసేన నాయకులు యజ్జల అప్పన్న, కోట్ల రాజు, విఆర్ఒ బంకి రాజా, మదన్ కుమార్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**బొబ్బిలి జనవరి 23 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. అలాగే ఆసుపత్రి కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు.

## లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రామారావు

**ప్రభుత్వ విప్ జగదీశ్వరి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు**

**లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి**

**పాల్గొన్న అక్కేన మధు, అంబటి రాంబాబు,మహేష్..**



**గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ గళం రథ సారథి మరియు రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను కురు పాం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవా రం కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కురుపాశీ నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యు లు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిం చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకల్లో మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమశీ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో మండలము నుంచి మరడాన సింహా చలంనాయుడు, రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, సంతోషపురం ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీను వాసరావు,కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గుంట్రెడ్డి శంకర్రావు,మాజీ ఎంపిటిసి సభ్యులు మూడడ్ల అప్పారావు, బోను చంద్రశేఖరరావు,అక్కేన రామకృష్ణ పాల్గొన్నారు.

## సూర్యాపీఠంలో రథసప్తమికి ఏర్పాట్లు

**పార్వతీపురం, జనవరి 23, మేజర్ న్యూస్ :** పార్వతీపురం సూర్యా పీఠంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అర్చకులువేమకోటి నరహరి శాస్త్రి తెలియజేసారు. రథసప్తమి వేడుకులకు కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘహేలా శ్రీ సూర్యవైభవముల ఉత్సవ నిర్వహణ కమిటి అధ్యక్షులు పొట్నూరు వెంకట నాయుడు నిర్వహించారు. కార్యదర్శి బెలగం జయప్రకాష్ నారాయణ, నంగిరెడ్డి మధుసూదన రావు,దేవకోటి వెంకటనాయుడు, పల్లి సీతారాం, మజ్జి జయరాం ఏర్పాటులను పరిశీలించారు. క్యూ లైన్ , ప్రసాద వితరణ, మంచి నీటి సరఫరా, యోగాభ్యాసకులకు అవసరమైన ఏర్పాటులను సమీక్షించారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకార సమన్వయంతో పోలీసు, ప్రజారోగ్య, పురపాలక, పంచాయతీ నిర్వహిస్తున్నామనీ, భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చేస్తున్నామని, శ్రీ సూర్య పీఠ ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని జయ ప్రకాష్ నారాయణ తెలిపారు.

# ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించాలి

### - స్వచ్ఛతకు మారుపేరుగా భామినిని తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పాలకొండ, భామిని, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ సిబ్బంది తమ పరిధిలోని ప్రజా సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశించారు. శుక్రవారం భామిని మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలిసి కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, గ్రామ ప్రత్యేక అధికారులు తమ గ్రామాల్లోనే పీజీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

ఏ శాఖకు సంబంధించిన సమస్యనైనా స్వీకరించి, వాటిని పరిష్కరించే బాధ్యతను గ్రామ ఇన్‌చార్జ్‌లు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. దీని కోసం ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రతి గ్రామానికి కేటాయించిన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సకాలంలో సిద్ధం చేయాలని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు దరిచేర్చాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే అన్ని పథకాలపై అవగాహన పెంచుకోవాలని, లబ్ధిదారులకు అవి చేరేలా కృషి చేయాలని అన్నారు.

మీ గ్రామంలో వారానికి రెండు రోజులు కార్పొరేట్ గ్రీవెన్స్ కండక్ట్ చేయాలని, దోమల నివారణ కొరకు 'ఫ్రైడే డ్రైడే' బాగా చేయాలని అన్నారు. స్వచ్ఛతకు మారుపేరుగా భామిని కావాలని, ఆ దిశగా అధికారులు, ప్రజలు భాగస్వామ్యమై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, మండల అధికారులు, ప్రత్యేక అధికారి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట రాయుని కోనేరుకి మహర్దశ





**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ వెంకట కోనేరును పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేసినప్పటికి ఫలితం కనపడలేదు. దీంతో పాలకొండ సబ్ కలెక్టర్ మరియు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్ దీన్ని అభివృద్ధి చెయ్యాలని కంకణం కట్టుకున్నారు. ఫలితంగా నేటి నుంచి దాతల సహాయంతో ఈ"కోనేరు" సుందరీ కరణ పనులు జరుగుతున్నాయి. ఇందు కోసం రెండు జేసీబీలు కూడా వచ్చాయి. చెరువు గట్టు చదును ప్రారంభం అయ్యింది. ఈ చెరువు చుట్టూ ముందుగా పెద్ద పెద్ద వెదురు బొంగులు రెండు అడుగలు కి ఒకటి చొప్పున పాతిపెట్టి,..ఆ మధ్యలో వెదురు "ఫ్రేమ్"లు పెట్టి అందమైన రక్షణ వలయం ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ఈ పనిని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలకు అప్పగించారు. ప్రస్తుతం రెండు అడుగులకు ఒక గొయ్యి తీయించే బాధ్యని మున్సిపల్ జెఏకి అప్పగించారు. ఆయన ఈ కోనేరు చుట్టూ ఉన్న వివిధ వర్గాల ప్రతినిదులను కలుస్తున్నారు. ఫెన్సింగ్ అనంతరం రకరకాల మొక్కలు నాటించి, వాటిని పెంచే బాధ్యతని కూడా "స్వచ్ఛంద సేవకులకు" అప్పగిస్తున్నారు. అయితే నాటిన మొక్కలకు ప్రతి నిత్యం నీరు పోసే బాధ్యతని మున్సిపాలిటీకి అప్పగించనున్నారు. ఇకనైనా మన చిరకాల స్వపం నెరవేరాలని కోరుకుందాం. ఈ చెరువులోని ఈశాన్య భాగంలోపేరకు పోయిన "పూడిక" తీయించితే మరింత నీరు నిల్వ ఉండగలదని పలువురు భావిస్తున్నారు.అలాగే చెరువు లో పెరిగిపోతున్న "తామరాకులు" కూడా తీయించి స్వచ్ఛ మైన చెరువు గా మార్చి "బోటు షికారు "కి కూడా సహకరించగలరని అటు ప్రజా ప్రతినిధులని ఇటు ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు.

## జీవరాశికి ప్రాణ శక్తిని ఉత్తేజాన్ని ప్రసాదించే అధిదేవత సూర్యుడు





**గరుగుబిల్లి, జనవరి 23, మేజర్ న్యూస్ :** మాఘమాసంలోని శుక్ల పక్ష ము సప్తమి తిథి "రథసప్తమి"గా ప్రసి ద్ధం.సూర్యరథం దక్షిణాయన ముగించి పూర్వోత్తర దిశగా పయనం సాగి స్తుందని భక్తులు విశ్వసిస్తారు.మాగ సప్తమి మొదలు వచ్చేఆరుమాసాలు ఉత్తరాయన పుణ్యకాలం.. రథసప్త మి(సూర్యజయంతి) రోజు తెల్లవారు జామున జిల్లేడు ఆకులు తలపై మరియు భుజాలపై ఉంచుకుని స్నానం చేయాలి. ఇలా చేయడం వలన శరీరంలో ఉండే కఫం,వాతము తగ్గుతాయని మరియు కీళ్ల నొప్పులు, తలనొప్పులు తగ్గుతాయని ఆయుర్వేదం శాస్త్రంలో నిరూపించబడినది. రథసప్తమి నాడు సూర్యుని కిరణములు ఎదురుగా ఆవు పిడకలతో ఏర్పాటుచేసిన పొయ్యిపై ఆవుపాలను ఉడికించి బెల్లము కలిపి ఆ పరమాన్నమును సూర్య భగవానుడికి నైవేద్యంగా పెట్టి చిక్కుడు ఆకులలో వేసి తీసుకుంటే జఠరాగ్ని(జీర్ణశక్తి) పెరుగుతుందని వైద్యశాస్త్రం చెబుతోంది.సూర్య రథానికి కూర్చున్న ఏడు గుర్రాలు ఏడు వారాలకు, 12 చక్రాలు 12 రాశులకు సంకేతాలు సూర్యుడి పేరుతో ప్రారంభమయ్యేది భానువారం శనివారంతో వారాంత మవుతుందని శ్రీవేముకోటి జ్యోతిషాలయం జ్యోతి ష్య ప్రవీణ,వాస్తు ఆచార్య సంఖ్యా శాస్త్ర విశారద సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేమకోటి సుబ్బలక్ష్మీనర సింహశర్మ వివరించారు. రథసప్తమి నుంచి వాతావరణంలో మార్పు కనిపిస్తుం దని,అదే విధముగా ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతుందని తెలిపారు.పిడకల పైన పాలు పొంగిం చడానికి శిరుల పొంగుకు సంకేతముగా భావిస్తారు.గాయత్రీ జపము, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, సూర్య సహస్రం వంటి స్తోత్ర పాఠాలు వల్లిస్తూ పూజలు చేయడం జరుగు తుందన్నారు.సూర్య భగ వానుడికి దేశ విదేశాల్లో ఘనంగా పూజలు నిర్వహిస్తారని చెప్పారు. రథసప్తమి రోజున శ్రీకాకుళంలోని అరసవల్లి దేవాలయం, కర్ణాటకలోని మైసూరు ఆలయాల వద్ద సూర్య మండల సూర్యదేవర ఊరేగింపులు ఉత్సా హంగా నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.అదే విధంగా ఆయా ప్రాంతాల వారు దగ్గరలో ఉన్న సూర్య దేవాలయాలు లేదా పార్వతీపురం లో ఉన్న సూర్య పీఠం, గరివిడిలోని సూర్యసధనంలో పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు.జీవరాశికి ప్రాణ శక్తిని, ఉత్తేజాన్ని ప్రసాదించే అధిదేవత సూర్యుడు, సూర్యుడు జ్ఞానమండలం అని, సూర్య మండలాష్టకం చెబుతుందని, జయాయజయ భద్రాయ అంటుంది, ఆదిత్య హృదయం శరీర యాత్రలో జీవులు చేసే కర్మలన్నింటికీ సాక్షి భూతుడు సూర్యుడు,బాహ్య ప్రపం చాన్ని వెలిగించడంతోపాటు అంత రంగంలో అవత రించిన అజ్ఞాన అంధకారాన్ని తొలగించే జ్ఞాన దీపం రవిబింబం, ప్రత్యక్ష దైవముగా సూర్యుడిని ఆరాధిస్తే పరబ్రహ్మ సాక్షాత్కారం కలుగుతుందని సాధకుల ప్రధాన నమ్మకం అందుకే సూర్యుడు సూర్యనారాయణ స్వామిగా రథసప్తమి నాడు పూజలందుకోవడం జరుగుతుందని వేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ వాస్తు ఆచార్య సంఖ్యాశాస్త్ర విశారద సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామ ద్రావిడ సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ వెల్లడించారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు

– పశు వైద్య శిబిరంలో లేగ దూడవ ప్రదర్శన – ప్రదర్శనలో గెలుపొందిన లేగ దూడల యజమానులకు బహుమతులు





**మక్కువ, జనవరి 23 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం పాడి అభివృద్ధికి ఏర్పాటు చేస్తున్న పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పాడి సంపదను మరింత అభివృద్ధి చేయాలని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ , మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలంలో చెముడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, మక్కువ మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు లు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాడి రైతుల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను రైతులు సద్విని చేసుకొని పాడి సంపద మరింత పెంపొందించుకోవాలని వారు పిలుపునిచ్చారు. పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చెముడు గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరం వైద్య శిబిరంలో లేగ దూడలు ప్రదర్శన చేశారు. ప్రదర్శనలో 50 లేగ దూడలను రైతులు ప్రదర్శించారు. ప్రదర్శనలో పాల్గొన్న లేక తోటలకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. పశు వైద్య శిబిరంలో గర్భకోస చికిత్స నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా 75 జనరల్ కేసులు, సూలు నిలబడిన, ఎదకురాని 68 పాడి పశువులకు వైద్యం సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెముడు సర్పంచ్ ప్రతినిధి బొంగు భీమలింగేశ్వరరావు, ఎంపీటీసీ చింతల గోపాలకృష్ణ, గ్రామ టిడిపి నాయకులు భూషణరావు, సాలూరు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ గంగాధర్, పశువైద్యాధికారి కె.పొలందొర, ప్రభాకర్, ప్రియాంక తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ హేబటీషన్‌కు దత్తత అధికారిని నియమించండి

– ప్రతీ కుటుంబ అవసరాలు గుర్తించండి – గిరిజనుల జీవనోపాధి మెరుగు పడాలి

– పరిష్కారానికి మండల స్థాయి చర్యలు చేపట్టండి – మండల స్థాయి దాటితే జిల్లా కలెక్టర్ దృష్టికి తెండి – జిల్లా కలెక్టరు ఎన్ ప్రభాకర్ రెడ్డి



**సీతంపేట జనవరి 23 మేజర్ న్యూస్ :** సీసీ రోడ్స్, వరద గోడలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు చేస్తే అభివృద్ధి జరగదని, ప్రతీ కుటుంబం అవసరాలు గుర్తించి, వారి జీవనోపాధికి కావలసిన చర్యలు చేపడితే, ప్రతీ గ్రామం బాగుపడుతుందని, తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం సీతంపేట ఐటీడీఏ సమావేశమందిరంలో ప్రజా సమస్యల ప్రజావేదిక నిర్వహించారు. 91 మంది గిరిజనులు వివిధ సమస్యలపై జిల్లాకలెక్టర్‌కు వినతించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ ప్రతీ గిరిజన గ్రామాన్ని ప్రతీ అధికారి దత్తత తీసుకోవాలన్నారు.ప్రతీ కుటుంబా న్నీ క్షుణ్ణంగా పరిశీలించి తొలుత వారి అవసరాలు గుర్తించాలన్నారు. ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు ప్రతీకుటుంబానికిఅందుతున్నాయిలేదా పరిశీలించి అందకపోతే సంబంధిత శాఖద్వార ఇప్పించే ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతీ పథకంపై వారికి అవగాన ఉండదని మీరే గ్రామానికి ఆత్మ బంధువులని, సమస్యలు పరిష్కరిస్తే అగ్రామం మిమ్మల్ని గుర్తుపెట్టుకొనేలా పనిచేయాలని దత్తత అధికారులకు కలెక్టర్ అంటూ శ్రీమంతుడు సినిమాను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మదర్ చైల్డ్ కార్డులు నుండి ప్రతీ పథకం పైన ఆరా తీయాలన్నారు. మీరు అగ్రామానికి మార్గదర్శులుగా నిలవాలన్నారు. ప్రతీ శుక్రవారం ప్రతీ గ్రామం క్లీన్ ఎండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టాలని, శనివారం ముస్తాబు కార్యక్రమం, డాన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామస్థులను భాగస్వాములుగా చేయాలన్నారు. ఎవరైనా ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటే చర్యలు తప్పవని కలెక్టరు సుతిమెత్త గా మందలించారు. కొత్తూరులో పెట్రోలు బంక్ ఏర్పాటుకు గిరిజనలు నుండి దరఖాస్తులు స్వీకరించాలని జాయింటు కలెక్టరు యశ్వంత్ కుమార్ రెడ్డి జిసిసి మేనేజర్ డి.కృష్ణకు ఆదేశించారు. సోమగండిలో ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ తీర్మానం తీసుకోవాలని ఎంపిడిఓ బిబి మిశ్రాకు ఆదేశించారు. తహసీల్దార్ శ్రీకన్య,ఎంపిడిఓ మిశ్రా, డిప్యూటి తహసీల్దార్ శ్రీవిద్యకు దత్తత అధికారులు కు గ్రామాలు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలస్థాయి, డివిజనల్ స్థాయి అధికారులతో డ్యాన్స్ చేయించి వారిలో జోష్ పెంచారు. ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ డ్యాన్స్ చేయగా అధికారులు డ్యాన్స్ లు వేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఓ వెంకటి గణేష్, ఏపీఓ చినబాబు, డిడి అన్నదొర, ఏ పిడి రమణ, డీఈఈలు నాగభూషణ్, రాధారాణి, ఏ ఈ లు కిరణ్ కుమార్, వెంకటేష్, నీలిమ, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ విజయ పార్వతి,తహసీల్దార్ శ్రీకన్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీ విద్య, సిడిపిఓ సోమాలమ్మ, ఏ ఓ సునీల్, ఐటీడీఏ ఉపవిద్యా శాఖాధికారి నారాయుడు, ఏఎంఓ చిరంజీవులు, జీసీడీ ఓ.రాములమ్మ, ఏపి ఎం కమల కుమారి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ వైద్య సేవలే లక్ష్యంగా శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేయాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**పార్వతీపురం,జనవరి23: మేజర్ న్యూస్ :** మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. వ్యాదినిరోధక టీకాల సమర్థత మరియు అసంక్రమిత వ్యాదుల స్క్రీనింగ్ పై ఓరియెంటేషన్ శిక్షణను వైద్యాధికారులు, స్టాఫ్ నర్స్ లకు ఆరోగ్య కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో డిఎమ్.హెచ్ఓ మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకా నిర్వహణ మార్గదర్శకాలను పాటిస్తూ, గడువులోగా టీకాలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. ప్రతీ టీకా ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హెల్త్ ఇండికేటర్స్ పై సమీక్ష జరిపారు. డిఐఓ డా వై. విజయ్ మోహన్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ కు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ప్రధాన కారణమని, ఈ వ్యాధికి త్వరలో వ్యాధినిరోధక టీకా అందుబాటులో రానున్నదని తెలియజేశారు. ఎన్.సి.డి అధికారి డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారితో పాటుగా స్టాఫ్ నర్స్ లు మహిళల్లో గర్భాశయ ముఖద్వార పరీక్షలు నిర్వహించాలని, లక్షణాలున్న వారిని వైద్య సిబ్బంది ద్వారా ఆంకాలజీ విభాగానికి చేర్చాలన్నారు. సర్వైకల్ క్యాన్సర్ పై స్త్రీ వైద్య నిపుణులు డా. సాగరిక పవర్ ప్రజంటేషన్ ద్వారా ఓరియెంటేషన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. వై. విజయ్ మోహన్, జిల్లా ఎన్.సి.డి అధికారి డా టి. జగన్ మోహనరావు, డిపిఎంఓ డా. రఘు కుమార్,ప్రోగ్రాం అధికారి డా. సూర్య కౌశిక్, డిఎంఓ మణి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలను ఉమ్మడిగా చర్యలు తీసుకుంటాం

– బొబ్బిలి డిఎస్పీ, మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, జనవరి 23: మేజర్ న్యూస్ :** పట్టణం లో ఎప్పటినుంచో ఉన్న ట్రాఫిక్ సమస్యలను చేపట్టేందుకు ఉమ్మడిగా చర్యలు తీసుకుంటామని బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి డిఎస్పీభవ్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మి పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి బొబ్బిలి పోలీస్ స్టేషన్ నందు మీటింగ్ నిర్వహించారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదాలు నియంత్రణ బొబ్బిలిలో గల ట్రాఫిక్ సమస్య గురించి రోడ్డుపై వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ ను అంతరాయం కలిగిస్తున్న విషయాల గురించి, పశువులు రోడ్డు మీద వదిలివేయడం విషయాలు చర్చించారు. ప్రజలు మరియు వాహనదారులు పోలీసులు మరియు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రజలు పార్కింగ్ విషయంలో సరి మరియు బేసి విధానం ప్రకారము రోజుకు ఒకవైపు మాత్రమే పార్కింగ్ చేయాలని నిర్ణయించారు. రెండవ వైపు పార్కింగ్ చేయవద్దని ఈ విధానం అందరూ పాటించడం వల్ల ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించవచ్చునని చెప్పారు. అలాగే పశువులు రోడ్లపై వదిలేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్లు ఆక్రమించి వాహన దారులకు ఇబ్బందులు కలుగజేస్తున్న ఇబ్బందులు వ్యాపారులు ట్రాఫిక్ రెగ్యులేషన్ కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు రమేష్, జ్ఞాన ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సమస్య గురించి ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నారు. ఈ ట్రాఫిక్ రెగ్యులేషన్ మరియు ప్రమాదాల నియంత్రణ కొరకు ప్రజలు, వాహనదారులు ,వ్యాపారస్తులు అందరూ సహకరించాలని అందరు సహకారంతోనే మాత్రమే మార్పు సాధ్యమవుతుందని సూచించారు. నియమాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నెల్లిమర్ల నగర పంచాయతీ మేనేజరుగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**నెల్లిమర్ల, జనవరి 23, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగర పంచాయతీ మేనేజరు గా ఉప్పాల శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేట మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ పనిచేసిన ఆయన మేనేజరుగా ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుకి కమిషనర్ జనార్ధనరావు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## పూతికవలస విద్యాప్రమాణాలు భేష్ : ఉపవిద్యా శాఖాధికారి పి.నాయుడు



**సీతంపేట జనవరి 23మేజర్ న్యూస్ :** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పూతికవలసను శుక్రవారం ఉప విద్యా శాఖ అధికారి పాలక నారాయుడు మరియు పాఠశాల దత్తత అధికారి చల్ల చిరంజీవులు సందర్శించారు. పాఠశాల పరిసరాలు,వంటశాల టాయిలెట్స్ పరిశీలించడమైనది. పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం మరియు గ్యారెంటెడ్ ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసీ మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు సక్రమంగా నిర్వహించబడుతోంది. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించబడుతున్న 100 రోజుల కార్యక్రమం లో భాగంగా ప్రతిరోజు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్లు గుర్తించడమైనది. పాఠశాలలో పై కార్యక్రమాలన్నీ చక్కగా నిర్వహిస్తున్నందుకు ఉప విద్యాశాఖ అధికారి వారు ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను ప్రశంసించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కొన్ని సూచనలు సలహాలు ఉప విద్యాశాఖ అధికారి నారాయుడు ఇచ్చారు. పై కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విశారద డెప్యూటీ వార్డెన్ ఎస్.లక్ష్మి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిక్కోలు గడ్డపై.. క్రీడా పండగ!

- ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు
- క్రీడాజ్యోతి వెలిగించిన కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- ముఖ్యమంత్రి చొరవతోనే రథసప్తమి రాష్ట్ర ఉత్సవాలు

: ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్‌న్యూస్:** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన బోర్డు కార్పొరేషన్ చైర్మన్ పి. శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రథసప్తమి రాష్ట్ర ఉత్సవాల సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ గ్రామీణ క్రీడా పోటీలను ఆయన క్రీడాజ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొండు శంకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రథసప్తమి వేడుకలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి, ముఖ్యంగా నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు 13 జిల్లాల జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల నిర్వహణలో ఎమ్మెల్యే గొండు శంకర్ చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. జిల్లా గౌరవం పెంచేలా ఉత్సవాలు: ఎమ్మెల్యే గొండు శంకర్ ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పండుగగా సిక్కోలు రథసప్తమిని నిర్వహించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారం ఎంతో గొప్పదని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ ద్వారా జిల్లా గౌరవం పెరగడంతో పాటు విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని వివరించారు. ఈ ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంతగానో కృషి చేశారని జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్రబాబు, పీఏసీఎస్ చైర్మన్ కొండ వెంకట రామమూర్తి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పైడిశెట్టి జయంతి, అందవరపు సంతోష్, క్రీడా సంఘాల ప్రతినిధులు కె.వి. ప్రభావతి, శ్రీనివాసరావు, ఎలమంచిలి శ్రీకాంత్, సుందర్ రావు, అర్జునరావు, ముసలినాయుడు మాస్టర్, క్రీడాకారులు, శిక్షకులు పాల్గొన్నారు.

## సిక్కోలులో యోగ సూర్యోదయం..

- పదివేల మందితో 'మెగా' నమస్కారాలు



**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్‌న్యూస్:** సిక్కోలు రథసప్తమి ఉత్సవాల వేళ 80 అడుగుల రోడ్డు యోగ వేదికగా మారింది. శుక్రవారం ఉదయం భానుడి లేత కిరణాల సాక్షిగా నిర్వహించిన 'మెగా సూర్య నమస్కారాలు' కార్యక్రమం కనువిందు చేసింది. దాదాపు పదివేల మంది విద్యార్థులు, యోగ సాధకులు ఏకకాలంలో సూర్య నమస్కారాలు చేస్తూ నగరాన్ని ఆధ్యాత్మిక, ఆరోగ్య చైతన్యంతో నింపేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ స్వయంగా స్టేజ్ పై యోగ ముద్రలను ప్రదర్శిస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. యోగ గురువుల పర్యవేక్షణలో వేల సంఖ్యలో తరలివచ్చిన జనసందోహం క్రమశిక్షణతో సూర్య నమస్కారాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, జిల్లా ఆయుష్ అధికారి జగదీష్, అరసవల్లి ఈఓ ప్రసాదరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, మాజీ మున్సిపల్ చైర్?పర్సన్ పైడిశెట్టి జయంతి, మంత్రి వెంకటస్వామి, డిపిఓ భారతి సౌజన్య ఆసనాలు వేశారు. షిరిడీ సాయి యోగ కేంద్రం (రసజ్ఞ), ఆసీస్, దినేష్ బృందం యోగ గీతాలతో కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. రామారావు, చిన్నబాబు (పతంజలి), ఆర్ట్ ఆఫ్ లివింగ్ నుండి కల్పన, ఆదినారాయణ, తంగి స్వాతి, గాయత్రి, అర్చన, పొందూరుకి మురళీకృష్ణ, పి. వాసంతి, శ్రీనివాస శర్మ, ఓం శాంతి జయలక్ష్మి తదితర యోగ శిక్షకులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వివిధ విద్యాసంస్థలు, యోగ శిక్షణ కేంద్రాల ప్రతినిధులు, పతంజలి యోగ సెంటర్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేశా... ఎప్పటికీ పని చేస్తా

- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీలో తాను ఇన్చార్జ్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ బలోపేతం కోసమే పని చేశానని, ఇప్పటికీ, ఎప్పటికీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. తాను పార్టీ కోసం కష్టపడుతున్న తీరును గుర్తించి తనకు పార్టీ అధిష్టానం రాష్ట్రంలోనే కీలకమైన నర్సీపట్నం నియోజకవర్గానికి జనసేన పార్టీ ఇన్ చార్జ్ గా నియమించిందన్నారు. అప్పటి నుంచి కూడా పార్టీ అభ్యున్నతి కోసం, ప్రజల సమస్యలపై ఎంతో కష్టపడ్డానని, ప్రజల కోసం అనేక పోరాటాలు చేశానని గుర్తు చేశారు. గత వైసీపీ హయాంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి మాట్లాడినందుకు తనపై ఎన్నో కేసులు పెట్టారని, వాటన్నింటిని ఎదుర్కొన్నానన్నారు. పార్టీని ముందుకు తీసుకువెళ్లడం కోసం నియోజకవర్గంలో ప్రతీ పంచాయతీలో సమావేశాలు పెట్టి పార్టీ ఆశయాలు, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను వివరించి ఎంతో మందిని పార్టీలో చేరేలా కృషి చేశానని, దీని ఫలితంగా గతంలో ఎంతో మంది జనసేనలోకి స్వచ్ఛందంగా వచ్చారన్నారు. నియోజకవర్గంలో 700 ఉన్న క్రియాశీల సభ్యత్వాన్ని 5000 వరకు తీసుకువెళ్లానన్నారు. జనం కోసం జనసేన కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## అరసవల్లిలో చాతుర్వార సూర్యనమస్కారాలు



**శ్రీకాకుళం, జనవరి 23 మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలోని అనివెట్టి మండపంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా 12 మంది ఋత్విక్కులచే చాతుర్వార సూర్యనమస్కారాలు నిర్వహించారు. అరుణ ప్రయుక్త, తృణ మహజంరా మంత్రోచ్చారణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా ఈ క్రతువును పూర్తి చేశారు. లోక కల్యాణార్థం సాగిన ఈ పూజలో భక్తులు పాల్గొన్నారు. శనివారం ఆలయంలో మహాసౌర హోమం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

## రథసప్తమికి ప్రత్యేక బస్సులు

- సాధారణ ఛార్జీలతోనే ప్రయాణం

**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి క్షేత్రంలో ఈ నెల 25న జరగనున్న రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి (డీపీటీఓ) సి.హెచ్. అప్పలనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రధాన కేంద్రాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా అదనపు సర్వీసులను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ రూట్లలో సర్వీసులు ఇవే.. విశాఖపట్నం, విజయనగరం, రాజాం, పాలకొండ, బత్తిలి, శ్రీముఖలింగం, పాతపట్నం, టెక్కలి, పలాస తదితర ప్రాంతాల నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ బస్సుల్లో ఎటువంటి అదనపు బాదుడు లేకుండా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నట్లు డీపీటీఓ స్పష్టం చేశారు. నగరంలో నిరంతరాయంగా.. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అరసవిల్లికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాంప్లెక్స్ నుంచి డే అండ్ నైట్ జంక్షన్, ఏడు రోడ్ల కూడలి, జిల్లా పరిషత్ మీదుగా పసగడ సూర్యనారాయణ మిల్లు వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. వేడుకల అనంతరం తిరుగు ప్రయాణం అయ్యే భక్తులు కూడా పసగాడ మిల్లు వద్ద సిద్ధంగా ఉండే బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు.

## విజ్ఞాన భారతి లో సామూహిక అక్షరాభ్యాసం



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాలలో శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 మంది చిన్నారులు అక్షరాభ్యాసంలో పాల్గొని విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు డిల్లేశ్వర రావు మాట్లాడుతూ, అక్షరాభ్యాసం చేసిన శిశువాటిక పిల్లలకు యాక్టివిటీ బేస్డ్ విద్యా విధానంతో పాటు శిశువాటికకు సంబంధించిన 12 వ్యవస్థల ద్వారా సమగ్ర విద్యను అందిస్తున్న పాఠశాలగా విజ్ఞాన భారతి నిలుస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన పొట్నూరు రమేష్ మాట్లాడుతూ, ఈ పాఠశాల విద్యతో పాటు జ్ఞానాన్ని అందించే నిజమైన జ్ఞాన భాండాగారమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నానాజీ గాడ్దే, ప్రబంధకారిణి కమిటీ సభ్యులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూలీలను తరలించే వాహనాల పై కేసులు నమోదు

– కూలీలను తరలిస్తున్న వాహనాలు పట్టుకున్న పోలీసులు



**అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలో ఉన్న కంపెనీలకు కూలీలను వాహనాల్లో తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అచ్యుతాపురం ఎస సుధాకర్ హెచ్చరించారు. మండలంలోని వివిధ ప్రదేశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా కూలీలను తరలిస్తున్నా 4 వాహనాలు గురువారం పట్టుకుని కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. నిబంధనలు పాటించకుండా ప్రజలను గూడ్స్ వాహనాల్లో ఎక్కించుకుని తరలిస్తే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని, వాహన డ్రైవర్, యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నరేంద్రపురంలో పశువుల వైద్య శిబిరం



**అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మల్లవరం పంచాయతీ పరిధిలోని నరేంద్రపురం గ్రామంలో పశువులు, మేకలు, గొర్రెలకు అనేక రకాల వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం విజయవంతంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లవరం సర్పంచ్ శ్రీ పిన్నమ్మరాజు వాసు గారు స్వయంగా పాల్గొని పశు వులకుమందులువేయించారు. గ్రామ పశుసంపదను కాపాడే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం రైతుల నుంచి ప్రశంసలు పొందింది. ఈ వైద్య శిబిరానికి చందక శివ, రావి కాసుబాబు, చందక బాబి, ధూళి తాతయ్య, చిట్టిఅప్పలరాజు, పశువుల డాక్టర్ గారు. సచివాలయం డాక్టర్లు జగదీశ్వరరావు, కుసుమ, రాము తదితరులు హాజరయ్యారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పశువులకు వైద్యం చేయించుకున్నారు

## కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం

: ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు



**అచ్చుతారం, జనవరి 23, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం మరియు కేక్ కటింగ్ మరియు స్వీట్లు పంపిణీ చేసి నారా లోకేష్ పుట్టినరోజు ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు దేశం శెట్టి వెంకటరమణ (దుప్పుతురుపిఎసిఎస్ చైర్మన్) దేశం శెట్టి త్రినాథ్ దేశం శెట్టి పైడినాయుడు ప్రగడ కొండ బాబు మడగల ప్రసాద్ దేశం శెట్టి సురేష్ ప్రగడ ఈశ్వరరావు శివకోటి వీరభద్రరావు సక్కుర్తి సురేష్ శెట్టి చిరంజీవి కంఠం రెడ్డి చిరంజీవి పీలా రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎలమంచిలిలొ ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

– ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు

– ఎలమంచిలి నియోజకవర్గ యువజన తెలుగు పార్టీ నాయకులు ప్రగడ రాజు



**అచ్చుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి పట్టణంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పుల చలపతిరావు , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న రోగులకు పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ చేశారు అదేవిధంగా కొక్కిరాపల్లి లో గల ప్రేమ సమాజం మరియు భవనం వీధిలో ఉన్న వేద పాఠశాలకు కాయగూరలు మరియు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు లాలం భరత్,యువ నాయకులు ప్రగడ రాజు, లక్కవరం పిఎసిఎస్ చైర్మన్ కొలకలూరి విజయరామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు , కోటారు సాంబ శివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్,సీనియర్ నాయకులు ఆడారి రమణబాబు, గొన్నా బత్తుల శేషు,మజ్జి రామకృష్ణ, పందూరి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇన్చార్జిలు వూడి రామకృష్ణ, బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్,ఎరిపిల్లి అజయ్,నమ్మి రమణ, నానేపల్లి సుబ్బయ్య నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, పట్టణ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి,వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**పాయకరావుపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేటలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా నాయకులు పాయకరావుపేట పిహెచ్సిలో రోగులకు దుప్పట్లు, పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, గూటూరు శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, జూరెడ్డి ప్రసాద్, ముంజులూరి దుర్గాప్రసాద్, గిరిధర్, వేములపూడి అప్పారావు, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేడ్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో లోకేష్ జన్మదిన సందర్భంగా అన్న సమారాధన

– మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



**అచ్చుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు 43వ జన్మదిన వేడుకలు సందర్భంగా నిరాడంబరంగా కొక్కెరపల్లి లో ఇంటిగ్రేటెడ్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఆహారబాటలు లేకుండా పట్నాయక్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంటిగ్రేడ్ దివ్యాంగుల ఆశ్రమం పాఠశాలలో 60 మంది విద్యార్థులకు దానిమ్మ పళ్ళు ఒక పూట భోజనం ఏర్పాటు ఏర్పాటుచేసి వారితో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఏ ఏ ప్రాంతాల నుంచి వచ్చారు వారి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రభుత్వపరంగా సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు పొలిమేర నాయుడు బీసీ సంఘం నాయకులు సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదినమున - కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో 150 కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ



**మునగపాక, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, శ్రీధర్మా ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో సుమారు 150 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలం పరిధిలోని తిమ్మరాజుపేట, వాడ్రపల్లి, అరబుపాలెం గ్రామాల్లోని నిరుపేద కుటుంబాల ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారుఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ యొక్క ప్రధాన ధ్యేయమని, సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు అండగా నిలవడమే పార్టీ విధానమని తెలిపారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపిస్తున్న ఆప్యాయత తమకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. లోకేష్ జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రజల ఆశీర్వాదాలు మరింతగా లభించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సాయికృష్ణ తెలిపారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస్ రావు,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అడారి మంజు, క్లస్టర్ ఇన్?చార్జ్ కండ్రేగుల శంకర్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల నరసింగ రావు, మల్ల శేషు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, ఆడారి జగన్నాథ రావు,ఆడారి బాలాజీ, ఆడారి యోగేశ్వరరావు, మల్ల శంకరు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునికాంధ్ర ఆర్కిటెక్ట్... నారా లోకేష్



**– సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి**

**సారవకోట, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రజాకర్షణ, సియం చంద్రబాబు క్రమశిక్షణ కలబోసిన నాయకుడు లోకేష్, ఆయన ఆంధ్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించే 'విజనరీ ఆర్కిటెక్ట్ 'గా ఎదిగిన తీరు ఒక అద్భుతమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ కొనియాడారు. స్కిల్ డెవలప్మెంట్, ఐటీ ఇన్వెస్ట్మెంట్స్, స్టార్టప్ ఎకోసిస్టమ్ యువతకు గ్లోబల్ అవకాశాల కల్పన... ఇవి నినాదాలు కాదు. లోకేష్ ఆలోచనల నుంచి పుట్టిన పాలసీలు, ఆయనవి ఆధునిక ఆలోచనలు, అంతర్జాతీయ దృష్టి, పరిపాలనలో ప్రొఫెషనలిజం. పెట్టుబడులు సాధించడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం, పారదర్శక పాల నతో సుపరిపాలన అందించడం అనే మూడు అంశాలతో మోడ్రన్ ఆంధ్ర ప్రదేశ్ ఆర్కిటెక్ట్ గా నిలిచారన్నారు. ఆయనలో కనిపించే నూతన దృక్పథం, అంతర్జాతీయ సంబంధాల నైపుణ్యం, రాష్ట్రాభివృద్ధి పట్ల బాధ్యత, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో "గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" గుర్తింపు పొందారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఇన్వెస్ట్మెంట్లో కొత్త శిఖరాలకు తీసుకెళ్లే మార్గదర్శిగా నిలుస్తున్నారు. లోకేష్ బాబు ప్రయత్నాల వలన నేడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్న మొదటి రాష్ట్రంగా నిలిచింది అధికారం అంటే అంకితభావంతో కూడిన బాధ్యత అని నిరూపించారు లోకేష్. స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.బి. ఏపట్టా పొందిన ఆయన, తన చదువును రాష్ట్ర ప్రగతికి ఎలా ఉపయోగించాలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గతంలో ఐటీ, పంచాయతీ రాజ్ మంత్రిగా ఆయన చూపిన చొరవ అద్వి తీయం. గ్రామీణ రూపురేఖలు మార్చారు. పంచాయతీ రాజ్ సంస్కరణలు, పాలనలో సాంకేతికతను జోడించి గ్రామీణ వ్యవ స్థను ప్రక్షాళన చేశారు. దేశంలోనే తొలిసారిగా గ్రామీణ ప్రాం తాల్లో దాదాపు 25 లక్షల ఎల్ ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసి ఏపీని వెలుగుల రాష్ట్రంగా మార్చారు. అంతర్గత రహదారులు 25,000 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టి, గ్రామాల రూపురేఖలను మార్చారు. భూగర్భ డ్రైనేజీ ఎంపిక చేసిన గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేసి పారిశుధ్యంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టం. పాదయాత్ర ద్వారా ప్రజా క్షేత్రంలో అజేయుడుగా నిలిచారు. అది ఆయన రాజకీయ జీవితంలో ఒక మైలురాయి అని చెప్పాలి. ఆయనను ఒక శక్తివంతమైన ప్రజా నాయకుడిని ఆవిష్కరించింది. 3000 కిలోమీటర్లకు పైగా సాగిన ఆ యాత్రలో ఆయన సామాన్యుల కష్టాలను స్వయంగా చూశారు. ఎండను, వానను సైతం లెక్కచేయకుండా యువగళం పాదయాత్ర లోకేష్ లోని పోరాట పటిమను ప్రపంచానికి పరిచయం చేసింది. ప్రజల కష్టాల్లో తోడుగా లాఠీ ఛార్జీలు, నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల గొంతుకయ్యారు. యువత నిరుద్యోగం, రైతుల కష్టాలు, మహిళల రక్షణపై ఆయన చేసిన పోరాటం జనహృ దయాలను గెలుచుకుంది. ఎదురుదాడులు, విమర్శలను ఎదుర్కొంటూనే ఒక పరిణతి చెందిన నాయకుడిగా ఎదిగారు లోకేష్ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో సాంకేతికత, పారిశ్రామి కీకరణ మరియు యువశక్తి అనే మూడు స్తంభాల మీద లోకేష్ తన విజన్ ను నిర్మిస్తున్నారు. ఉద్యో గాల కల్పన, "టాటా టు టెస్లా" అనే నినాదంతో గ్లోబల్ కంపెనీలను ఏపీకి రప్పించడంలో ఆయన తీవ్రంగా శ్రమించారు. సిలికాన్ వ్యాలీ నుంచి దావోస్ వరకు, అమెరికా, యూరప్, జపాన్, సింగపూర్ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా నిలిచారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్గా మార్చారు. తన పుట్టినరోజు జరుపుకుంటున్న నారా లోకేష్ మరెన్నో విజయాలు అందుకోవాలని, ప్రజా సేవలో ఇంకా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నారా లోకేష్ బాబికి జన్మదినశుభాకాంక్షలు తెలియజేసిన సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ.

# స్పందించిన సర్పంచ్ ...

**– శనివారం నుండి యధాతథంగా త్రాగునీరు సరఫరా...**





**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో హట్కో కాలనీ,ఇందిరానగర్, గాంధీనగర్, పురుషోత్త నగర్ కాలనీ శివనగర్ కాలనీ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా గత ఐదు నిలిచిపోవడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై వార్త కథనాలపై స్పందించిన సర్పంచ్ బుర్లి శంకర్ శనివారం నుండి పూర్తిస్థాయి త్రాగునీరు సరఫరా పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేశారు. పాడైన మోటార్ ను బాగు చేయించి శుక్రవారం నాటికి సిద్ధం చేస్తామని, శనివారం ఉదయం అన్ని వీధులకు కొళాయి ద్వారా నీటి సరఫరా చేస్తామని శంకర్ తెలియజేశారు. శుక్రవారం నాడు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా గాంధీనగర్, శివనగర్ కాలనీలో త్రాగునీటి సరఫరా చేయించారు. మోటార్ రిపేర్ వల్ల సమస్య ఏర్పడిందని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. త్రాగునీటి సరఫరా లో తలెత్తిన ప్రస్తుత లోపాన్ని భవిష్యత్తులో ఉండకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ ఆవరణలో వాటర్ ట్యాంకులకు నీరు నింపే కార్యక్రమాన్ని వార్డు సభ్యులు శ్రీధర్, లోకనాథ్ శర్మ, శ్రీనివాసరావు, ఈవో ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం దగ్గరుండి సర్పంచ్ శంకర్ పర్యవేక్షించారు. సాయంత్రం వాటర్ ట్యాంక్ మోటర్ బిగించే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. శనివారం ఉదయం నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఈ.వో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం లోకేష్ కృషి అభినందనీయం




**ఆమదాలవలస, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని టిడిపి జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరంతరం కార్యకర్తల కోసం శ్రమించే భవిష్యత్తు నాయకుడు లోకేష్ అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత మంత్రి లోకేష్ కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల కోసం అమలు చేస్తుందని చెప్పారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యువతను అభినందించారు. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మందిని ఆదుకోవచ్చునని సూచించారు. రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎనఆర్ క్యాంప్ కార్యాలయం లో ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



**రణస్థలం, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తదుపరి పేదలకు పండ్లు పంపిణీ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమం లో ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, పిసిని జగన్నాథంనాయుడు, డి జి ఎం ఆనందరావు, లంక ప్రభాకరరావు, పిన్నింటి బానోజీ నాయుడు, మండపాక కనకరావు,పైడి అప్పడుదొర, మైలపల్లి పోలీస్,ఎంపీటీసీ ఆసిరినాయుడు, రౌతు శ్రీను, బాలి శ్రీను,కలిశెట్టి రామరావు, ఆకుల రవికుమార్, బోగాది అప్పలనాయుడు, ఎంపీటీసీ వంశీ, దన్నాన సత్తిబాబు,గొర్లె శ్రీను, ముప్పిడి మురళి,మన్నె కృష్ణానందం, వెలిచేటి సురేష్,కోలా రమణ,దన్నాన రాజేంద్ర, అదపా సూర్యారావు, అదపా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు నారా లోకేష్

**– లోకేష్ జన్మదిన వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత**



**ఆమదాలవలస, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జనం మెచ్చిన నాయకుడిగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గుర్తింపు పొందారని ఆమదాలవలస మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డులో మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం వృద్ధులకు, వికలాంగులకు వస్త్ర దానం చేసి, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు నారా లోకేష్ ఎంతో శ్రమించారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్రంలో గుర్తింపు పొంది నేడు ప్రజా సంక్షేమాన్ని ప్రజలందరికీ అందజేసేందుకు నిరంతర నాయకుడిగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉండి, ఎన్నో పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. యువ గళం పాదయాత్రతో ప్రజా సమస్యలను తెలుసుకుని వారి సంక్షేమానికి బాటలు వేశారని గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి నారా లోకేష్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని, మరెన్నో పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా

**– బంటుపల్లి సర్పంచ్ శ్రీమతి రజిని ఎనఆర్**



రణస్థలం, జనవరి 23, మేజర్ న్యూస్: రణస్థలం మండలం బంటుపల్లి సర్పంచ్ శ్రీమతి నడుకుదిటి రజని రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షురాలుగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వివి రాజేంద్ర ప్రసాద్ నియామక పత్రాన్ని పంపించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) చేతుల మీదుగా నియామక పత్రాన్ని సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి బానోజీ నాయుడు మరియు ఇతర సర్పంచ్ లు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి రజని ఎన?ఆర్ మాట్లాడుతూ నా పై నమ్మకం తో ఉపాధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన బాబు రాజేంద్ర ప్రసాద్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పాటిపల్లి మోడల్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



**మునగపాక, జనవరి 23, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించు వసంత పంచమి (సరస్వతి దేవి పుట్టినరోజు ) వేడుకలు శుక్రవారం సేవా వికాస్ సంస్థ టి.సిరసపల్లి వారి ఆధ్వర్యంలో పొలమరశెట్టి సత్య జగ్గారావు విశ్రాంత భౌతిక శాస్త్ర అధ్యాపకులు అధ్యక్షతన ఘనంగా జరిగాయి, స్కూలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహానికి వైస్ ప్రిన్సిపాల్ హీరాలాల్ మరియు సిబ్బంది,స్కూల్ చైర్మన్ భీశెట్టి జోగి నాయుడు. విద్యార్థిని,విద్యార్థులు సేవా వికాస్ సంస్థ ప్రతినిధులు పి.నాయుడు యు. ఎస్. ఏ , టి . ప్రకాష్ , పి . సాయి రామ్ సైంటిస్ట్, ఎం. సాయి ఐర్లాండ్, బుద్ధ దుర్గ ప్రసాద్,కె.యమున, కెనడా, పి .వి . మనీష్ , భి . జోగినాయుడు చైర్మన్, అరుణ, వైస్ చైర్మన్, ప్రజా ప్రతినిధులు కొయిలాడ వెంకట్,మద్దాల వీరు నాయుడు , పి.ఆనంద్ రావు , డి . శ్రీను, మద్దాల గోవింద,. ఆనందరావు పాల్గొన్నారు విద్యార్థిని, విద్యా ర్థులును ప్రోత్సాహించుతూ పలువురు ఉపన్యాసం ఇచ్చారు. అందులో భాగంగా 83 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష వ్రాసే వుడ్ ఫ్లాంక్స్ (అట్టలు ), పెన్స్, పెన్సిల్స్, ఏరేజర్స్, షారపెనర్స్ మొదలుగు స్టేషన్నేరీని సేవా వికాస సంస్థ సభ్యులు పంపిణీ చేశారు.

## గుడువాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా

### – ఎలమంచిలి ప్రేమ సమాజం అనాధ ఆశ్రమంలో బర్తే కేక్ కటింగ్



**అచ్చుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు మరియు వైఎసర్ సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గౌ గుడివాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా వైఎసర్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో యలమంచిలి ప్రేమాసమాజం అనాధ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి బోజన సామాగ్రి పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రేపు త్రినాథ గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సంతోష్, పిట్ట సత్తిబాబు, పిల్లా త్రినాధ్, దూది నరసింహమూర్తి, మర్రి రాజబాబు,ఎడ్ల వాసు, కసిరెడ్డి బుచ్చిరాజు, మోహన్, నాగు, శంకర్, పడాల నాని, గుర్రం నానాజీ, నరసింహారావు, రాజు, స్వామి, పైలా శ్రీను పాల్గొన్నారు..! ఎండిట్ శ్రీస్వామి పార్థానంద ఆర్వన్స్, ఉమెన్స్, రైల్డ్ అండ్ ఓల్టేజ్ రేర్ సొసైటీ.

## ప్రకాష్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**పాయకరావుపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** ప్రకాష్ విద్యాసంస్థల నందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారతీయ సనాతన సాంప్రదాయంలో భాగంగా జ్ఞాన సముపార్జనను కాంక్షించి, సరస్వతీ దేవిని మాఘ శుద్ధ పంచమి వసంత పంచమి రోజున పూజించే ఆచారాన్ని విద్యార్థులకు తెలియజేసారు. వేదమాత, జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించి పువ్వులు, టెంకాయలు, అరటిపండ్లు సమర్పించి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. విద్యార్థుల చేత విఘ్నేశ్వర పూజ అలాగే సరస్వతి పూజ శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కే.జి నుండి డిగ్రీ విద్యార్థులు పాల్గొని పూజలు చేసారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తంతడి తీరాన్ని సందర్శించిన కేరళ విద్యార్థులు

### – ఓడపాలెం తీరంలో కేరళ విద్యార్థులు



**అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** కేరళాకు చెందిన 20 మంది విద్యార్థులు మండలంలోని తంతడి ఓడపాలెం తీరానికి గురువారం విచ్చేశారు. తమ కళాశాల స్టడీ ప్రాజెక్టు వర్కులో భాగంగా మత్స్యకారుల జీవ న విధానంపై అధ్యాయనం చేయడానికి వీరు కేరళా నుంచి వచ్చినట్టు తెలి పారు. ఈ సందర్భంగా మండలంలోని ఓడపాలెం, తంతడి, రాజానపాలెం గ్రా మాల్లో ఈనెల 22 నుంచి ఫిబ్రవరి 3 వరకూ ఇక్కడే ఉండి అధ్యాయనం చేయనున్నారు. గురువారం ఓడపాలెం సముద్ర తీరం వద్ద పండిస్తున్న సము ద్రపు నాచు తయారీ విధానాన్ని పరిశీలించారు. వీరందరికి వెలుగు సిబ్బంది గ్రామ పెద్దల సహకారంతో దగ్గరుండి సహాయ సహకారాలు అందజేస్తున్నారు.

## వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి అనుగ్రహం పొందాలని భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**అచ్చుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** శుక్రవారం అనగా వసంతి పంచమి సందర్భంగా సాక్షాత్తు శ్రీ శ్రీ శ్రీ సరస్వతితల్లి అనుగ్రహం ప్రసాదించేఈరోజు కావడంతో పూడిమడక గ్రామపంచాయతీ శివారా కడపాలెం గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో 1) అంగన్వాడి కేంద్రం 2) అంగన్వాడి కేంద్రం ఈ రెండు అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నటువంటి చిన్నారులకు వారు నిత్యం చదువు కొరకు పలకలు మరియు పలకపులలో సుమారుగా 30 మందికి చిన్నారులకు భారత చైతన్య యువజన పార్టీ (బి సి వై పార్టీ) తరుపున మేరుగు నూకరాజు గారు ఆధ్వర్యంలో పూడిమడక గ్రామపంచాయతీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మరియు పార్టీ సభ్యులతో కలిసి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వాడమొదల తాతారావు మేరుగు నూకరాజు ఏరిపల్లి శ్రీనుపునమల్ల తాతాజీ అంగన్వాడి టీచర్ భారతి అంగన్వాడి టీచర్ మంగ తదితరులు పాల్గొన్నారు

## పూడిమడకలో లోకేశ్ జన్మదిన వేడుకలు



**అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** వేడుకలు మండల కేంద్రంలో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూడిమడకలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య మేరుగు బాపునాయుడు కేక్ కట్ చేసి లోకేశ్కు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు వెంకటరావు, మాజీ ఉపసర్పంచ్ గంగిరి రాజు, ఉమ్మడి కొండయ్య, మేరుగు అచ్చయ్య, ఎరిపల్లి కోదండ, ఎరిపల్లి కోదండరావు, యజ్జల శ్రీరామ్, మేరుగు మహేష్, ఎరిపల్లి నూకన్న, ఎర్రయ్య, బొంగు నాగేష్, యజ్ఞల నాగేశ్వరావు, ఉమ్మడి దేముడు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



**మునగపాక, జనవరి 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మునగపాక గవర్నమెంట్ హాస్పిటల్ లో 200 మంది రోగులకు బ్రెడ్లు, ఫ్రూటీలు, పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి నారాలోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో. దొడ్డి శ్రీనివాసరావు, మొల్లేటి సత్యనారాయణ, మల్ల రాజేష్, ఉప సర్పంచ్ గోసాల గోవింద, ఎల్లేటి మాధవ్. మొల్లి వెంకీ నాయుడు,. ఆడారి భాస్కరరావు,పోలవరశెట్టి నాగు,సూరిశెట్టి రాము, మొల్లేటి బోగేష్, కొయ్య చక్రం,ముళ్ళు సంతోష్, కాకర రాజు. దొడ్డి వీర వెంకటరావు. మల్ల అప్పలనాయుడు, పిచ్చుక ఈశ్వరరావు, ఆడారి నాయుడు, పెంటకోట శివ, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యానికేతన్ లో సామూహిక అక్షరాభ్యాసాలు



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో శ్రీ పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సుమారు 40 మంది విద్యార్థులచే శాస్త్రవేత్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీ పంచమి పురస్కరించుకుని విద్యార్థులచే నిర్వహించిన అక్షరాభ్యాసం, సరస్వతీ పూజ, పాఠశాల యాజమాన్య ప్రతినిధి ఇప్పిలి రవికుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాడాన నారాయణరావు, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ పాల్గొన్నారు.

# మాజీ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రెస్ మీట్...

**- ఈ రాష్ట్రంలోకి వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ డ్రాఫ్ట్ మోడీ ఆధ్వర్యంలో నీ బీజేపీ ప్రభుత్వం తెచ్చింది - భూములు కొట్టేయదానికే ఈ చట్టాన్ని తెచ్చారు అంటే అప్పుడు చట్టాన్ని అంగీకరించిన మీరందరూ దొంగలే - భూములు కొట్టేయడానికి మన రాజ్యాంగం అసలు అంగీకరిస్తుందా - కేబినెట్లో ఉండే వ్యక్తే ఇలా మాట్లాడుతుంటే..మీరు ఏ స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోండి - రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థకులు లాంటివి. ప్రజలను చైతన్య వంతులను చేయాలి,వారి జీవనస్థితిగతులను పెంచాలి - ప్రజలకు చెప్పటం కాదు.మోడీకి చెప్పండి. ప్రధాని ఇలాంటి చట్టం తేవడం తప్పు అని.. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పగలడా? - సర్వే రాయి మీద ఒక బొమ్మ వేస్తే భూములు కొట్టేయడం అవుతుందా? - బ్రిటిషర్ల తర్వాత మళ్లీ ఇంతవరకు సర్వే చేయటంలో అన్ని ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. టీడీపీ వారు కూడా చేయలేకపోయారు - జగన్ హయాంలో జరిగిన సర్వే ఇది అని, ఇదే లేటెస్ట్ సర్వే అని చెప్పటానికి సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేశాం- ప్రజలను అసత్యం చెప్పి అసత్యం వైపు నడిపించి రాజకీయ పార్టీల పరువు తీస్తున్నారు - మేము తెచ్చిన విధానాలను కొనసాగించాలి కాబట్టి మేము తెచ్చినవే మీరు అమలు చేస్తున్నారు - మ్యుటేషన్ విధానం,స్లాట్ విధానం, అన్ని మేము తెచ్చాము - పాస్ బుక్ మీద ఉన్న అట్ట తీసేసి మీరొక అట్ట వేశారు**



**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాయి మీద జగన్ మోహన్ రెడ్డి బొమ్మ చెరిపేస్తున్నారు. ఇందులో మీరు చేసింది ఏమీ లేదని జనం నవ్వుకుంటున్నారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ. కొంతమంది వెక్తులు, ప్రభుత్వ నడుపుతున్న మంత్రులు, ప్రభుత్వ అధినేతలు కూడా కొన్నిసార్లు కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు ఇలాంటి సందర్భంలో కొన్ని కొన్ని విషయాలు చెప్పాల్సి ఉందని భావిస్తున్నాను మీడియా ముందు మాట్లాడాలి అనుకుంటున్నా ఇలాంటి కన్ఫ్యూజన్ ఉన్న వాళ్ళకి, కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్న వాళ్లకి నేను అడుగుతున్నాది ఏంటి అంటే టైటిల్ యాక్టింగ్ అనేది ఎవరి ఇనిషియేషన్ వల్ల వచ్చింది అని అడుగుతున్న.. దేశంలో 1989 నుంచి ఒక అధ్యయనం జరుగుతుంది.. అధ్యయనం సారాంశం ఏంటి.. ఈ దేశంలో స్పష్టమైనటువంటి టైటిల్ ఇచ్చేటువంటి చట్టం లేదు. దేశంలో అనేకమైన సమస్యలు ఉత్పనముతున్నై.. దేశ అభివృద్ధికి, ఇన్వెస్ట్మెంట్ కూడా తీసుకురావడం కష్టం అవుతుంది. ఇతర దేశాల నుంచి ఈ దేశంలో పెట్టుబడి పెట్టాలనుకున్న పరిశ్రమకవేత్తలు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈనాటి వరకు కూడా దేశంలో ఉన్నటువంటి రెవెన్యూ చట్టం ఏంటి? ప్రజెంట్ యు యాక్ట్ అంటే నీకు ఈ భూమి కలిగి ఉన్నావని ప్రిజంషన్ తప్ప టైటిల్ నీకే ఉందని స్పష్టంగా చెప్పేటటువంటి యాక్ట్ దేశంలో లేదు. లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం గడిచిన 40 సంవత్సరాలుగా అధ్యయనం చేస్తుంది ఏం చేయాలి అని, దానికి ఒక కమిషన్ వేశారు, అనేక రిపోర్టులు తెప్పించారు, ప్రపంచంలో ఇతర దేశాలు టైటిలింగ్ యాక్ట్ తెచ్చినటువంటి విధానాన్ని అధ్యయనం చేశారు. చివరిగా బిజెపి ప్రభుత్వం నీతి ఆయోగ్ కి రిఫర్ చేసింది. ఇవన్నీ అధ్యయనాలు తర్వాత నీతి అయోగ్ ఒక డ్రాఫ్ట్ తయారు చేసింది అదే టైటిలింగ్ యాక్ట్ డ్రాఫ్ట్. అంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు చట్టం చేయలేదు? ఎందుకంటే భూమి అనే వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం జాబితాలో ఉంది కనుక, భూమి అనే చట్టం శాసనసభలో చేయాలి. దేశంలో ఉన్న అన్ని శాసనసభలకు ఈ డ్రాఫ్ట్ ను చట్టం కింద చేయమని రాష్ట్రాలకు పంపించడం జరిగింది. అంటే ఈ రాష్ట్రానికి వచ్చినటువంటి చట్టం డ్రాఫ్ట్ ఎవరు వద్ద నుంచి వచ్చింది నాడు నేడు ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ అద్వరాయలో ఉన్నటువంటి ప్రభుత్వం.. ఈ చట్టం తీసుకొచ్చింది దేశ ప్రయోజనం కోసం, దేశంలో అభివృద్ధి కోసం, దేశంలో ఉండేటువంటి భూమి గలవాల హక్కుల్ని రక్షించడం కోసం, ఈ దేశంలో గ్రామాల్లోని ఉండేటువంటి వివాదాలకు కారణమైనటువంటి ప్రశాంతమైన జీవితాన్ని సాగడం కోసం, దశాబ్దాల తరబడి కోర్టులో నలిగిపోతున్న వంటి భూమి హక్కుదారులకు రక్షణ కల్పించడం కోసం.. ఈ చట్టం శాసనసభలో అప్రూవ్ అయింది.. ఆనాడు తెలుగుదేశం శాసన సభ్యులు కూడా శాసనసభలో ఉన్నారు. ఈ చట్టం చూడలేదా.. ఆరోజు ఎందుకు మీరు శాసనసభలో బహిష్కరించ లేదు? ఆనాడు చట్టం చేయబడిందంటే ఆ చట్టాన్ని అంగీకరించిన మీరు కూడా దొంగలే కదా.. మీరు చెప్పిన దాని ప్రకారం మీరు దొంగలే అవుతారు. అసలు రాష్ట్ర ప్రభుత్వమే కాదు ప్రధాని కూడా దొంగ అవుతారు. భూములు కొట్టేయడానికి చట్టం తెచ్చారని ముఖ్యమంత్రి, క్యాబినెట్లో మంత్రులు మీరు మాట్లాడితే ఏమన్నా అర్థం ఉందా? ఈ చట్టాన్ని చూసే మాట్లాడుతున్నారా, తెలియక మాట్లాడుతున్నారా, మోసగించడానికి మాట్లాడుతున్నారా?? మీకు మీరు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోండి. ప్రభుత్వంలో ఉన్న ఒక వ్యక్తి చట్టం గురించి ఇలా మాట్లాడొచ్చా నేను అడుగుతున్నా మిమ్మల్ని దేశంలో ఒక రాస్తే ఇంకొకరు లాగేసుకోవడానికి మన రాజ్యాంగం అనుమతి ఇస్తుందా? పాస్ బుక్ మీద బొమ్మ ఉంటే భూమి లాగేసుకుంటారు అని ఒక క్యాబినెట్ మంత్రి చెప్తుంటే.. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విజ్ఞానులు ఏమైపోయారు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి న్యాయవాదులు ఏమైపోయారు, ఈ రాష్ట్రంలో చట్టం తెలిసినటువంటి చైతన్యవంతులు ఏమైపోయారు.. ఒక రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయొచ్చా? ఒక క్యాబినెట్ లో ఉండేటువంటి వ్యక్తి అలా మాట్లాడొచ్చా? విజ్ఞులైనటువంటి పౌరులు ఆలోచించమని మనవి చేస్తున్నా. రాజకీయ పార్టీలు అంటే ప్రజలను చైతన్యవంతులను చేయాలి.. వాస్తవాల వైపు నడిపించాలి అది మన బాధ్యత. దానికోసమే రాజకీయ పార్టీలు ఉంటాయి. ప్రజల తాలూకా జీవన ప్రమాణాలను పెంచటానికి పనిచేస్తూ ఉంటాయి. బెటర్ సొసైటీ నిర్మాణానికి బెటర్ సొసైటీ నిర్మాణానికి ప్రయత్నం చేయాలి. మీరు ఏ దేశ వైపు పని చేస్తున్నారు, ప్రధానమంత్రి ఈనాడు కేంద్ర ప్రభుత్వం లో ఉన్నటువంటి ప్రభుత్వం తో మీరు కలిసి పోటీ చేసినటువంటి ప్రభుత్వం తెచ్చినటువంటి చట్టం ని ఇంకోచోట ఆ చట్టం దొంగది భూములకోటానికి అని చెప్తున్నారు. అసలు మీరు ఏ స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోండి. అసలు ప్రజలకు చెప్పడం ఎందుకు మీరు ప్రధానమంత్రిని అడగండి ఈ చట్టాన్ని డ్రాప్ చేసేద్దాం అని చెప్పండి. నీతి ఆయోగ్ ఇచ్చినటువంటి డ్రాఫ్ట్ దొంగ డ్రాఫ్ట్ ప్రజల ఆస్తులను కొట్టేయడానికి ఉపయోగపడే డ్రాఫ్ట్ అని అతనికి చెప్పండి మీరు.. చెప్పగలరా? ఖండించగలరా? ప్రధానమంత్రి చట్టం తేవడం తప్పు అని మీ ముఖ్యమంత్రి చెప్పగలరా.. చెప్పలేడు. మీరు ఎవరికి చెప్తున్నారు? అమాయకమైనటువంటి ప్రజలకు చెప్తున్నారు ఏ అమాయకులు అయినటువంటి వినియోదారులను చైతన్యపరిచాలో ఎవరు బెటర్ డెవలప్మెంట్ కోసం పనిచేయాలో వారిని మరింత తొక్కి పెట్టే పని చేస్తున్నారు. ఇంకో మంత్రి చెప్తాడు సర్వే స్టోన్ పైన జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉంది ఆ భూముల్ని దొబ్బయ్యాలనుకుంటున్నాడు ఏంటి మీ మాటలు సర్వీస్ స్టోన్ పైన బొమ్మ ఉన్నంత మాత్రాన భూమిని కొట్టేయడానికి అవకాశం ఉందా ఎందుకు ఆనాడు బొమ్మ వేశారంటే మీకు అది అబ్జెక్షన్ కావచ్చు కానీ ప్రభుత్వం తాలూకా ఆలోచన ఏంటి 100 సంవత్సరాలుగా సర్వే జరగలేదు అంటే మన ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు మనకి స్వాతంత్రం లభించిన తర్వాత వచ్చినటువంటి ప్రభుత్వాలు ఏవి కూడా ఆంధ్రప్రదేశ్లో సమగ్ర అయినటువంటి సర్వే చేయలేదు మన దగ్గర ఉన్నటువంటి రికార్డ్ బ్రిటిష్ వారు చేసినటువంటి రికార్డ్స్ ఉన్నాయి. సర్వే అనేది చాలా కాంప్లికేటెడ్ ఇష్యూ కనక చాలా సుదీర్ఘమైనటువంటి కాలం చర్చ గనుక ధనాన్ని పెట్టుబడి పెట్టాలి కనుక టెక్నాలజీని ఎడాప్ట్ చేసుకోవాలి కనుక ఒకసారి చేయలేకపోవచ్చు అన్ని ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి మీరు కూడా నాలుగు సార్లు ఐదుసార్లు తెలుగుదేశం ప్రభుత్వం కూడా మీరు కూడా చేయలేకపోయారు. ఈనాడు సక్సెస్ ఫుల్ గా ఒక సర్వే రాష్ట్రంలో చేసే అవకాశం వచ్చింది. సర్వే అంటే ఏంటి రెవెన్యూ రికార్డ్స్ అప్డేషన్ ముత్తాతలు నుంచి ఉన్నటువంటి భూములను ఎవరున్నారు ఏమన్నారు ఎవరికి చెందింది దాని హద్దులు ఏంటి ఇవన్నీ నమోదు చేసేదే సర్వే. ఆ సర్వే చేసినప్పుడు ఇంతకాలంగా ప్రైవేట్ వ్యక్తులే బ్రిటిష్ వారు వేసిన రాళ్లు రకరకాలు ఉన్నాయ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాలంలో చేసినటువంటి సర్వే రాయి ఎక్కడుంది అదే లేటెస్ట్ సర్వే తర్వాత కాలం వారు అనుకోవటానికి ఆ బొమ్మ వేసి పెట్టాము. జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉంది కదా అని రాజకీయ ప్రత్యర్థులుగా మీరు దానికి బాధపడవద్దు ఆ బొమ్మ ఉన్నంత మాత్రాన భూమి ఇంకొకరికి ట్రాన్స్ఫర్ అయిపోతుందా ఎవరైనా చెప్పండి ధైర్యంగా ప్రెస్ ముందుకు వచ్చి చెప్పండి. ఈ చట్టం చెప్తుంది ఈ బొమ్మ ఉండటం వల్ల ఆ బొమ్మ ఉన్నవాళ్ళకి వెళ్ళిపోతుంది పాస్ బుక్ మీద ఎవరు బొమ్మంటే వారికి వెళ్ళిపోతుంది అని మీరు చెప్పండి. ఇలాంటి దిగజారుడు మాటలు తప్పని మనవి చేస్తున్నా తప్పే కాదు మనం ఉన్నది రాజకీయ పార్టీలు, ప్రభుత్వాల్లో ఉన్నది ప్రజలను వాస్తవాలు వైపు నడిపించే వంటి బాధ్యతను మనం మనకు ఉంది రాజ్యాంగ బద్ధంగా. ప్రజల తాలూకా జీవన ప్రమాణాలను వారి తాలూకా స్టేటస్ ను పెంచటానికి ఉపయోగపడాలి మనం, చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఉన్నది. సత్యం వైపు నడిపించవలసిన అవసరం ఉన్నది.. మీరేమో అసత్యం వైపు మీరేమో అసత్యం వైపు నడిపించి అసత్యాలు చెప్పి రాజకీయ పార్టీలు అంటేనే పరువు తీసే లాగా చేస్తున్నారు ఇలానే ఉంటాయా రాజకీయ పార్టీలని కొంతమంది ఆయన అనుకుంటారు గా ఈ రాష్ట్రంలో.. ఇకనైనా ఇవి మానుకోవాలని మనవి చేస్తున్నా. ఇది చూస్తే ఒక రకంగా చెదిరింపు వస్తుంది రాష్ట్రంలో ఉన్నటువంటి పౌరులకు మీరు ఇలాంటి మాటలు మాట్లాడినప్పుడు ఛీ ఛీ ఇంత దిగజారుడు, నీతిలేని అద్వానమైనటువంటి స్థితిలో మన రాజకీయ పార్టీలు ఉన్నాయా అని అనుకోవాల్సిన అవసరం వస్తుంది దయచేసి మానుకోవాలని మనవి చేస్తున్నా.. టైటిలింగ్ యాక్ట్ కు సంబంధించి నిన్ననే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చాలా డీటెయిల్స్ చెప్పారు ఇంకా అవసరమైతే నేను చెప్తా టైటిలింగ్ యాక్ట్ లో ఉన్నటువంటి ప్రతి సెక్షన్ ఏం చెప్తుంది ఎన్ని రకాల అథారిటీస్ ఉన్నాయి, ఎన్ని రకాల న్యాయ వ్యవస్థలు ఉన్నాయో వివరిస్తా మీకు. మేము తెచ్చినటువంటి విధానాలను, మేము అమలు చేసినటువంటి విధానాలను మీరు కొనసాగిస్తూనే మీరు కొనసాగిస్తూనే చల్లడం లేదు కనుక అవి అన్ని మేము తెచ్చామని అబద్ధాలు ఆడుతున్నారు. ఇప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి గారుకి అధికారులు సరిగ్గా బ్రిక్స్ చేయలేదు లేదా ఏమీ చేయలేదని భయపడి గడిచిన ప్రభుత్వం చేసిందని చెప్పడానికి సిగ్గుతో అబద్ధాలు ఆడుతున్నారేమో కానీ ఆటోమేటిక్గా మ్యుటేషన్ వంటి పద్ధతులను మేము తీసుకొచ్చాము. ల్యాండ్ పార్సిల్ మ్యాప్ ఉంటే తప్ప రిజిస్ట్రేషన్ రాకూడదని స్మార్ట్ విధానం డిజిటల్ రిజిస్ట్రేషన్స్ ఇవన్నీ మేం తెచ్చాము గ్రామస్థాయిలో సబ్ రిజిస్టర్ కార్యాలయం విధానాన్ని మేము తెచ్చి అమలుపరిచాము. ఎందుకు సర్వే జరగాలంటే ఎందుకు అంత తొందర చేశామంటే దీనితో ముడిపడి అనేకం ఉన్నాయి. రెవెన్యూ రికార్డ్స్ అప్డేషన్ అయితే కానీ కొత్త విధానాలను అవలంబించటానికి స్కోప్ లేదు తక్కువ ఉంది గనుక తొందర తొందరగా చేయాలని కొన్నిచోట్ల పొరపాట్లు అయి ఉంటాయి మెకానిజం అనేది డిపార్ట్మెంట్లో ఉన్నది అదే అనుసరిస్తున్నది ఇప్పుడు మీరు చేసిన అదే అనుసరిస్తున్నారు.. పాస్ బుక్ లో తప్పున్నారు ఏం తప్పు వాటి మీద ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి గారి బొమ్మ అట్ట తీసేసారు మీరు ఇంకొక అట్ట తగిలించారు నవ్వుకుంటున్నారు పాస్ బుక్ తీసుకున్న ప్రజలు.. పాత పాత పుస్తకమే ఇది అని చెప్పి. ఇది నిజం కాదా.. మేము వేసినటువంటి సర్వే సర్వీస్ స్టోన్ పైన జగన్ గారి బొమ్మను ఉండటం వల్ల ప్రత్యర్థులు గనుక మీకు కోపం ఉండొచ్చు దానివల్ల భూమి ఏమి మారిపోదు ఆ బొమ్మ చెరిపేసినంతమాత్రాన భూమి ఇది అయిపోదు అలానే ఉంటుంది ఈ దేశంలో రైతు ప్రాపర్టీ యాక్ట్ అనేటువంటి చట్టం రాజ్యాంగ చట్టం ఉండగా అడ్డుగోలుగా తీసుకోవడం వీలు పడదు అని మనవి చేస్తున్నా. ల్యాండ్ ఎక్విజేషన్ ద్వారా ప్రభుత్వానికి అవసరమైన , ఏ సంస్థలకు అవసరం ఉన్న ఈ దేశంలో ఉన్నటువంటి 13 ఆక్ట్ ను సమగ్రమైనటువంటి కంభం స్టేషన్ ఇచ్చిన తర్వాత మాత్రమే అందులో ఉన్నటువంటి చాప్టర్స్ అన్ని సాటిస్పై అయితేనే భూమి ఎక్కువయిర్ చేయడానికి అవకాశం ఉంటుంది మీకు తెలియకుండా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను ఎవరైనా రాజకీయాల్లో ఉన్నటువంటి వారు ఇలా మాట్లాడితే వీళ్ళకి ఏమీ తెలియదని మిగతావాలనుకుని మనల్ని చిన్నచూపు చూసే పరిస్థితి ఉంటుంది. దయచేసి మీకు ప్రయోజనాలు సమకూరుస్తాయని అబద్ధాలు మాట్లాడితే రాజకీయ నాయకులు అంతా ఇలానే ఉన్నారని అపవాదం రాజకీయాలమే పెరుగుతుంది కనుక తెలిసి తెలియని మాటలను కెమెరాల ముందుకు వచ్చి మాట్లాడొద్దని ఈ సందర్భంగా మనవి చేస్తున్నా అని అన్నారు.

# ఎస్ బి ఐ, కెనరా, బిఓఐ, ఐఓబి, యూనియన్ బ్యాంకు ఉద్యోగుల

**- జనవరి 27 సమ్మెకు సిఐటియు మద్దతు కరపత్రాలు పంపిణీ**



**అచ్చుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** బ్యాంక ఉద్యోగుల న్యాయమైన కోర్కులు పరిష్కారం చేయాలంటూ జనవరి 27 జరిగే సమ్మె మద్దతుగా అచ్చుతాపురం మనలో ఉన్న బ్యాంకు ఉద్యోగులకి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది సిఐటియు మండల కన్వీనర్ కూండ్రాపు సోమునాయుడు మాట్లాడుతూ వారానికి 5 రోజుల పని అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగులు కోరుతున్న కోర్కె న్యాయమైనది. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సమ్మె సిఐటియు అచ్యుతాపురం మండలం కమిటీ మద్దతు తెలుపుతున్నది.. కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగులు సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు. సమస్యల పరిష్కారానికి బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ఐక్యంగా సమ్మెచేస్తున్నారు. రిజర్వ్ బ్యాంకు, ఎలసి, జిఐసి, ఇతర ఫైనాన్స్ సంస్థలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వారానికి 5 రోజుల పని ఎప్పటి నుండో ఉన్నప్పటికీ బ్యాంకు ఉద్యోగులకు ఇప్పటి వరకు అమలు చెయ్యకపోవడాన్ని సిఐటియు ఖండిస్తోంది. బ్యాంకింగ్ వ్యాపారం ఆన్లైన్కు మారి పరివర్తన చెందుతోంది. వ్యాపారం చేసే గంటలు పెరుగుతున్నాయి. పనిభారం పెరుగుతోంది. సిబ్బంది తగ్గిపోతున్నారు. బ్యాంకుల విలీనంతో ఉద్యోగులపై విపరీతంగా పని భారం పెరిగింది కొత్తగా రిక్రూట్మెంట్ చేయకపోగా కాంట్రాక్ట్ ఈకరణశీ పేరుతో ఉద్యోగులను తీసుకుంటున్నారు వీరిని పర్మినెంట్ చేయడం లేదు. బ్యాంకు ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతోంది. బ్యాంకు ఉద్యోగుల భౌతిక, మానసిక ఆరోగ్యాలపట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాశీనంగా వ్యవహరిస్తోంది. అదే సమయంలో ప్రభుత్వ రంగ బ్యాంకులను మరింతగా విలీనంచేసి వాటిని ప్రైవేటీకరించేందుకు మాత్రం ముందుకుపోతోంది. కార్మికులకు ఉన్న చట్టపరమైన హక్కులలో కార్మిక వ్యతిరేక మార్పులు చేస్తున్నది బిజెపి ప్రభుత్వం. బ్యాంకు ఉద్యోగుల కోర్కెకొత్తదీ కాదు, అసమంజసమైనది కాదు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంతకు ముందు ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా వారానికి 5 రోజుల బ్యాంకు పని వేళలు ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బ్యాంకు ఉద్యోగులు ఈనెల 27న చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు సిఐటియు తెలుపుతున్నది. సిఐటియు నాయకులు మైలపల్లి రమణ బ్యాంకుల ఉద్యోగులు జె హరికృష్ణ, డి శేఖర్, కె వాసుదేవకుమార్, బి శ్రీను, బి సుశాంత్ కుమార్, ఎం శరత్ కుమార్, వై సత్యనారాయుడు, పి ప్రసాద్, ఎస్ గోవింద్, ఎస్ విజయ్ కుమార్, బి అరుణ్ దేవ్.

# నియోజకవర్గంలో రహదారులన్నీ అభివృద్ధి పరుస్తాం

**- చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**



**రావికమతం, జనవరి 23, మేజర్‌న్యూస్:** చోడవరం నియోజకవర్గం లో ప్రాధాన్యత క్రమంగా అన్ని రహదారులు అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు ధీమా వ్యక్తం చేశారు. మూడు కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి పరచనున్న రావికమతం నుంచి గుడ్డిప వరకు ఉన్న 6 కిలోమీటర్ల తారు రోడ్డు పనులకు శుక్రవారం ఆయన రావికమతంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోలుగుంట నుంచి గంధవరం వరకు ఉన్న ప్రధాన రహదారి, వెంకన్నపాలెం నుంచి సబ్బవరం వరకు ఉన్న రహదారి గుడ్డిప నుంచి తోటకూరపాలెం వరకు ఉన్న రహదారి, ఆర్ ఇ సి రోడ్డు నుంచి పెద్ద మదిన వరకు ఉన్న రహదారి తోపాటు నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ కార్యదర్శి కృష్ణ బాబు ల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కచ్చితంగా ఈ రహదారులను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.. సూపర్ సిక్స్ పథకాలు అమలు వలన ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున నిధులు మంజూరులో జాప్యం అవుతుందని చెప్పారు. అయినప్పటికీ నియోజకవర్గంలో అన్ని రహదారులు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే చోడవరం షుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిలు కూడా విడుదలకు త్వరలోనే ప్రకటన తెలియజేశారు.. అనంతరం గంజి వారి రామాలయంలో నిర్వహించిన మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుంచి స్థానిక పెద్దిరాజు చెరువులో మొక్కలను నాటారు వీటిని కార్యకర్తలు సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు, మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీ నాయుడు,, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న , జనసేన మండల కన్వీనర్ గుమ్మాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో అట్టహాసంగా విజయ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

**- టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం : చింతకాయల విజయ్ - నర్సీపట్నం పెద్ద చెరువు లో 108 అడుగుల భారీ శివయ్య విగ్రహం ఏర్పాటు..**



**నర్సీపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్ దేనని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసా ఇచ్చారు. వెన్నుపోటు పొడిచే రాజకీయం తమకు తెలియదని, ధైర్యంగా పోరాడతామని వెన్నుపోటు పొడిచే వారిని విడిచి పెట్టమని హెచ్చరించారు నర్సీపట్నం ప్రజలకు చింతకాయల విజయ్ ఒక భారీ ఆధ్యాత్మిక ప్రాజెక్టును ప్రకటించారు. నర్సీపట్నంలోని పెద్ద చెరువు మధ్యలో కేరళలోని తరహాలో 108 అడుగుల ఎత్తైన పార్వతీ పరమేశ్వరుల (శివుడి) విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2028 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, నర్సీపట్నాన్ని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సంకల్పం చెప్పారు. ఇందుకోసం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, సీనియర్ నేతలు, యువత మరియు వేలాదిగా కార్యకర్తలు పాల్గొని లోకేష్?కు శుభాకాంక్షలు తెలిపారు.

# పెదనందిపల్లి సత్యనారాయణ స్వామీ తీర్థం మహోత్సవం నేడు



**దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో శ్రీ విజయ వెంకట సత్యనారాయణ స్వామి తీర్థ మహోత్సవం శనివారం జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్రలోనే అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ తీర్థ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తజనం తరలి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త ఓరుగంటి సత్యనారాయణ, కొరుప్రోలు రామలింగ స్వామి యువసేన సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని మధ్యాహ్నం 2 గంటల నుంచి జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25 వేలు, రెండవ బహుమతి 20 వేలు, మూడో బహుమతి 15 వేలు, నాలుగో బహుమతి 10 వేలు, ఐదో బహుమతి 5000 చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం అదే రోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న మన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**- తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ**



**దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తహశీల్దార్ పి. లక్ష్మీదేవి, డిప్యూటీ తహశీల్దార్ కె.అప్పారావు ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులతోనూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు జాతీయ ఓటర్ల దినోత్సవం పేరును అక్షర రూపంలో ఏర్పడి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ వీడే ప్రసక్తి లేదు

**- జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అరుణ్ కుమార్**



**కొత్తూరు, జనవరి 23, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ వీడే ప్రసక్తి లేదని , పార్టీ మారుతారన్న గాసిప్ వార్తలు నమ్మవద్దని , తెలుగు దేశం పార్టీలో కొనసాగుతామని దేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆగతముడి అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. గత నలపై సంవత్సరాలు నుండి తెలుగు దేశం పార్టీలో ఉన్నామని పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తాము పార్టీ విధేయులం తప్ప పార్టీ విడిచి పెడతామని వస్తున్న వార్తలు పై అరుణ్ కుమార్ ఖండించారు. కూటమి భాగస్వామ్య పార్టీ అయిన జనసేన నేత సుడా చైర్మన్ కోరికాన రవికుమార్ , ఆయన సతీమణి భవానీ మానాన్న సీనియర్ నాయకులు భైరగినాయుడు అనారోగ్యానికి గురైనందున పరామర్శకు వచ్చారు తప్ప రాజకీయాలకు కాదని అన్నారు. ఆరోగ్య విషయాలు తప్ప ఎటువంటి రాజకీయాలు లేవన్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గం దేశం పార్టీ వర్గాలు గుర్తించాలన్నారు. తమకు గిట్టని వారు తప్పుడు ప్రచారం తప్ప పార్టీలో కొనసాగుతామన్నారు.

# స్ట్రీట్ వెండర్స్ కు క్రెడిట్ కార్డులు

- మెప్మా పిడి వెంకటరావు



**శ్రీకాకుళం, జనవరి 23, మేజర్‌న్యూస్:** అర్హత కలిగిన పట్టణ వీధి విక్రయదారులకు పి ఎం స్వానిధి పథకంలో రూపే క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు మెప్మా పిడి ఎస్.వెంకటరావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం గుజరాతీపేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో నిర్వహించిన పీఎం స్వానిధి రుణాల మంజూరు, క్రెడిట్ కార్డుల జారీ సమావేశంలో పాల్గొన్నారు. పట్టణ వీధి విక్రయదారులకు జాతీయ స్థాయిలో క్రెడిట్ కార్డుల మంజూరులో భాగంగా శుక్రవారం కేరళలోని తిరువనంతపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమంనకు అనుబంధంగా స్థానిక కార్యక్రమం జరిపామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈనెలలో ఇప్పటివరకు నగరపాలకసంస్థ పరిధిలో 123 మంది లబ్దిదారులకు 23 లక్షల 95 వేల రూపాయల ఋణం మంజూరు చేశామన్నారు. పి.ఎం స్వానిధి 2.0 పథకంలో భాగంగా ఋణ పరపతి కలిగిన లబ్దిదారులకు కొత్తగా క్రెడిట్ కార్డుల మంజూరు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఋణ పరపతి తొలుత 15 వేలు, రెండవ 25వేలు మరియు మూడవ అంతకన్నా 50 వేలుగా కల్పించబడుతోందన్నారు. పట్టణ పరిధిలో ఇప్పటివరకు 2824 మంది వీధి విక్రయదారులకు రూ. 51 కోట్ల ఋణ సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో భాగంగా అర్హులైన 36 మందికి ఋణం, 12 మందికి క్రెడిట్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏపీజీబీ గుజరాతీపేట శాఖ అసిస్టెంట్ మేనేజర్ కె.అజిత్, మెప్మా జీవనోపాధుల సాంకేతిక నిపుణులు జి.కిషోర్ బాబు, నగరపాలకసంస్థ మెప్మా సిబ్బంది, పట్టణ, స్లం సమాఖ్యల ఆర్పీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# వై.ఎం.సీ.ఏ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు...

- క్రీడాకారులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ - ఆదర్శ నాయకత్వం ఆయనకు సొంతం - వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలోని క్రికెట్ సబ్ సెంటర్ వద్ద వై ఎం సి ఏ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎం సీఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు ఆధ్వర్యంలో క్రికెట్ సబ్ సెంటర్ విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, చాక్లెట్లు, బిస్కెట్లు అందించారు. యువతకు ఆదర్శవంతమైన నాయకత్వం, పట్టుదల, క్రమశిక్షణ లోకేష్ సొంతమని, విద్యార్థులు యువత లోకేష్ ను ఆదర్శవంతంగా తీసుకోవాలని చిట్టిబాబు పిలుపునిచ్చారు. లోకేష్ మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుని, రాష్ట్ర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని చిట్టిబాబు ఆకాంక్షించారు. నారా లోకేష్ క్రీడా రంగానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, క్రీడాకారుల అభివృద్ధికి, క్రీడలు అభివృద్ధికి, చేయూతనందిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న లోకేష్ బాబుకు క్రీడాకారులు అందరు తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శ్రీనివాసరావు, వారణాసి రమేష్, పిడి లక్ష్మణరావు, గొద్దు శివాజీ, సాయి, కిరణ్,బండి అనిల్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముగ్గురు సైబర్ కేటుగాళ్ళు అరెస్టు..








- డిజిటల్ అరెస్టులు, మ్యూల్ అకౌంట్ పేరుతో మోసాలు
- వరుసగా సైబర్ క్రైం పోలీసులు దాడులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ ప్రజలు విజ్ఞప్తి..

**విశాఖ క్రైం, జనవరి 23, మేజర్‌న్యూస్:** డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కేసులో ముగ్గురు వ్యక్తులను విశాఖ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగిన సైబర్ మోసం కేసుకు సంబంధించి, మ్యూల్ అకౌంట్ సప్లై చేసిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో విశాఖపట్నానికి చెందిన 81 సంవత్సరాల వయస్సు గల రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్?కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి, ప్రభుత్వ అధికారులమని నటిస్తూ భయపెట్టి, ఆర్బీఐ ఆడిట్ వెరిఫికేషన్ పేరుతో రూ.11,00,000 లను ఆర్ టి జి ఎస్ ద్వారా బదిలీ చేయించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మొత్తాన్ని వరంగల్ జిల్లా ఐసిఐసిఐ బ్యాంక్, రాధిక ఎంటర్ప్రైజెస్ పేరిట ఉన్న కరెంట్ అకౌంట్కు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మోర రమేష్, కనకం పరశురాములు, గనిశెట్టి సుమంత్ లను అరెస్టు చేశారు. అధిక కమిషన్ కి ఆశ పడి బ్యాంక్ అకౌంట్?ను సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్గా ఇచ్చి డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరానికి సహరించినందుకు గాను సదరు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. సిబిఐ అలాగే ఈ డి అదేవిధంగా ఆర్బిఐ, ఎన్ ఎస్ ఏ అధికారులమని చెప్పే ఫోన్ కాల్స్?ను నమ్మవద్దని, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఓటిపిలు డెబిట్ కార్డులు ఎవరికీ ఇవ్వవద్దని హెచ్చరిస్తున్నారు. అటువంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని సూచించారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ల్, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# నేటి యువతకు స్ఫూర్తి లోకేష్...

- కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు..



**పోలాకి, జనవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని పోలాకి మండలం అంపలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,పెన్నులు ,పెన్సిల్స్ మొదలగు వస్తువులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ డెవలప్మెంట్ మరియు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు వితరణగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణం నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరము శ్రమిస్తున్న యువనాయకత్వం, నేటి యువతరానికి ఆదర్శవంతమైన నిరాడంబర వ్యక్తిత్వము, గుండె ధైర్యము,పట్టుదల, యుక్తి, శక్తి, చాతుర్యము కలిగిన నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక అద్భుత శక్తి అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ విద్యా ఐటీ రంగాల అభివృద్ధికి తనదైన శైలిలో ముందుకు సాగుతున్న లోకేష్ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజన రూపకల్పనకు నారా లోకేష్ రూపొందించిన మెనూ అద్భుతమని, నాణ్యతతో కూడిన యూనిఫామ్, పుస్తకాలు, నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన చర్యలన్నీ విద్యార్థుల కోసం నారా లోకేష్ తీసుకున్నారని, ఉపాధ్యాయ నియమకాలతో పాటు నిరంతర పర్యవేక్షణ విద్యాభివృద్ధికి కీలకమని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు నేటి యువతరానికి లోకేష్ ఆదర్శప్రాయుడని కృష్ణం నాయుడు అన్నారు. మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పోలాకి మండల పార్టీ అధ్యక్షులు మిరియపల్లి వెంకటప్ప నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కర రావు ,పూర్వం డిఎల్ డిఎ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సూరపు నారాయణదాసు, అంపలాం గ్రామ పెద్దలు నగరాల డైరెక్టర్ వెంకునాయుడు, రాజారాంపురం మాజీ ఎంపీటీసీ లు కోడా తాతారావు, మైలిపల్లి త్రినాథ్ ఇతర టిడిపి పార్టీ అభిమానులు పాల్గొనడం జరిగింది.

# పశు ఆరోగ్య శిబిరంలో పశువులకు గొర్రెలకు గర్భకోశ చికిత్సలు, టీకాలు

**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఈ నెల 31 వరకు జరుగుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా శుక్రవారం కోటబొమ్మాళి మండలము జియ్యన్నపేట, సౌడాం, కొత్తపేట, హరిశ్చంద్రపురం గ్రామాలలో జరిగాయి. దీనిలో భాగంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించారు. మొత్తంగా మండలములో సుమారు 31 పశువులకు సాధారణ చికిత్సలు, 25 పశువులకు గర్భకోశ చికిత్సలు, 12 చూడి పరీక్షలు, 2132 గొర్రెలకు మశూచి వ్యాధి నివారణా టీకాలు, 136 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వబడినాయి. పశువులకు అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్, గర్భకోశ చికిత్సలు, పాల ఉత్పత్తి ,పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు పాల్గొని కరపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, డాక్టర్ ఎమ్.ప్రజ్ఞ చైతన్య, రైతు సేవా కేంద్రాల పశుసంవర్ధక సహాయకులు సత్యనారాయణ, శంకరరావు, భూమిక, లక్ష్మీనరసమ్మ మరియు పాడి రైతులు పాల్గొన్నారు .



# పోతురాజు బాబు ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**



**రావికమతం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో భారీ స్థాయి ఉత్సవాల్లో ఒకటైన పోతురాజు బాబు ఉత్సవాన్ని అధికార యంత్రాంగం సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు కోరారు. మండలంలోని బీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలు శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు నిర్వహించేందుకు నిర్ణయించేయమన్నారు. ఈ ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పై చర్చించేందుకు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రభుత్వ అధికారులు,తో అయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉత్సవానికి లక్షలాదిమంది భక్తులు తరలి రావడం ఆనవాయితీ అన్నారు..ఈ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ ఒక్క అధికారీ ప్రజా ప్రతినిధి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలేరని తెలిపారు. ఈ దృష్ట్యా దేవాదాయ ధర్మాదాయ శాఖ, రెవెన్యూ మండల పరిషత్, సచివాలయం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, అగ్నిమాపక కేంద్రం , పోలీసులు, ఆర్టీసీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది ఒక్కొక్క పని వారికి వారే కేటాయించుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఫిబ్రవరి 20లోపు రైతులందరూ ఈ-పంటను నమోదు చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి కే. త్రినాథ స్వామి**



**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్‌న్యూస్:** రైతులందరూ ఈ-పంటను ఫిబ్రవరి 20లోగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే త్రినాథ్ స్వామి అన్నారు. ఆయన శుక్రవారం జర్జంగిలో ఈ-పంట నమోదును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-పంట నమోదును వేగవంతం చేయాలని అన్నారు. అలాగే ఇప్పటివరకు 8200 ఎకరాలకు గాను 1832 ఎకరాలు నమోదు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కే జగన్ మోహన్, మండల వ్యవసాయ అధికారి ఎస్ గోవిందరావు, వి ఏ ఏ ఎస్. పద్మజ, రైతులు పాల్గొన్నారు.

# సుసరాపు చంద్రశేఖర్ శర్మ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఇటీవల పరమపదించిన సుసరాపు చంద్రశేఖర్ శర్మ తల్లి నివాసానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు , తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపాలెం గ్రామం చెందిన వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో జాయినింగ్




**అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యదర్శి శ్రీ దూళి రంగనాయకులు ఆధ్వర్యంలో రామన్నపాలెం గ్రామం నుండి వైసిపి కి చెందిన అచ్యుతాపుర మండల వైసీపీ ఉపాధ్యక్షులు ధర్మిరెడ్డి నాయుడు బాబు తో పాటు ధర్మిరెడ్డి సన్నిబాబు, ధర్మిరెడ్డి సన్యాసిరావు, ధర్మిరెడ్డి అప్పలనాయుడు, ధర్మిరెడ్డి సన్యాసినాయుడు (ఎస్ కే ఎమ్ ఎల్) తో కలిసి 100 కుటుంబాలు చెందిన వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరికి పప్పల చలపతిరావు కండువా కప్పి స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు చేస్తున్న మంచి పనులు మరియు అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో గర్వించదగ్గ విషయం అని, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీకి మరియు కార్యకర్తలకు ఎంతో అండదండగా నిలుస్తున్నారని, వారు ఇరువురు రాష్ట్ర అభివృద్ధిలో చేస్తున్న కృషి ప్రజలందరికి వివరించాలని, రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేస్తామని, స్థానిక సంస్థల్లో విజయమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, తెలుగుదేశం పార్టీలో ఎటువంటి వర్గాలు లేవని, ఉన్నది ఒకటే వర్గమని అది తెలుగుదేశం పార్టీ వర్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి,పీలా తులసీరామ్ ,మండల అధ్యక్షులు లాలం భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లక్కవరం పిఏసిఎస్ చైర్మన్ కోలుకులూరు విజయరామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, రామన్నపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధర్మిరెడ్డి అప్పారావు, ధర్మ రెడ్డి సన్యాసినాయుడు (ట్రావెల్), ధర్మ రెడ్డి సన్యాసినాయుడు (ఎంపీటీసీ), లాలం సత్తిబాబు, ధర్మ రెడ్డి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**



**దేవరపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండలంలోని ములకలాపల్లి గ్రామంలో అట్టహాసంగా జరిగాయి. స్థానిక టిడిపి నాయకులు చామంతుల ఎరుకన్న దొర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష సామాగ్రి, వృద్ధులకు దుప్పట్లు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం పరితపించే నారా లోకేష్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారుతో పాటు ప్రతినిధులను స్థానిక టిడిపి నాయకులు ఎరకన్న దొర, పిఎసిఎస్ అధ్యక్షులు చామంతుల సన్యాసిరావు (బాలు) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, తమరాన ప్రసాద్, కడిమి నాగేశ్వరరావు, గట్రెడ్డి కొండలరావు, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, అల్లు శ్రీనివాసరావు, గుల్లిపల్లి మురళి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వేచలంలో మండలంలోని వేచలం గ్రామంలో శుక్రవారం రాష్ట్రమంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డి లక్ష్మీ బలరాం, వి. రామకృష్ణ ఆర్.సత్తిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కొత్తూరు, జనవరి 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు లో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ మరియు ఐ టి శాఖ మంత్రి నారా లోకేష్ లోతుగెడ్డ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.లోతుగెడ్డ స్వగృహం లో యువసేన అధ్యక్షులు ఇందిరారామ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొని వచ్చేందుకు లోకేష్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు కట్ చేస్తూ కార్యకర్తలకు తినిపించారు లోకేష్ చేస్తున్న సేవలను నాయుడు కొనియాడారు. కార్యక్రమంలో యల్ లక్ష్మీనారాయణ నాయుడు. ఇందిరారామ్, సర్పంచ్ లు కోయిలాపు శ్రీనివాసరావు , పుచ్చ అప్పారావు, నిమ్మక రామకృష్ణ, పడాల వెంకట కృష్ణ, బోర శ్రీరాములు ,వడమ శ్రీనివాసరావు, టి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**రణస్థలం, జనవరి 23, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి స్వతంత్ర్యం కోసం పోరాటం చేసినారు. అటువంటి మహనీయునికి నివాళులు అర్పించడము మన ధర్మం అని అటువంటి మహనీయుల కృషి వలన మనకు స్వాతంత్రం వచ్చిందని ఆ మహనీయులని మనం ఎన్నడు మర్చిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు మహంతి పెద రామునాయుడు, డిప్యూటీ ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏ ఓ మార్కండేయులు, సీనియర్ అసిస్టెంట్ భవాని, మరియు ఆఫీస్ సిబ్బంది పున్నాన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి విద్యార్థులు

**- రాష్ట్ర స్థాయి రంగోత్సవ్ పోటీలలో ప్రత్యేక ప్రశంసలు అందుకున్న కొత్తపల్లి విద్యార్థులు**




**కోటబొమ్మాళి, జనవరి 23, మేజర్‌న్యూస్:** విజయవాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి రంగోత్సవ్ పోటీలలో కోటబొమ్మాళి మండలం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రోల్ ప్లే విభాగం లో "వికసించాలి భారత్ " కు ప్రత్యేక ప్రశంసా బహుమతి లభించింది. రోల్ ప్లే లో పంగ హారిక, పి శిరీష, డి రోహిణి మరియు ఏ సుగుణశ్రీ లు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు పొందారు. సమగ్ర శిక్ష ఏ ఎస్ పి డి రవీంద్ర రెడ్డి, ప్రోగ్రామ్ డైరెక్టర్ కల్పన లు ఈ జ్ఞాపికలను అందజేశారు. గైడ్ టీచర్ షణ్ముఖరావు ను, పిల్లలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి, తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రశంసలు కురిపించారు.

## నేడే వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

**- భారీ విద్యుత్ దీపాలంకరణలు, స్టేజీ ప్రోగ్రాములు, మందుగుండు ప్రత్యేక అలంకరణ**



**అనకాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన, 171 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వేల్పులవీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం శనివారం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు సహాయ సహకారాలతో గౌరీ పరమేశ్వర ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ గరికి వెంకట్రావు తెలియజేశారు. అమ్మవారి చరిత్ర, విషయానికి వస్తే ప్రఖ్యాతిగాంచిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరులు మహోత్సవం సుమారు 170 సంవత్సరాలు క్రితం స్థానిక వేల్పులవీధిలో వేల్పుల రామారావు కుటుంబానికి చెందిన స్థలంలో వేల్పుల ఆదెమ్మ –గౌరమ్మ అనే ఇరువురు బాలికలు బాల గౌరమ్మను ప్రతిష్టించి పూజలు నిర్వహించే వారు. తదుపరి వీధి ప్రజలు అందరూ కలిసి చిన్న పండగలా చేసేవారు. దరిమలా నాటి వీధి పెద్దలు వేల్పుల కుటుంబం కలిసి శ్రీ వాకాడ దాలప్ప ఆధ్వర్యంలో జిల్లా ఉత్సవంగా పేరు పొందింది. వీరు సుమారు 50 సంవత్సరాలు నిర్వహించి తదుపరి వయోభారంతో 1973వ సంవతసరంలో నాటి వీధి పెద్దలు, యువకులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించిరి. తదుపరి కీర్తిశేషులు రౌతు ఆదినారాయణ నాటి యువకుల సారథ్యంలో రాష్ట్ర ఉత్సవముగా వెలుగొందుతుంది. 2005 లో రోడ్లు విస్తరణలో పాత గుడి దెబ్బతిన్న కారణంగా స్థానిక ప్రజలు వీధి భక్తులతో 2022లో సుందరంగా ఆలయమును నిర్మించామని, ఈ సంవత్సరం ఎంతో ఘనంగా 24వ తేదీ ఉత్సవం నిర్వహణ జరుగుచున్నదని అన్నారు. పండగ రోజు శనివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి రథంపై ఊరేగింపు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అమ్మవారి దర్శించుకుంటారని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది భారీ స్టేజ్ ప్రోగ్రాములు, భారీ విద్యుత్ అలంకరణ, మందు గుండు సీతారామయ్య అతి భారీ బాణాసంచా హంగామా ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతుందని తెలియజేశారు. నేల వేషాలు, పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, భక్తులు సహకారంతో ఉచిత ప్రసాదం పంపిణీ జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి నానేపల్లి రవి, కోశాధికారి పోతల రమణ, ఉత్సవకమిటీ సభ్యులు, వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రవేశాలు పెంచాలి...

**- ఎంఈఓ శాంతరావు...**





**నరసన్నపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస మోడల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యు. శాంతరావు పాల్గొన్నారు. మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయ బృందం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు , వచ్చే విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు ప్రవేశాలు పెంచే విధంగా కృషి చేయాలని అవసరమైతే గ్రామ పెద్దలు సహకారం మండల విద్యాశాఖ అధికారులు సహకారంతో విద్యార్థులు నమోదు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరడం జరిగింది. దూకులపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మూడు సంవత్సరాలు నిండిన ఆరుగురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**మెలియాపుట్టి, జనవరి 22, మేజర్‌న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బి. పాపారావు,ఎంపీడీవో నరసింహా ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మెలియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసమాల జడ్పీహెచ్ స్కూల్లో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపి రాము, ఆర? ఆశ, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహన్రావు, రెవెన్యూ అధికారులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా కోరాడ



**నక్కపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా నక్కపల్లికి చెందిన సీనియర్ రిపోర్టర్ కోరాడ చందర్రావు(వార్త విలేఖరి) నియమితులయ్యారు. అక్రిడిటేషన్ కమిటీకి కలెక్టర్ ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. ఉమ్మడి విశాఖ జిల్లా లో మూడుసార్లూ జిల్లా అక్రిడియేష న్ కమిటీ సభ్యులు గా,అనకాపల్లి జిల్లా లోప్రెస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గాపనీచేస్తూ, రెండోవ మారు జిల్లా అక్రిడియేష న్ కమిటీ సభ్యులు గా, కోరాడ చంద్రరావును నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వం సమాచార శాఖ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు లభిస్తాయని ఆయన చెప్పారు.జర్నలిస్టులు రామకృష్ణ, వెంకటరమణ, సత్యనారాయణ, దవరసింగి రాంబాబు, హరిబాబు, రమణ, కుమార్, మురళి, వెంకటేష్, పెంటయ్య, తాతాజీ తదితరులు అయనకు అభినందనలు తేలిపారు.

## వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రికి అదనపు సదుపాయాలు



**నక్కపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్:** మండలం లోని వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రికి అదనపు సదుపాయాలను కల్పించేందుకు దాతలు, గ్రామ పెద్దలు ముందుకు వచ్చారు. గునిపూడి సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు(బాబులు రాజు), వెంపాడు పిఎసియస్ మాజీ చైర్మన్ అయినంపూడి మణిరాజు ఆధ్వర్యంలో ఆసుపత్రి స్థలాన్ని, పరిసరాలను శుక్రవారం పరిశీలించారు. యోగా, పంచకర్మ షెడ్ల నిర్మాణం దాతలతో చేపడతామని వారుచెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.రఘు, ఫార్మసిస్ట్ భీశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- 16 బైకులు,700 గ్రాములు వెండి,ఒక తులం బంగారం స్వాధీనం**



**పాయకరావుపేట, జనవరి 23, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవలే జరుగుతున్న వరుస దొంగతనాలు కేసులకు సంబంధించిన ప్రధాన నిందితుడిని పాయకరావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ప్రధాన నిందితుడు పలివెల చరణ్(22) తండ్రి ఏడుకొండలు నేలపల్లి గ్రామం తాళ్లూరు మండలం కాకినాడ జిల్లా వృత్తిరీత్యా నిందితుడు ఆటో డ్రైవర్.ఇతని పై గతంలో అమలాపురంలో గంజాయి కేసు నమోదై జైలుకు వెళ్ళగా జైలులో దొంగతనాలకు పాల్పడే వ్యక్తులతో పరిచయం పెంచుకొని అనంతరం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.ప్రధాన నిందితుడు చరణ్ తో పాటు కాకినాడకు చెందిన మజ్జి నరేంద్ర కుమార్,ఏలూరుకు చెందిన భూపతి దుర్గప్రసాదలతో కలిసి తుని పాయకరావుపేట కాకినాడ పరిసర ప్రాంతాల్లో 16 బైకులు దొంగతనం చేసి వాటిని పాయకరావుపేటకు చెందిన జాన్ అనే వ్యక్తికి అప్పగించారని, జాన్, అభి,హరి అనేవారు వాటిని వివిధ ప్రదేశాలలో దాచిపెట్టి విక్రయించి వచ్చిన డబ్బులను నిందితులకు ఇచ్చేవారని తెలిపారు. పాయకరావుపేట పరిధిలో రెండు రాత్రి ఇంటి దొంగతనాలు,ఒక బైకు దొంగతనం మంగవరం గుడిలో దొంగతనం,దుర్గ నగర్ గుడిలో మరో దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించాడని ఇందులో 700 గ్రాముల వెండి,తులం బంగారం,బైకు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు కాకినాడ,జగ్గంపేట,అన్నవరం ప్రాంతాల్లో కూడా పలు దొంగతనాలు అదేవిధంగా పాయకరావుపేట దుర్గ కాలనీ,దుర్గ నగర్ కు చెందిన కొంతమంది యువకులతో పందెం కోళ్ళు గొర్రెపోతులు,మేకపోతులు దొంగతనాలకు కూడా పాల్పడినట్లు సమాచారం ఉందని తెలిపారు.ఈ కేసులో మజ్జి నరేంద్ర కుమార్, భూపతి దుర్గాప్రసాద్,జాన్ అనే వ్యక్తులు ఇంకా అరెస్ట్ కావలసి ఉందని,వారిని కూడా పట్టుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.పాయకరావుపేట సి.ఐ జి.అప్పన్న, ఎస్.ఐ ఆలీ,ఎస్.ఐ పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు తదితర సిబ్బందిని డి.ఎస్.పి శ్రీనివాసరావు అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్: మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీ దేవి పుట్టిన రోజు సందర్భంగా (శ్రీ పంచమి) వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించు కుని విద్యార్థులు ఉపాధ్యాయులు విగ్రహాన్ని పూల మాలలు తో అలంకరించారు. సకల విద్యాస్వరూపిణి, పరాశక్తి జ్ఞానపు దాయిని శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రతీ ఒక్కరికీ లభించాలని కోరుకుంటూ పూజలర్పించారు. ప్రధానోపాధ్యాయులు డివిఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ మానవాళికి జీవితాన్ని ప్రసాదించే విద్య పూజనీయమైందని, దైవ సమానమైనది అందువలన విద్యాదేవతను ప్రతీ రోజు స్మరిస్తూ చదువు ప్రారంభిస్తే ఆమె కరుణా కటాక్షాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమం తో ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకట రమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, త్రినాద్, సోములమ్మ, పద్మావతి కొండమ్మ, సుగుణ కుమారి, మాధవరావు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఫలసాయం తరలింపుపై పోలీసులకు ఫిర్యాదు

**- దేవాదాయ శాఖ ఈవో మురళీకృష్ణ**



దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్: మండలంలోని మారేపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న దేవాదాయ భూముల నుంచి అక్రమంగా ఫలసాయం తరలిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ అనకాపల్లి గ్రూప్ ఈఓ బి.మురళీకృష్ణ స్పందించారు. శుక్రవారం మారేపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆయన, అక్కడి దేవాదాయ శాఖ భూములను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మారేపల్లి గ్రామంలో సర్వే నంబర్? 115తో పాటు 123, 118/4, 17/7, 21/22, 21/5, 22/17, 22/18 తదితర సర్వే నంబర్లలో మొత్తం 46 ఎకరాల 54 సెంట్ల శ్రీ రాముల వారి ఆలయ భూములు ఉన్నట్లు తెలిపారు. ఈ భూముల్లో సర్వే నంబర్? 115కు సంబంధించిన 23 ఎకరాల 15 సెంట్ల భూమిపై ప్రస్తుతం న్యాయస్థానంలో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. కోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఆయా భూముల్లో ఎలాంటి ఫలసాయం లేదా కలప తరలింపునకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. కమిషనర్ లేదా న్యాయస్థానం నుంచి స్పష్టమైన అనుమతి పొందిన తర్వాతే ఫలసాయం తరలించుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా చెట్లు నరికి కలప తరలించినట్లయితే సంబంధితులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవుని భూముల పరిరక్షణలో భాగంగా ఇప్పటికే కవిత అగ్రో ఫార్మ్స్ యజమానిపై స్థానిక పోలీస్ స్టేషన్?లో లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు ఈఓ వెల్లడించారు. దేవాదాయ ఆస్తుల అన్యాక్రాంతాన్ని అడ్డుకునేందుకు శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

## నక్కపల్లి ఆసుపత్రి వద్ద జాతీయ ఓటర్ దినోత్సవం




నక్కపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్: నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆసుపత్రి లో వైద్యాధికారులు, సిబ్బంది ఓటరు దినోత్సవంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం సామాన్య పౌరులకు కల్పించిన పాశుపతాస్త్రం ఓటు హక్కు అన్నారు. ఓటు హక్కును ఎవరు దుర్వినియోగం చేయకూడదని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటు హక్కుని కలిగి ఉండాలన్నారు.

## రవాణా శాఖ ద్వారా వివిధ తనిఖీల్లో పట్టుబడిన వాహనాలు వేలం



నర్సీపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్: వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాహనాలన్నీ తే 04-02-2026 దీ మధ్యాహ్నం 3:00 గంటలకు వేలం వేసేందుకు నిర్ణయించామని నర్సీపట్నం ప్రాంతీయ రవాణా అధికారి ఎన్ రమేష్ తెలిపారు.. గడువు పూర్తయిన, నిబంధనల మేరకు అపరాధ రుసుము మరియు పన్నులు చెల్లించకుండా వాహనాలను వదిలివేసిన వారి నుంచి స్పందన లేక పోవడంతో బహిరంగ వేలానికి నిర్ణయించామని తెలియజేశారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం వేయబడును. వేలం రోజునకు ముందు సదరు యజమానులు/ ఫైనాన్సియర్స్ కట్టవలసిన పన్నులు మరియు అపరాధ రుసుము చెల్లించి వాహనాన్ని తీసుకు వేళ్ళవచ్చునని చెప్పారు. లేనిచో తదుపరి ఎటువంటి తాఖీదు లేకుండా వాహనములను వేలం వేయబడుననెని. ఇతర అంశాలన్ని నోటీసు బోర్డులో పరిశీలించుకోవాలన్నారు. సీజు చేసిన వాహనములను ఏపీఎస ర్టీసీ డిపో - నర్సీపట్నం, మాకవరపాలెం పోలీస్ స్టేషన్, పాయకరావుపేట పోలీస్ స్టేషన్ మరియు రోలుగుంట పోలీస్ స్టేషన్ నందు ఉంచామన్నారు. వేలములో పాల్గొన దలచిన వారు జీఎస్టీ సర్టిఫికేట్ మరియు ఆధార కార్డ్ కలిగిన వారై ఉండాలి. ధరావత్తు నిమిత్తము రూ. 10,000/- వేలానికి ముందు రోజే చెల్లించాల్సి ఉంటుంది మరియు చెల్లించిన రసీట్ ఆఫీసు లో సబ్మిట్ చేయవలసిఉంటుంది. వేలంపాట ముగిసిన పిదప పాట మొత్తము సొమ్మును చెల్లించి వాహనములను 5 దినములలో తీసుకుని వెళ్లనిచో పాటదారుని సొమ్మును ప్రభుత్వంనకు జమచేయబడును మరియు తిరిగి ఇవ్వబడదు అని తెలియజేయడమైనది మరిన్ని వివరాలకు ప్రాంతీయ రవాణా అధికారి కార్యాలయం, నర్సీపట్నం నందు పని వేళల్లో సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చునన్నారు.

## రహదారులు పై వాడుక నీరు

**- ఎండిఓ ఆగ్రహం**



చోడవరం(రావికమతం), జనవరి 23, మేజర్‌న్యూస్: మండలంలో కన్నంపాలెం పంచాయతీ కేంద్రంలో రహదారులపై వాడుక నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లడం పట్ల ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కణం పాలెం పంచాయతీ లో విస్తృతంగా పర్యటించారు . ఈ సందర్భంగా డ్రైనేజీలు లేని వీధులలో ఇళ్ళ ముందు ఎనర్జీన్ నిధులతో ఇంకుడు గుంతలు నిర్మించాలని ఆదేశించారు. పెన్షన్ సక్రమంగా పంపిణీ చేస్తున్నారా పూర్తిస్థాయిలో ఇస్తున్నారా కోత విధిస్తున్నారా అని పలువురిని ప్రశ్నించారు. మరుగుదొడ్లు ఉపయోగించి బహిరంగ మల విసర్జనకు స్వస్తి చెప్పాలని పలువురు ఇళ్ల యజమానులు కోరారు. ఇంటి పన్నులు డిజిటల్ విధానంలోనే చెల్లించాలని సూచించారు.

## విశాఖ ఉత్సవ పై కొండకర్ల ఆవ ప్రాంతంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ పర్యటన



అచ్యుతాపురం, జనవరి 23, మేజర్‌న్యూస్: మండలం లో కొండకర్ల ఆవ పరిసరాలలో శుక్రవారం పర్యటించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,ఈ నెల 29,30వ తేదీలలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి జిల్లా ఉత్సవాలు కొండకర్లలో ప్రారంభంకానున్న సందర్భాన శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవ పరిసర ప్రాంతాల్లో ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో కలిసి పర్యటించారు.ఆవ చరిత్రను వివరించడానికి ఎల్ ఈ డి స్క్రీన్ లు ఉపయోగించనున్నారు.వాటిని ఎక్కడ అమార్చాలి అనే దానిపై చర్చించారు.అలాగే బయో టాయిలెట్స్ ను కూడా ఎక్కడ ఏర్పాటు చేయాలి?ఎక్కడెక్కడ విద్యుత్ దీపాలంకరణలు పెట్టాలి,సెల్ఫీ పాయింట్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి,స్వాగత బ్యానర్లు ఎక్కడ ఏర్పాటు చేయలి విజ్ఞానవంతంగా స్టాల్స్ ఉండబోతున్న నేపథ్యంలో ప్రజలు వాటిని తిలకించనుండడం వలన అవి ఎక్కడెక్కడ పెట్టాలి రెండు రోజులు పారిశుద్ధ్య పనుల నిర్వహణపై కూడా సూచనిలిచ్చారు.పైన తెలిపిన విషయాలపై అధికారులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు. కూటమి నాయకులు. తదితరులు .పాల్గొన్నారు.

## మంగళగిరి టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్



మునగపాక, జనవరి 23, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మంగళగిరి కేంద్ర టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రెండవ రోజు శిక్షణ తరగతులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు కేశవ్ శిక్షణ తరగతుల్ ప్రారంభించారు,మండలానికి మండల పార్టీ అధ్యక్షులు సుప్రీమ్ అని పార్టీ క్రమశిక్షణ నియమ నిబంధనలతో పనిచేయాలని వివరించారు పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పయ్యావుల కేశవ్,ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఎమ్మెల్సీ వ్యాపాద చిరంజీవి రావు పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణ గల తెలుగుదేశం పార్టీ అని,రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థ పార్టీలు గెలవకుండా కూటమి అభ్యర్థులు గెలుపుకునకు కృషి చేయాలని కోరారు, మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ సారధ్యంలో మండలంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు

# సీతంపేటలో ఉత్సాహభరితంగా కబడ్డీ పోటీలు

**- ములకలాపల్లిలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు**

దేవరాపల్లి, జనవరి 23, మేజర్‌న్యూస్: మండలంలోని సీతంపేట గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా 22 కబడ్డీ జట్లు ఈ పోటీలకు తలపడ్డాయి. గ్రామ పెద్దలు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో మ్యాటీ కబడ్డీ పోటీలు జరిగాయి . ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు భారీ నగదు బహుమతులు అందజేయనున్నారు. మండలంలోని సీతంపేట, ములకలాపల్లి గ్రామాల్లో జరిగిన తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ములకలాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, కూటమి నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు పసుపు కుంకాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## పార్టీ పట్టిష్టంగా ఉండాలంటే కార్యకర్తలే బలం

### భీమిలి నియోజకవర్గం మజ్జి శ్రీనివాసరావు



**ఆనందపురం, జనవరి 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం కార్యాలయంలో నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని భీమిలి నియోజకవర్గ ఇన్?చార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. ఈ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి నాయకులు--కార్యకర్తల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరినా, వాటి ప్రచారంలో ప్రజాప్రతినిధుల పాత్ర తగ్గిందని తెలిపారు. ఇకపై ఈ లోపాలను సరిదిద్దేందుకు పార్టీ ఆదేశాల మేరకు సంస్థాగతంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి రెండు పంచాయతీలకు ఒక పరిశీలకుడు, ప్రతి నాలుగు పంచాయతీలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో సుమారు 2500 మందికి వివిధ పదవులు కల్పించి పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. కార్యకర్తలకు ఆరోగ్య భరోసా బీమా, ఐడీ కార్డులు అందజేస్తామని తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తోందని, కొత్త పింఛన్ల మంజూరులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై గ్రామస్థాయి నుంచే సమస్యలను వెలికితీసి, ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 15లోపు కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పని ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర సంస్థాగత పరిశీలకులు కుంభ రవిబాబు, ఎం.ఎల్.సి. వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, చిన్న శ్రీను, సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి గండ్రెడ్డి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు చందక లక్ష్మి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చందక అప్పలస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ పిన్నింటి రమణ పడాల రాము. కళింగ గంగరాజు , లెంక రాంబాబు.పినిశెట్టి సింహాచలం నాయుడు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పోటీలు"

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 23, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు జాతీయ సేవా పథకం సమన్వయకర్త డి సింహాచలం తెలిపారు. శనివారం ఉదయం ఎనసస్ భవనంలో డిబేట్, వ్యాసరచన పోటీలు జరుగుతాయని, అదే విధంగా శివాజీ పాలెం లోని ఫైన్ ఆర్ట్స్ విభాగంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడా విభాగంలో వివిధ క్రీడా పోటీలు జరుగుతున్నాయని ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు శనివారం ఉదయం నేరుగా ఎన?స?స్ భవనం, చిత్రకళ విభాగాలకు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలకు ఉదయం 8 గంటలకు విద్యార్థుల హాజరు కావాలని సూచించారు.

## విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు

**విశాఖ సిటీ, జనవరి 23 మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో పునరాభివృద్ధి పనుల భాగంగా, ప్రయాణీకుల రిజర్వేషన్ సిస్టమ్ పి ఆర్ ఎస్ కార్యాలయాన్ని మార్చాలని నిర్ణయించారు. ఈ నెల 26 న మధ్యాహ్నం నుండి, జ్ఞానాపురం సర్కిల్‌లో ఉన్న ప్రస్తుత పి ఆర్ ఎస్ భవనం మూసివేయబడుతుందిని రైల్వే అధికారులు ప్రకటించారు. 27 నుండి, ప్రయాణీకుల రిజర్వేషన్ కార్యాలయం విశాఖపట్నం రైల్వే స్టేషన్?లోని గేట్ నంబర్ 2 గేట్ నంబర్ 3 మధ్య ఉన్న మెయిన్ స్టేషన్ భవనంలోని జనరల్ బుకింగ్ కార్యాలయం నుండి పనిచేస్తుంది. ప్రయాణీకులు ఈ మార్పును గుర్తించి, అసౌకర్యాన్ని నివారించడానికి మార్చబడిన సౌకర్యాన్ని ఉపయోగించాలని కోరుతున్నాము.

# భూముల విలువల సవరణకు క్రెడాయ్ స్వాగతం

### • రిజిస్ట్రేషన్ భారంపై ఆందోళన

**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** కీలక పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను ఫిబ్రవరి 1 నుంచి సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని క్రెడాయ్ స్వాగతించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అధికారిక విలువలు ప్రస్తుత మార్కెట్ రేట్లకు మరింత దగ్గరపడతాయని తెలిపింది. అయితే, ప్రతిపాదితంగా 10% నుంచి 15% వరకు పెంపు (ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రెండోసారి) వల్ల రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగే అవకాశం ఉందని రియల్టర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. కొనుగోలుదారుల ఆసక్తి తగ్గడం, చిన్న, మధ్య తరహా బిల్డర్లపై ఆర్థిక ఒత్తిడి



పెరగడం వంటి ప్రభావాలు ఉండొచ్చని హెచ్చరించింది. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం పెంచుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ఈ సవరణ తీసుకొస్తున్న నేపథ్యంలో, వినియోగదారులపై భారం పెరిగే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఈ. అశోక్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ కేంద్రాల్లో వృద్ధి దృక్పథం మెరుగవుతున్నదానికి, పెట్టుబడిదారుల విశ్వాసం పెరుగుతున్నదానికి ఈ సవరణ సంకేతమన్నారు. "వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భూమి రేట్లను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం సర్దుబాటు చేస్తోంది. ఇది పట్టణ ఆంధ్రప్రదేశ్?కు సానుకూల సంకేతం," అని తెలిపారు. ఇటీవల విశాఖలో అభివృద్ధి మళ్లీ ఊపందుకుంటోందని అన్నారు. "విశాఖకు పెట్టుబడుల రాక క్రమంగా పెరుగుతోంది. గ్రోత్ కారిడార్లు, కొత్తగా అభివృద్ధి చెందుతున్న నివాస ప్రాంతాల్లో కొనుగోలుదారుల నుంచి లీడ్లు, విచారణలు పెరుగుతున్నాయి," అన్నారు. మార్కెట్ విలువలు పెరిగితే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు నేరుగా పెరుగుతాయని జ=జుణూ× తెలిపింది. "అధిక విలువలతో ప్రభుత్వ వసూళ్లు పెరుగుతాయి. కానీ మార్కెట్ విలువ ఒక్కసారిగా పెరిగితే లావాదేవీల ఖర్చు పెరుగుతుంది," అని అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే వారు, మధ్యతరగతిపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని తెలిపారు. "అందుబాటే ప్రధాన అంశం. మార్కెట్ విలువలు పెరిగితే రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ కూడా పెరుగుతాయి," అన్నారు. భూమి విలువల పెరుగుదలతో చిన్న, మధ్యస్థ డెవలపర్లకు ఖర్చులు పెరిగి అమ్మకాలు మందగించవచ్చని, ప్రాజెక్టుల అమలు కాలపట్టికలు కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఆదాయం పెంపుతో పాటు గృహ డిమాండ్?ను దెబ్బతీయకుండా సమతుల్యంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు.

# వీధి విక్రయదారులకు చెక్కులు అందజేత



**విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారులకు జీవనోపాధిని మెరుగుపరచుటకు పి ఎం స్వనిధి పథకంలో భాగంగా లబ్ధిదారులకు చెక్కులను అందించినట్టు జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు క్రెడిట్ కార్డు అర్హత ఉన్న వీధివిక్రయదారులు, పి ఎం స్వనిధి 2.ా లో ఋణాలు అర్హత కలిగిన వారికి పి డి - యు సి డి సరోజినీ తో కలసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ కరోనా వైరస్ సమయంలో వీధివిక్రయదారులకు జీవనోపాధి మెరుగుపరిచేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2020 జూన్ 1వ తేదీన పీఎం స్వనిధి 2.ా అనే పథకాన్ని ప్రారంభించారని, ఈ కార్యక్రమం కొనసాగిస్తూ ప్రస్తుతం 2025 - 26లో వీధి విక్రయ దారులను మరింత ప్రోత్సహిస్తూ వారి జీవనోపాదులను మెరుగుపరుస్తూ మొదటి విడత 10వేల నుండి 15 వేలు, రెండు విడత 20వేల నుండి 25 వేలు, 3వ విడత 50 వేల తో పాటు క్రెడిట్ కార్డు 10వేల నుండి 30 వేల వరకు వ్యాపార నిమిత్తం వాడుకునే వెలుసుబాటు కల్పించడం అయిందన్నారు. జీవీఎంసీ పరిధిలో 45 వేల మంది పీఎం స్వనిది 2.ా కొరకు దరఖాస్తు చేసుకున్నారని అందులో 34,500 మందికి 26.2 కోట్ల రుణాలు ఇప్పించడమైనదని, అలాగే ఆర్థికంగా వెనకబడి ఉన్న వారి కొరకు సర్వే నిర్వహించి పలు సమృద్ధి స్కీమ్స్ (64000) రిజిస్టర్ చేయడంతో పాటు డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చేయడమైనదని ఆమె తెలిపారు. జనవరి 23 శుక్రవారం ప్రధానమంత్రి కేరళలోని తిరువనంతపురంలో క్రెడిట్ కార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని వీధి విక్రయ దారులు వీడియో కాన్ఫరెన్స్ లో తిలకించారన్నారు.అందులో భాగంగా జీవీఎంసీ పరిధిలో ఉన్న వీధివిక్రయదారులకు క్రెడిట్ కార్డ్ అర్హత ఉన్న వారి తో 2.ా లోన్స్ ఇప్పించే కార్యక్రమం నిర్వహించడం అయిందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆదేశాల మేరకు మెప్మా ఎండీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో సదరు కార్యక్రమం లైవ్ ప్రోగ్రాం ను జీవీఎంసీ సమావేశ మందిరంలో వీధి విక్రియదారులకు సంబంధిత అధికారులకు క్రెడిట్ కార్డ్ యొక్క ప్రయోజనాలను ఉపయోగాలను వివరించడం జరిగిందన్నారు. పీఎం స్వానిది 2.0 లో ఇప్పటివరకు 964 వీధి వీధి విక్రయదారులకు 1.90 కోట్ల రుణాలు చెక్కు రూపంలో ఇప్పించడం అయినదన్నారు. అదేవిధంగా క్రెడిట్ కార్డు మొదలు పెట్టడంలో భాగంగా ఐదు క్రెడిట్ కార్డులు రిజిస్ట్రేషన్ కాగా చౌక్కా దుర్గా అనే సభ్యురాలికి మోడల్ కార్డు ఇప్పించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి యు సి డి సరోజినీ ,(మెప్మా) ఏపీ డి లు, సి ఓ లు, టీఈ లు, డీఎంసీలు, వీధి విక్రయ దారులు తదితరులు హాజరయ్యారు.

# హార్టికల్చర్ రైతుకు మంచి లాభాలు తెచ్చిపెడుతుంది

**పద్మనాభం, జనవరి 23, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రేమిడి పంచాయతీ పరిధిలో ప్రజలు బర్లపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వి బి జి రాంజీ కార్యక్రమంలో భాగంగా ఆవాల సూర్యుడు వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న కొబ్బరి తోటను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారులు వివిజి రాంజీ అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ లో మంచి లాభాలు రావాలంటే ఉద్యానవన పంటలో ముఖ్య భూమికి ని పోషిస్తాయని రైతులందరూ పండ్ల తోటలను వేసుకున్నట్లయితే మంచి లాభాలు తెచ్చిపెడతాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ప్రభుత్వం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఎక్స్ ఎంపీటీసీ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఆవాల గంగరాజు మాట్లాడుతూ ఈ పథకాన్ని ఇతర పంటలకు వర్తించేలా చేయాలని, ఉద్యానవన పంటల్లో పండ్ల మొక్కలు వేసినప్పుడు అంతర పంటలకు ప్రభుత్వం విత్తనాలను ఎరువులు ఉచితంగా లేదా సబ్సిడీ ద్వారా అందించాలని, ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎం ఓ ఆర్ డి డిప్యూటీ సెక్రటరీ ఆసీస్ గుప్తా, ఈజీఎస్ వై షణ్ముఖ, విశాఖపట్నం ప్రాజెక్టు డైరెక్టర్ డి డబ్ల్యు ఎమ్ ఏ రవీంద్ర, పెందుర్తి క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ఆంజనేయులు మండల ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్: రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం రామ్ నగర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో మంత్రి నారా లోకేష్ జన్మ దిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఈ రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ గణబాబు , తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , టీడీపీ జిల్లా అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్, టీడీపీ సీనియర్ నాయకులు కోరాడ రాజబాబు, లోడగల కృష్ణ, ఎస్ ఎ రెహ్మాన్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సి హెచ్ గోపి, బుడుమూరి గోవింద్, పోతన్న రెడ్డి, ముత్యాల నాయుడు, అక్కిరెడ్డి జగదీష్, బర్ల బాలకృష్ణ, తాతాజీ, నక్కా కనకరాజు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు ఈతలపాక సుజాత, సంతోష్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారి నేతృత్వంలో నిర్వహించిన రక్త దాన శిబిరం లో పెద్ద ఎత్తున యువత, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు , కార్యకర్తలు పాల్గొని రక్త దానం చేశారు. ఈ శిబిరంలో 300 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీ సి హెచ్ పట్టాభిరామ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉచిత వైద్య సేవలు పొందారు.

# మత్స్యకార వృద్ధురాలికి వాసుపల్లి 10,000 /- ఆర్థిక సహాయం

- కార్యకర్తలకు అండగా ఉంటాం!
- దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి



విశాఖపట్నం, జనవరి 23, మేజర్‌న్యూస్: వృద్ధాప్యంతో బాధపడుతున్న మత్స్యకార మహిళలకు విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆమెకు పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. 38వ వార్డు వన్ టౌన్ ప్రాంతం సోల్జర్ పేట లో ఉంటున్న వాడ బలిజ కమ్యూనిటీ చెందిన చేపల రాజు తల్లి చేపల నాగమ్మ కొద్దిరోజులుగా వృద్ధాప్య సమస్యతో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆమె ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం ?10,000/- ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి కార్యకర్తలే బలమని చెప్పారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తుంచుకొని, వారికి అండగా నిలబడుతుందని పేర్కొన్నారు. అన్ని విధాలగా వారికి అండదండలు అందజేస్తుందని తెలియజేశారు. దీర్ఘకాలికంగా బాధపడుతున్న చేపల నాగమ్మ వైద్యం కోసం తాను పూర్తిగా సహకరిస్తానని వాసుపల్లి చెప్పారు. కార్యక్రమంలో స్టేట్ బూత్ కమిటీ సెక్రటరీ సంఖభాతుల సన్యాసిరావు, వార్డ్ ప్రెసిడెంట్ గురజాపు రవి,పాటుజీ అర్జున్, చేపల నూకరాజు బుడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీ గణగాళ్ల రామరాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అడివిష్ణు, స్టేట్ కల్చరల్ వింగ్ సెక్రటరీ సాగర్,35వ వార్డ్ ప్రెసిడెంట్ అలుపన కనకరెడ్డి,సౌత్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు,సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ,ఆరుగుల రాజు,సౌత్ ూజ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,చోడిపిల్లి శివ, చేపల ప్రసాద్,చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రకారాగారంలో ముగిసిన జైలు అధికారుల శిక్షణ తరగతులు

– హాజరైన జైలు శాఖ డా. ఐ జి. శ్రీనివాసరావు




ఆరిలోవ, జనవరి 23, మేజర్‌న్యూస్: బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో "జైలు పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం" అనే అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం జనవరి 21 నుండి 23 వరకు కేంద్ర కారాగారం విశాఖపట్నం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జైలు అధికారులకు ఈ–ప్రిజన్స్, డిజిటల్ రికార్డు నిర్వహణ, వీడియో కాన్ఫరెన్సింగ్ వ్యవస్థలు, భద్రతా పర్యవేక్షణ, ఖైదీల నిర్వహణ సాఫ్ట్?వేర్, సైబర్ సెక్యూరిటీ వంటి తాజా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించబడింది. జైళ్లకు సంబంధించిన సున్నితమైన డేటాను రక్షించడం, సైబర్ ముప్పులను నివారించడం, డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా, బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా జైలు పరిపాలనలో పారదర్శకత, సమర్థత, బాధ్యత పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించబడింది. రాష్ట్రంలోని వివిధ జైళ్లతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ వనరుల వ్యక్తులు, విషయ నిపుణులు ఉపన్యాసాలు అందించి, పరస్పర చర్యల ద్వారా జైలు సిబ్బంది వృత్తి పరమైన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు ఆధునిక, సురక్షిత, సాంకేతిక ఆధారిత సవరణాత్మక పరిపాలన ను




ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, ఆంధ్రప్రదేశ్ డాక్టర్. ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో జైళ్ల భద్రత, పరిపాలనా సామర్థ్యం, ఖైదీల పునరావాసాన్ని మెరుగుపరచడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు బలమైన సైబర్ భద్రతా చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. యం. మహేష్ బాబు , సూపరింటెండెంట్ కేంద్ర కారాగారం, విశాఖపట్నం ఈ శిక్షణా కార్యక్రమానికి కోర్స్ కోఆర్డినేటర్?గా వ్యవహరించిన వారు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు జైలు సిబ్బంది సామర్థ్య వృద్ధికి, సైబర్ అవగాహన పెంపుకు, అలాగే జైలు పరిపాలనను జాతీయ స్థాయి ఉత్తమ విధానాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# పేద మహిళలకు చీరలు పంపిణీ

– వెలగపూడి ప్రతాప్ రుద్ర – కాకి గంగరాజు



ఆరిలోవ, జనవరి 23, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 11వ వార్డులో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు (క్యాటరింగ్) ఆధ్వర్యంలో వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు వందల మంది పేద మహిళకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలగపూడి ప్రతాప్ రుద్ర హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి సేవా కార్యక్రమాలు చేస్తూ, నిరుపేదలకు సాయాన్ని అందిస్తూ ప్రజలు అందరిలో మన్ననలు పొందుతున్న కాకి గంగరాజు ను ప్రతాప్ రుద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, సీనియర్ నాయకులు కృష్ణంరాజు,మూది అప్పారావు, రేఖా జ్యోతి, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము,పేపర్ నాయుడు, లింగం సత్యనారాయణ, బర్రి సూర్యనారాయణ, సిహెచ్. ఆదినారాయణ రాజు, బోయి శ్రీను, పచ్చిపాల శ్రీను, కొల్లి ఎర్రాజీరావు, జనసేన నాయకులు మహిళ రాజేశ్వరి, రావాడ జయ సీత, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రాజమతంగీశ్వరీ దేవి సప్తదశ నవరాత్రి ఉత్సవాలు



విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 23, మేజర్‌న్యూస్: గాజువాకలో శ్రీ రాజమతంగీశ్వరీ దేవి సప్తదశ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. స్వామి శ్యామలానంద నాథ ప్రతిరోజూ ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహిస్తూ భక్తుల ను ఆశీర్వదిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా రాజమాతంగి అమ్మవారి ఆరాధన, హోమాల ప్రాముఖ్యతను స్వామీజీ వివరించారు. అమ్మవారి అను గ్రహంతో జ్ఞానం, విద్య, శక్తి మరియు శాంతి లభిస్తాయని ఆయన పేర్కొన్నా రు. నవరాత్రుల్లో నిర్వహించే హోమాలు, పూజలు భక్తుల జీవితాల్లో అడ్డంకు లను తొలగించి శుభఫలితాలను ప్రసాదిస్తాయని తెలిపారు. ఈరోజు పంచమి తిథి సందర్భంగా ప్రత్యేకంగా సరస్వతీ పూజ, హోమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సహా అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం మంత్రోచ్చారణలతో, భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావర ణాన్ని సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు వరకు విశేష పూజలు, హోమాలతో కొనసాగనున్నాయని వర్గాలు వెల్లడించాయి. ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



ఆనందపురం, జనవరి 23, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలంలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్?సీ) చికిత్స పొందుతున్న సుమారు 50 మంది రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా వర్ధిల్లాలని, ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.సేవా కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రటరీ లొడగల వెంకట్రావు, ఉపాధ్యక్షులు సురాల సత్య వరప్రసాద్, మీసాల సత్యనారాయణ, లొడగల రమణ, , మహంతి శివాజీ, అంగటి రాము, పాండ్రంకి అప్పలరాజు, మదపడ శ్రీను, రౌతు వెంకట్రావు, మరుపల్లి సాయి, లండ్ సాయిరాం తదితర నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.